ప్రజాహితమే మా అభిమతం

సాక్ష్యం

Telangana

తెలుగు దినపత్రిక

హైదరాబాద్
శుక్రవారం, 28 ఫిబ్రవరి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 59
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM

వ్యాక్సిన్ దుష్ప్రభావంతో చనిపోయిన వారి సంగతేంటి?

వారికి పరిహారంపై కేంద్రం స్పందించాలి

సుప్రీం ధర్మాసనం సూటి ప్రశ్న

న్యూఢిల్లీ,ఫిబ్రవరి27(సాక్ష్యం):
కోవిడ్ వ్యాక్సినేషన్ దుష్ప్రభావాల కారణంగా చనిపోయిన వారికి పరిహారంపై కేంద్రం స్పందించాలని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. కరోనా వ్యాక్సిన్ తీసుకున్న దేశ ప్రజల్లో

పుటలు 2 లో..

బెంగాల్లో దొంగ ఓట్లను చేర్పించిన భాజపా

- ఈసీ సహకారంతో నకిలీ ఓటర్లను చేర్పించారు
- వీటిని తొలగించకుంటే.. ఈసీ ముందు ధర్నా చేస్తాం
- బెంగాల్ సీఎం మమతా బెనర్జీ పెచ్చరిక

కోల్‌కతా,ఫిబ్రవరి27(సాక్ష్యం):
పశ్చిమ బెంగాల్ ఓటర్ల జాబితాలో అవకతవకలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. ఎన్నికల సంఘం సాయంతో ఇతర రాష్ట్రాల నుంచి నకిలీ ఓటర్లను తమ రాష్ట్ర జాబితాలో భాజపా

పుటలు 2 లో..

ఐక్యత కోసం జరిగిన మహా యజ్ఞం

కుంభమేళాతో ప్రపంచమే ఆశ్చర్య పోయింది

- ఎవరికైనా అసౌకర్యం కలిగితే క్షమించండి
- కుంభమేలా ముగింపుపై మోడీ వెల్లడి
- ముగిసిన మహాకుంభ మహోత్సవం
- శివరాత్రి స్నానాలతో కుంభమేళాకు ముగింపు
- నభూతో..న భవిష్యత్ అన్న చందంగా సాగిన క్రతువు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి27(సాక్ష్యం):
ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక 'మహాకుంభమేళా' ఘనంగా ముగిసింది. 45 రోజుల పాటు సాగిన ఈ కుంభమేళా విశేషాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన బ్లాగ్‌లో రాశారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం అంత సులువు కాదన్నారు. ఏర్పాట్ల విషయంలో భక్తులెవరైనా అసౌకర్యానికి గురైతే గనుక అందుకు క్షమించాలని కోరారు.

పుటలు 2 లో..

మార్చి 2న ఆస్కార్ పురస్కారాల వేడుక

లాస్ ఎంజిల్స్ వేదికగా ప్రదానోత్సవం

న్యూయార్క్,ఫిబ్రవరి27(సాక్ష్యం):
ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్న 97వ ఆస్కార్ అవార్డుల ప్రధానోత్సవం మార్చి 2న భారత కాలమానం ప్రకారం మార్చి 3న అమెరికాలోని లాస్‌ఏంజెల్స్‌లో జరగనుంది. ఎంతో ప్రతిష్టాత్మకమైన ఈ పురస్కారాన్ని సొంతం చేసుకోవటానికి పలువురు నటీనటులు, దర్శకులు పోటీపడ్డారు. 1968 తర్వాత సంగీత నేపథ్యం ఉన్న రెండు సినిమాలు వికెడ్, ఎమిలియా పెరెజ్ ఆస్కార్‌కు నామినేట్ అయ్యాయి. ఆస్కార్ చరిత్రలో రెండు మ్యూజికల్

తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు

వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ

దేశంలోనే తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేవలం ఏడాది కాలంలోనే రాష్ట్రానికి దేశవిదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయని గర్వంగా చెబుతున్నామన్నారు. ఉద్యోగ కల్పనలో నెంబర్ వన్‌గా నిలిచామన్నారు. తమ దగ్గర అత్యధిక ఏఐ, అత్యల్ప ద్రవ్యోల్బణం ఉన్నాయని చెప్పారు. తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రంగా మారుస్తామని ముందు చెప్పినప్పుడు అది సాధ్యం కాదని కొందరు అన్నారని పేర్కొన్నారు.

దేశ విదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు సాధించాం

హెచ్‌సీఎల్ టెక్ క్యాంపస్ ప్రారంభించిన సీఎం రేవంత్

హైదరాబాద్,ఫిబ్రవరి27(సాక్ష్యం):
దేశంలోనే తెలంగాణ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరని, 2025వ సంవత్సరంలోనే దేశ విదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు సాధించామని, తెలంగాణ వన ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చే ప్రయత్నం చేస్తున్నామని రేవంత్ ధీమా వ్యక్తం చేశారు. ఇవి, బయోటెక్ సహా తదితర రంగాల్లో హైదరాబాద్ అగ్రగామిగా ఉందని ప్రశంసించారు.మాదాపూర్‌లో హెచ్‌సీఎల్ టెక్ నూతన క్యాంపస్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రసంగించారు. నూతన హెచ్‌సీఎల్ క్యాంపస్ ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. హైదరాబాద్ దేశంలోనే అత్యంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా మారిందని కొనియాడారు. దేశంలోనే తెలంగాణ, హైదరాబాద్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం ఏడాదిలోనే దేశవిదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఉద్యోగ కల్పనలో నంబర్‌వన్‌గా నిలిచామని చెప్పారు. ఈ విషయాన్ని గర్వంగా

పుటలు 2 లో..

ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవహారంపై ప్రభుత్వం చొరవ

- వివాదాల పరిష్కారానికి అంగీకారం
- ఎమ్మార్ ప్రతినిధులతో సీఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్,ఫిబ్రవరి27(సాక్ష్యం):
ఎమ్మార్ ప్రాపర్టీతో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. వారి న్యాయకమిటీ అందించే సూచనలు,సలహాలు స్వీకరిస్తామని తెలిపింది. వివిధ కేసులతో పెండింగ్‌లో ఉన్న తమ ప్రాజెక్టుల వివాదాలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మార్ ప్రాపర్టీస్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆశ్రయించింది. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మార్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఎమ్మార్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ అలబ్బర్, భారత్ లో యూఏఈ మాజీ రాయబారి డాక్టర్ అహ్మద్ అల్ బన్నా, ఎమ్మార్ గ్రూప్ సీఈవో అమిత్ జైన్, ఆ కంపెనీ ఇంటర్నేషనల్ ఆ÷ర్స్ హెడ్ ముస్తఫా అక్రమ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన

పుటలు 3 లో..

తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

- 3న ఓట్ల లెక్కింపు.. ఫలితాల ప్రకటన
- గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఉదిక్తతలు
- మంచిర్యాల జిల్లాలో బీజేపీ, కాంగ్రెస్ వర్గాల మధ్య ఘర్షణలు
- ఒకరిపై ఒకరు రాళ్లురువ్వుకున్న కార్యకర్తలు
- పరిస్థితిని సమీక్షించిన పోలీస్ కమిషనర్ శ్రీనివాస్

హైదరాబాద్,ఫిబ్రవరి27(సాక్ష్యం):
తెలుగు రాష్ట్రాల్లో ఆరు ఎమ్మెల్సీ స్థానాలకు గురువారం జరిగిన పోలింగ్ ప్రక్రియ ముగిసింది. ఆంధ్రప్రదేశ్ లో 3, తెలంగాణలో 3 ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ జరిగింది. అయితే, సాయంత్రం 4 గంటల వరకు క్యూ లైన్లలో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. ఏపీలో 2 గ్రాడ్యుయేట్,

పుటలు 3 లో..

రెండుమూడు నెలల్లో టన్నెల్ పనుల పునఃప్రారంభం

సహాయక చర్యల పూర్తికి యుద్ధప్రాతిపదికన చర్యలు

- జగన్‌తో అంటకాగి నీటి చౌర్యానికి సహకరించిన బీఆర్ఎస్
- రాజకీయాలకు ఓ హద్దు ఉండాలి
- కొండగట్టు, మాసాయిపేట ఘటనలు మరిచారా
- శ్రీశైలం పవర్ ప్లాంట్ అగ్ని ప్రమాదంలో ఆరుగురు మృతి గుర్తుందా
- హరీష్‌రావు రాజకీయాలపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్
- వేగంగా కొనసాగుతున్న బురద తొలగింపు చర్యలు
- ఎస్ఎల్‌బీసీ వద్ద ఇంకా వీడని ఉత్కంఠ

హైదరాబాద్,ఫిబ్రవరి27(సాక్ష్యం):
రెండు, మూడు నెలల్లో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు పునఃప్రారంభిస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు.రెండు మూడు రోజుల్లో సహాయక చర్యలు పూర్తి చేస్తామని అన్నారు.. పదేళ్లపాటు బీఆర్ఎస్ అధికారంలో ఉందని.. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ అనుమతుల గురించి మాట్లాడుతున్నారని చెప్పారు. అప్పుడు మాట్లాడని నేతలు ఇప్పుడు మాట్లాడటం విడ్డూరంగా ఎందని విమర్శించారు. మాజీ మంత్రి హరీష్‌రావు మాటలు పూర్తి అబద్దాలు, గొబెల్స్ ప్రచారమేనని విమర్శించారు. ఎస్ఎల్బీసీ ద్వారా 30 టీఎంసీలు గ్రావిటీ ద్వారా వస్తుంటే బీఆర్ఎస్ నేతలె పనులు వదిలిపెట్టి వెళ్లారని చెప్పారు. వాళ్లు సరైన పని చేసి ఉంటే తెలంగాణలో 30 టీఎంసీలు నీళ్లు వచ్చి మూడు నాలుగు లక్షల ఎకరాల నల్గొండ భూములు సాగులోకి వచ్చేవని అన్నారు. ఎస్ఎల్‌బీసీ

పుటలు 2 లో..

ప్రాజెక్టులను కాపాడలేని దుస్థితిలో ప్రభుత్వం

నీటిని తరలించుకుపోతున్నా పట్టించుకోని వైపనం

- సొరంగం పనుల్లో కానరాని పురోగతి
- ఆందోళనకు దిగిన భారాస.. అడ్డుకున్న పోలీసులు
- రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన బీఆర్ఎస్
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్‌రావు

నాగర్‌కర్నూలు,ఫిబ్రవరి27(సాక్ష్యం):
ఉన్న ప్రాజెక్టులను కాపాడలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లోకి వెళ్లేందుకు తమకు అనుమతి ఇవ్వలేదన్నారు. 'సహాయక చర్యలకు ఇబ్బంది అవుతుందని ఇన్ని రోజులు రాలేదు. ఆరు రోజులు గడిచినా చిక్కుకుపోయిన వారి ఆచూకీపై ఇప్పటికీ స్పష్టత లేదని అన్నారు. వారి కుటుంబాలు ఆందోళన చెందుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఎస్ఎల్‌బీసీ కోసం ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.3,300 కోట్లు ఖర్చు పెడితే.. భారాస ప్రభుత్వం రూ.3,900 కోట్లు ఖర్చు చేసింది. ఏపీ ప్రభుత్వం అక్రమంగా కృష్ణా జలాలు తరలించుకుపోతోంది. మన నీటిని ఏపీ తరలించుకుపోతుంటే ప్రభుత్వం ఆపటం లేదన్నారు. రాష్ట్ర ప్రాజెక్టులను కేంద్ర బోర్డుకు అప్పగించేందుకు ఆనాడు భారాస ప్రభుత్వం అంగీకరించ లేదన్నారు. గోదావరిపై ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తుంటే కాంగ్రెస్ సర్కారు నోరెత్తటం లేదు. కృష్ణా జలాలపై

పుటలు 3 లో..

కృష్ణాజలాల్లో తాగునీటికే ప్రాధాన్యం

ఇరు రాష్ట్రాలు జాగ్రత్తగా వాడుకోవాలి

కృష్ణానదీ యాజమాన్య బోర్డు సమావేశంలో నిర్ణయం

హైదరాబాద్,పిబ్రవరి27(సాక్ష్యం):
తాగునీటికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ రెండు రాష్ట్రాల్లో ఉన్న పంటలను దృష్టిలో ఉంచుకొని శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో ఉన్న నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని కృష్ణానదీ యాజమాన్య బోర్డు సమావేశంలో నిర్ణయించారు. చైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో బోర్డు ప్రత్యేక సమావేశం హైదరాబాద్ జలసౌధలో జరిగింది. తెలంగాణ నీటిపారుదలశాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ కుమార్, ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన

పుటలు 2 లో..

నేడు కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి రాక

గాంధీభవన్‌లో ప్లెక్సీల ఏర్పాటుకు నో

హైదరాబాద్,పిబ్రవరి27(సాక్ష్యం):
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల నూతన బాధ్యురాలుగా నిమితులైన మీనాక్షి నటరాజన్ శుక్రవారం హైదరాబాద్ రానున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఇకపై బ్యానర్లు, కటౌట్లు, ప్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని ఆ పార్టీ నేతలతోపాటు కేడర్‌ను ఆదేశించింది. ఆమె నియామకం ఖరారు అయిన తర్వాత... తొలిసారిగా శుక్రవారం హైదరాబాద్ వస్తున్నారు.దీంతో ఆమెకు స్వాగతం పలికేందుకు పార్టీలోని నేతలంతా సమాయత్తమవుతోన్నారు. మీనాక్షి నటరాజన్.. హైదరాబాద్ వస్తున్న సందర్భంగా భారీ ప్లెక్సీలు, కటౌ

పుటలు 2 లో..

85% సీట్లు లోకల్ విద్యార్థులకే

ఇంజినీరింగ్, ప్రొఫెషనల్ కాలేజీల్లో అడ్మిషన్స్ గైడ్ లైన్స్‌లో సవరణ

మరో 15 శాతం అన్ రిజర్వ్‌డ్ కోటాగా పరిగణ

హైదరాబాద్,ఫిబ్రవరి27(సాక్ష్యం):
ఇంజనీరింగ్ సహా ఉన్నత విద్యా కోర్సుల సీట్ల కేటాయింపులో ఏపి విద్యార్థులు పోటీ పడే అవకాశాన్ని ప్రభుత్వం తొలగించింది. రాష్ట్రం

ఏర్పడి పదేళ్ల పూర్తి అయిన నేపథ్యంలో స్థానికత కోటాను సవరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని వృత్తి విద్యా కోర్సులకు సంబంధించి 85% సీట్లు తెలంగాణ స్థానిక విద్యార్థులకు రిజర్వ్‌డ్ కోటాగా పేర్కొంది. మరో 15 శాతం అన్ రిజర్వ్‌డ్ కోటాగా పరిగణించింది. అయితే అన్ రిజర్వ్‌డ్ కోటాలోని సీట్లకు తెలంగాణలో కనీసం 10 ఏళ్లు నివసించినా, రాష్ట్రంలో పని చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు, లేదా ఉద్యోగుల భాగస్వాములు పోటీ పడేందుకు అవకాశం కల్పించింది. స్థానికత అంశంపై ఇప్పటికే నిపుణుల కమిటీని ఏర్పాటు చేసిన సర్కార్, ఆ కమిటీ నివేదిక ఆధారంగా కోటా కేటాయించినట్లు పేర్కొంది. ఇప్పటి వరకు ఆయా వృత్తి విద్యా కోర్సులలో 15% ఏపీ విద్యార్థులు పోటీ పడేవారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం, రాష్ట్రం ఏర్పడి 10 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో ఈ విద్య సంవత్సరం నుంచి స్థానికత అమలుపై సర్వత్రా చర్చ జరుగుతోంది. మరోవైపు పలు పీజీ, వృత్తి విద్యా కోర్సులకు సంబంధించిన నోటిఫికేషన్స్ సైతం విడుదల చేసింది సర్కారు. అయితే ఆయా నోటిఫికేషన్లకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభంలోపే స్థానికత అంశంపై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం గమనార్హం.

సంపాదకీయం

వాణిజ్య పంటలకు మార్కెట్ కల్పించలేని పాలకులు !

రకరకాల వాగ్దానాలు..రకరకాల పథకాలు...రైతులను ఆదుకునేందుకు మద్దతు ధరలు..ఇలాంటి ప్రకటనలతో ప్రభుత్వాలు ప్రకటనలు గుప్పించి అధికారంలోకి వస్తున్నా..అన్నదాతల విషయంలో ఏ ప్రభుత్వం కూడా ముందుచూపుతో వ్యవహరించడం లేదు. దీనికంతటికి ఈ దేశంలో సమగ్ర వ్యవసాయ విధానం లేదు. ఏ పంటలు పండించాలి..ఏ పంటలు ఎగుమతి చేయాలన్న దానిపై పాలకులకు అవగాహన లేకుండా పోతోంది. రైతుల నుంచి సమాచారం వచ్చినా పట్టించుకోవడం లేదు. ప్రధానంగా మనదేశంలో వరి,గోధుమ, జొన్నలు లాంటి తృణధాన్యాలతో పాటు, వాణిజ్య పంటలకు కూడా అవకాశం ఉంది. మన నేతలు అన్ని పంటలకు అనువుగా ఉన్నాయి. ప్రధానంగా వాణిజ్య పంటలను విపరీతంగా పండించే ఛాన్స్ ఉంది. మిర్చి, పసుపు, పత్తి, అల్లం వెల్లుల్లి లాంటి పంటలను కూడా ఎగుమతులు చేసేలా పండించుకునే వీలుంది. రైతులు చెమటోడ్చి ఈ పంటలను ఏటా పండిస్తూనే ఉన్నారు. అయినా పంటల దిగుబడి రాగానే మద్దతు ధరల పేచీ..ఎగుమతుల విధానంలో పేచీ...ఇలా సవాలక్ష కొర్రీలతోరైతులను ఆగం చేస్తున్నారు. ఇంతెందకు ఇటీవల ఎపిలో మిర్చి పండించిన రైతులకు ప్రభుత్వాలు చుక్కలు చూపుతున్నాయి. తెలంగాణలో మిర్చితో పాటు పత్తి, పసుపు పంటలకు సకాలంలో గిట్టుబాటు ధరలు రావడం లేదు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ గురించి కబుర్లు చెబుతున్న సిఎం చంద్రబాబు నాయుడు మిర్చి సేకరణ విషయంలో పూర్తిగా విఫలం అయ్యారు. తెలంగాణలోనూ అదే పరిస్థితి. పండించిన పంటలను కొనుగోలు చేసి, పేదలకు తక్కువ ధరలకు అమ్మడం కూడా ఓ రకంగా ఆదుకోవడమే అవుతుంది. ఎగుమతులను పెంచుకోవడం ద్వారా రైతులకు అండగా నిలవవచ్చు. కానీ అలా జరగడం లేదు. రూపాయికే కిలో బియ్యం ఇస్తున్న ప్రభుత్వం ఈ దండగమారి పథకాన్ని ఎత్తేయడం లేదు. ఉపాధిహామీతో పనికిరాని పనులు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. ఉచిత పథకాలతో కూలీలు కూడా దొరకడం లేదని సుప్రీం జడ్జి వ్యాఖ్యానించినా మొద్దు నిద్ర వీడడం లేదు. తమ భద్రతకు వేలకోట్లు ఖర్చు చేస్తున్న నాయకులు రైతుల కోసం మాత్రం బిచ్చం వేసినట్లుగా వ్యవహరిస్తున్నారు. తాజాగా ఎపిలో మిర్చి రైతులు గిట్టుబాటు ధరలు లేక ఆందోళన చెందుతున్నారు. తెలంగాణలో కూడా ఇప్పుడు మిర్చి బాగా పండింది. నిజానికి వ్యవసాయాధారిత పరిశ్రమలను పెట్టి పంటలను కొనుగోలు చేసి, మిర్చి పౌడర్‌ను తక్కువ ధరలకు ప్రజలకు అందించవచ్చు. దీంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. మార్కెట్లో డబ్బు చెలామణి అవుతుంది. ప్రభుత్వం, ప్రైవేట్ రంగంలో ప్రోత్సాహకాలతో పంటలను అమ్మించే ప్రయత్నం చేయవచ్చు. దిగుమతులు తగ్గించి, ఎగుమతులు పెంచితే విదేశీ మారకం పెరగగలదు. కానీ అలా చేయడం లేదు. ఎపిలో పీకల్లోతు కష్టాల్లో ఉన్న మిర్చి రైతులను బేషరతుగా ఆదుకోవడానికి బదులుగా కేంద్ర ప్రభుత్వం అనేక ఆంక్షలు పెట్టడం, రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూడడం కూడా తప్పే. ఇలాంటి సందర్భంలో ఎలా ఆదుకోవాలన్న ఆలోచన లేకుండాపోతోంది. లక్షల రూపాయలు పెట్టుబడి పెడితేగాని మిర్చి సాగు సాధ్యం కాదు. నారు నాటినప్పటి నుండి పంట చేతికివచ్చేంతవరకు మిర్చి రైతుది దినదిన గండం బతుకే! చీడ, పీడలు, తెగుళ్ల బెడద ప్రతిరోజూ వెంటాడుతున్నది. వీటన్నింటిని అధిగమించి యార్డు దాకా తెచ్చిన సరుకుకు నామమాత్రపు ధర కూడా పలకకపోతే సాగు చేసిన రైతు పరిస్థితి ఏమిటన్న ఆలోచన చేసేదెవరు. ఆదుకోవాలని కోరితే పండిన పంటలో పావు వంతే కొంటామనడం ఏ విధమైన ఊరడంపో అర్థం కాదు. మిగిలిన పంటను ఎవరికి అమ్ముకోవాలన్నది వారే చెబితే బాగుండేది. గత ఏడాది గరిష్టంగా క్వింటాకు 28 వేల రూపాయలు ధర పలికితే, ఇప్పుడు కేవలం 11,781 రూపాయల రేటు ఎలా నిర్ణయించారు. దీనికి ప్రాతిపదిక ఏమిటన్నద ఇపాలకులు వివరించాలి. అది కూడా నెలరోజుల వరకే కొంటామని చెప్పడం మరీ దారుణం. ఈ తరహా విధానాలు మిర్చి రైతాంగానికి పెనుశాపంగా మారాయి. కేంద్ర ప్రభుత్వం మద్దతుగా ప్రకటించిన 11,781 రూపాయలను ప్రామాణికంగా తీసుకుని గత ఏడాది ధరలతో పోలిస్తే ఎకరాకు రెండు లక్షల రూపాయల నష్టం వస్తుందని రైతులు లెక్కలు వేసి చెబుతున్నారు. ఇంత ఘోరంగా పరిస్థితులు ఉంటే, రాష్ట్రంలో ఏ రైతు కూడా కష్టాల్లో లేరని ఉభయ సభల నుద్దేశించి చేసిన ప్రసంగంలో గవర్నర్ చేత రాష్ట్ర ప్రభుత్వం చెప్పించడం మరీ దారుణం! ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో నెలకొన్న వాస్తవ పరిస్థితులను ప్రభుత్వం గుర్తించాలి. తక్షణం నాఫెడ్, మార్క్‌ఫెడ్‌లను రంగంలోకి దించి రైతాంగం కోరుతున్నట్లు క్వింటాకు కనీసం 20 వేల రూపాయల చొప్పున చెల్లించి, మొత్తం పంటను కొనుగోలు చేయాలి. అన్ని రకాల షరతులను ఎత్తివేయాలి. దీనికోసం అవసరమైతే కలిసివచ్చే శక్తులను కలుపుకుని కేంద్రంపై ఒత్తిడి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం కావాలి. పాలక కూటమికి రాజకీయంగా ఇబ్బంది అనుకుంటే రైతులను, అన్ని రాజకీయ పార్టీలను సమీకరించి కేంద్రం వద్దకు వెళ్లాలి. ఢిల్లీ పాలకుల మెడలు వంచి మిర్చి రైతులకు న్యాయం జరిగేలా చూడాలి. ఒకసారి రైతు ఈ ధరకు పావు వంతు సరుకును అమ్మిన తరువాత మిగిలిన సరుకుకు ఎంత ధర పలుకుతుందో తెలియంది కాదు. బ్రేదర్లు అంతకన్నా తక్కువకే కొంటారు తప్ప ధరలు పెంచరు. నెలరోజుల గడువు ముగిసిన తరువాత మార్కెట్‌కు వచ్చే సరుకు పరిస్థితి ఏమిటన్న ఆలోచన కూడా చేయరంటే...వీరికి పంటలపై ఎలాంటి అవగాహన ఉందో తెలుసుకోవచ్చు. ఉదయం లేచింది మొదలు మార్కెట్ ఎకానమి సూత్రాలను వల్లించే కేంద్ర ప్రభుత్వ పెద్దలకు మార్కెట్ ఒడిదుడుకులు, పంటల గురించి అవగాహన లేదనుకోవాలి. లాభాల పంటను, రైతులకు నష్టాల మంటను మిగల్చడం కాక మరోటి కాదు. ఆర్థికంగా రాష్ట్రం అనేక కష్టాలు ఎదుర్కుంటుంటే వర్కింగ్ కేపిటల్‌ను ఏర్పాటు చేసుకోవాలనడం, ఖర్చులో సగభాగాన్ని రాష్ట్రమే భరించాలని కేంద్రం షరతులు పెట్టడం మరింత దుర్మార్గం. ఇంత నిర్దయగా కేంద్రం వ్యవహరించినా, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు పెదవి విప్పడానికి సైతం సిద్ధపడకపోవడం బాధాకరం! తెలుగు ప్రజల ఆత్మగౌరవ నినాదంతో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ తీరు, రైతులను ఆదుకనేలా లేదు. సొంతంగా పంటల కొనుగోలు విధానాలు అవలంబించాలి. గుంటూరు మిర్చి యార్డు నుండి చైనా, శ్రీలంక, బంగ్లాదేశ్, ఇండోనేషియా, ధారులాండ్‌లకు మిర్చి ఎగుమతులు అత్యధికంగా జరుగుతాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం నుండి 1.79 లక్షల టన్నుల మిర్చిని చైనా దిగుమతి చేసుకుంది. వీటి విలువ 4,123 కోట్ల రూపాయలు! అయితే, అమెరికాతో అంటకాగే విధానాల్లో భాగంగా చైనాతో పాటు పలు ఇతర దేశాలకు చేసే ఎగుమతులపై కేంద్ర ప్రభుత్వం అనేక ఆంక్షలు పెట్టింది. ఫలితంగా ఎగుమతుల మార్కెట్ భారీ స్థాయిలో క్షీణించి, నిల్వలు పేరుకుపోయాయి. రైతాంగం ఆందోళన నేపథ్యంలో చైనాతో ఆర్డర్లను పునరుద్ధరించడానికి రాష్ట్ర మార్కెటింగ్ అధికారులు ప్రయత్నించినప్పటికీ కేంద్రం నుండి సానుకూల స్పందన రాలేదని చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. సమగ్ర పంటల విధానం అవలంబించాలి. ఎగుమతులు దిగుమతులపై సమీక్షించాలి. అప్పుడే వ్యవసాయరంగం పురోగమించగలదు.

తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు

మొదటిపేజీ తరువాయి..

చెబుతున్నానన్నారు. 'తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రంగా మారుస్తానని నేను చెప్పినప్పుడు అది సాధ్యం కాదని కొందరన్నారు. రెండుసార్లు దావోస్ పర్యటనల్లో రూ.41,000 కోట్లు, రూ.1.78 లక్షల కోట్ల ఎంఓయూలపై సంతకాలు చేసుకున్న తరువాత ఇప్పుడు అది సాధ్యమని నమ్ముతున్నారు. తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు. మా పోటీ ముంబయి, దిల్లీ, బెంగళూరు, చెన్నైతో కాదని నేను చెప్పినప్పుడు.. కొంతమంది అది పెద్ద కలనే అవుతుందన్నారు. ఈవీ అడాప్షన్‌లో హైదరాబాద్‌ను నంబర్ వన్‌గా చేశాక.. రాష్ట్రాన్ని డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ, స్కిల్స్, మ్యానుఫ్యాక్చరింగ్, అగ్రి ప్రాసెసింగ్ హబ్‌గా మారుస్తున్నాం. ఇప్పుడు హైదరాబాద్ రైజింగ్ ఆగదు అని ప్రజలు అంటున్నారు. ఇప్పుడు ప్రపంచం మొత్తం అంగీకరిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద లైఫ్ సైన్సెస్ కంపెనీల్లో ఒకటైన ఆమ్జెన్‌ను ఇటీవలే ప్రారంభించాం. ప్రపంచంలోని అత్యుత్తమ సమావేశాల్లో ఒకటైన బయో ఆసియా సదస్సును నిర్వహించాం. గ్లోబల్ కంపెనీగా హెచ్‌సీఎల్ టెక్ దేశానికి గర్వకారణంగా నిలిచింది. ఇది 2.2 లక్షల మందికిపైగా ఉద్యోగులతో 60 దేశాల్లో ఆపరేట్ చేస్తోంది. డిజిటల్, ఇంజినీరింగ్, క్లౌడ్, ఏఐ రంగాల్లో వరల్డ్ క్లాస్ ఆఫరింగ్స్ క్రియేట్ చేస్తున్నారు. 2007లో హైదరాబాద్‌కు వచ్చినప్పటి నుంచి హెచ్‌సీఎల్ అంచలంచెలుగా పెద్ద స్థాయికి ఎదిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు, సెక్రటరీ జయేశ్ రంజన్ పాల్గొన్నారు.

మార్చి 2న ఆస్కార్ పురస్కారాల వేడుక

మొదటిపేజీ తరువాయి..

బ్యాక్‌డ్రాప్ ఉన్న చిత్రాలు 10 లేదా అంత కంటే ఎక్కువ కేటగిరీల్లో నామినేట్ కావటం ఇది రెండోసారి. మొత్తం నామినేషన్లలో రేసులో ఎమిలియా పెరేజ్ 13 విభాగాల్లో ముందంజలో ఉంది. ఉత్తమ దర్శకుడు, రచనా విభాగంలో నామినేట్ కాకుండా 10 కేటగిరీల్లో నామినేషన్లు అందుకున్న మొదటి చిత్రంగా వికెడ్ రికార్డు సృష్టించింది. ఎమిలియా పెరేజ్ సినిమాను జాక్వెస్ ఆడియార్డ్ తెరకెక్కించారు. పరిస్థితుల కారణంగా ట్రాన్స్‌జెండర్‌గా మారిన ఓ డ్రగ్స్ లార్డ్ అనుభవాల్ని తెరపై కళ్లకు కట్టినట్లుగా చూపించటంలో ఆయన విజయవంతం కావటంతో దర్శకుడి విభాగంలో ఆయన నామినేట్ అయ్యారు. హాలీవుడ్ నటి కర్లా సోఫియాగాస్కాన్ ఉత్తమ నటిగా నామినేషన్ దక్కించుకున్నారు. అండర్ వరల్డ్ డ్రగ్స్ నేపథ్యంలో సాగే 'ఎమిలియా పెరెజ్' చిత్రానికిగాను ఆమె ఈ అవకాశాన్ని దక్కించుకున్నారు. ఈ ఏడాది ఆస్కార్ బరిలో నిలిచిన మొదటి ట్రాన్స్‌జెండర్ కూడా ఆమె. ఫెర్నాండా టోర్రెస్ నటించిన ఐయామ్ స్టిల్ హియర్ నామినేషన్ దక్కించుకున్నారు. ఫెర్నాండా టోర్రెస్ కూడా పోటీపడుతున్నారు. ఉత్తమ సహాయనటుడి విభాగంలో కిరెన్ కల్కిన్ (ది రియల్ పెయిన్), జెరీమీ స్ట్రాంగ్ (ది అప్రెంటిస్) ఇదే మొట్టమొదటి ఆస్కార్ నామినేషన్.

రెండుమూడు నెలల్లో టన్నెల్ పనుల
పునఃప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

టన్నెల్‌లో జరిగిన ప్రమాదాన్ని అందరికీ చూడటానికి అనుమతిస్తున్నామని చెప్పారు. వారి హయాంలో ఎన్ని ప్రమాదాలు జరిగినా ప్రతిపక్షంలో ఉన్న తమకు ఎలాంటి అనుమతులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. వాళ్ల హయాంలో రూ.1.81 లక్షల కోట్లు ఖర్చుపెట్టి నామమాత్రపు పనులు చేశారని మండిపడ్డారు. వాళ్ల హయాంలో నీటిపారుదుల శాఖను నిర్వీర్యం చేసిన ఘనత కేసీఆర్, హరీష్ రావులకు దక్కుతుందని చెప్పారు. తాము ప్రజాస్వామ్యతంగా పారదర్శకంగా ముందుకు పోతున్నామని చెప్పారు. వాళ్లు శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం బ్లాస్ట్ జరిగి.. 9 మంది చనిపోతే ఒక్కరూ కూడా ఎందుకు పరామర్శకు రాలేదని ప్రశ్నించారు. ఆరోజు రేవంత్ రెడ్డి వస్తుంటే కారులో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారని గుర్తుచేశారు. దేవాదులలో ఏడు మంది చనిపోతే..

ఆస్తిపంజరాలు ఐదేళ్ల తర్వాత దొరికాయని చెప్పారు. అప్పుడు హరీష్ రావు ఎప్పుడైనా ఆ విషయం గురించి మాట్లాడావా అని నిలదీశారు. ఎన్నో ప్రమాదాలు జరిగినప్పుడు వారి హయాంలో అడిగే నాథుడే లేరన్నారు. ఇక్కడికి వచ్చి పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మీరు జగన్‌తో కుమ్మక్కై ప్రగతిభవన్‌లో విందులు, వినోదాలు చేసుకుంటుంటే జగన్ కృష్ణానదిని దోచుకువెళ్లారని విమర్శించారు.. పాలమూరు రంగారెడ్డిలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ. 27,500 కోట్లు ఖర్చుపెట్టి ఒక ఎకరాకు కూడా నీరందించలేదని ధ్వజమెత్తారు.

ఎస్ఎల్‌బీసీకి కరెంట్ కట్ చేస్తే డీ ఓటరింగ్ చేయలేక పనులు ఆగిపోయాయని చెప్పారు. అప్పుడు జగదీశ్ రెడ్డి మంత్రిగా ఉన్నాడు ఏమి చేశారని ప్రశ్నించారు. తనకు హెలికాప్టర్‌లో తిరగాలని తనకు ఏ మాత్రం లేదని..తాను గతంలో పైలట్‌ను అని గుర్తుచేశారు.

భారతదేశంలో టన్నెల్ ప్రమాదాల్లో అత్యంత నిపుణులను కలిగిన 11 ఏజెన్సీలను తీసుకువచ్చి సమర్థవంతంగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు చెప్పిన మాటలు అబద్దాలు అని.. ఆ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నానని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు.

రాజకీయం చేయడానికో హద్దు ఉండాలని హరీష్ రావుకు మంత్రిఉత్తమ్ కుమార్ రెడ్డి చురకలు అంటించారు. టన్నెల్ వద్ద సహాయక చర్యలు జరుగుతుంటే రాజకీయం చేస్తారా అని మండిపడ్డారు. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో కొండగట్టు బస్సు ప్రమాదంలో 62 మంది చనిపోతే.. నాడు కేసీఆర్ వెళ్లలేదు. కేసీఆర్ ఫామ్‌హౌస్ దగ్గర్లోనే మాసాయిపేట రైలు ప్రమాదం జరిగింది. రైలు ప్రమాదంలో చిన్నారులు చనిపోతే కేసీఆర్ కనీసం పరామర్శించలేదు. గతంలో శ్రీశైలం పవర్ ప్లాంట్ అగ్ని ప్రమాదంలో ఆరుగురు ఉద్యోగులు చనిపోతే కనీసం వెళ్లి చూడలేదు. పాలమూరు పంప్‌హౌస్‌లో ప్రమాదం జరిగి ఆరుగురు చనిపోతే స్పందించలేదు. ఇప్పుడేమో ప్రమాదం జరిగిన చోట రాజకీయం చేయడానికి హరీశ్‌రావు వచ్చారు. హరీశ్‌రావుకు అనుభవం ఉంటే పదేళ్లలో ప్రాజెక్టు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. నిపుణుల చర్యలకు ఇబ్బంది కావొద్దని అందరినీ లోపలికి పంపట్లేదు. టీబీఏం వెనుక ఉన్న బురద తొలగింపు పనులు జరుగుతున్నాయి. బురద తొలగింపు పూర్తికాగానే మిషన్ శిథిలాలు తొలగిస్తాం అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద సహాయక చర్యలు రెండ్రోజుల్లో పూర్తి చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రెండు నెలల్లో తిరిగి సొరంగం తవ్వకం పనులు చేపడతామని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. టన్నెల్ కూలిపోవడానికి గత ప్రభుత్వ వైఫల్యమేనని ఉత్తమ్ ఆరోపించారు. గత ప్రభుత్వం టన్నెల్‌లో నీటి తొలగింపు పనులు కూడా చేపట్టలేదు. టన్నెల్‌లో నీటిని తోడివేసి ఉంటే.. ఇప్పుడీ ప్రమాదం జరిగేది కాదు. గ్రావిటీ ద్వారా 30 టీఎంసీలు తీసుకునే ప్రాజెక్టును పక్కకు పెట్టారు. టన్నెల్ పూర్తి చేసి ఉంటే 4.50 లక్షల ఎకరాలకు నీళ్లు అందేవని అన్నారు.. భారాస చేపట్టిన ప్రాజెక్టులన్నీ వాళ్ల జేబులు నింపుకొనేందుకే. రూ.లక్ష కోట్లు ఖర్చు చేసి కాళేశ్వరం కడితే అది మూడేళ్లకే కూలిందని గుర్తు చేశారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో పేరుకుపోయిన బురదను తొలగించే ప్రక్రియ షురూ అయింది. గురువారం నాడు సహాయక చర్యల్లో భాగంగా ఒక వైపు డీ వాటరింగ్ చేస్తూ, మరో వైపు బురదను లోకో ట్రైన్ ద్వారా బయటికి తీసుకువస్తున్నారు. టీబీఏం మిషన్ సమీపంలో పడి ఉన్న సామాగ్రిని కూడా తరలిస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తి అయితే తప్ప సహాయక చర్యలు చేపట్టే అవకాశం లేదని ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. బురద తొలగించే పనులను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్‌లు పర్యవేక్షిస్తున్నారు. సొరంగం నుంచి పెద్ద ఎత్తున బురద బయటకు తీస్తున్నారు. లోకో ట్రైన్ వెళ్లి రావడానికి గంట సమయం పడుతుంది. పెద్ద ఎత్తున కూలీలను ఉపయోగించి.. లోపల హిట్యాచి ద్వారా బురదను బయటికి తకలిస్తున్నారు. భారీ యంత్రం సహాయంతో వీటిని తీసి టిప్పర్‌లలో తరలిస్తున్నారు. ఈరోజు మొత్తం ఇదే కార్యక్రమం సాగుతుందని.. బురద తీసాక పరిస్థితిని అంచనా వేసి లోపల చిక్కుకున్న వారిని బయటకు తీసుకురావడం ఎలా అనేదానిపై ఒక ప్రణాళిక సిద్ధం చేస్తామని చెబుతున్నారు. ఒక వైపు బురద తొలగిస్తూనే మరో వైపు టీబీఏం మిషన్‌ను చిన్న చిన్న బాగాలుగా కట్ చేస్తున్నారు. ఈ భాగాలను కూడా వేరుచేసి బయటకు తీస్తున్నారు. ముందుగా రెండుకిలోమీటర్ల వద్ద బురదను క్లియర్ చేస్తున్నారు.

ఐక్యత కోసం జరిగిన మహా యజ్ఞం

మొదటిపేజీ తరువాయి..

'ఐక్యత కోసం జరిగిన మహాయజ్ఞం దిగ్విజయంగా ముగిసింది. భారతీయ ఐక్యతకు కుంభమేళా నిదర్శనంగా నిలిచింది. అంచనాలను మించి వివిధ ప్రాంతాల నుంచి కోట్లాది మంది భక్తులు తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు. భారత్ కొత్త శక్తితో ముందుకుసాగుతోందని, నవ భారత్‌ను నిర్మించే కొత్త శకం వచ్చిందని చెప్పేందుకు ఇదే నిదర్శనం అని అన్నారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని దేనితోనూ పోల్చలేం. త్రివేణి సంగమం నదీ తీరానికి అన్ని కోట్ల మంది ఎలా వచ్చారా? అని యావత్ ప్రపంచం ఆశ్చర్యపోతోంది. ఈ భక్తులెవరికీ అధికారిక ఆహ్వానాలు పంపలేదు. అయినా పవిత్ర సంగమంలో పుణ్యస్నానాల కోసం వారంతా తరలివచ్చారు. నదిలో స్నానమాచరించిన తర్వాత వారి ముఖాల్లో కన్పించిన సంతోషం, సంతృప్తి

నేనెప్పటికీ మర్చిపోలేను. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు చాలామంది వ్యయప్రయాసలకోర్చి కుంభమేళాకు రావడం ఆనందంగా ఉందని మోదీ రాసుకొచ్చారు. ఈసందర్భంగా మహాకుంభమేళాను విజయవంతం చేసిన యూపీ ప్రభుత్వం, సహకరించిన ప్రయాగ్‌రాజ్ ప్రజలు, భక్తులకు మోదీ ధన్యవాదాలు తెలిపారు. 'ఇంతటి పెద్ద కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహించడం అనేది అంత సులువు కాదని తెలుసు. మా పూజల్లో ఏదైనా లోపం ఉంటే క్షమించాలని ఆ గంగా, యమునా, సరస్వతి మాతలను ప్రార్థిస్తున్నా. భగవంతుని స్వరూపాలుగా భావించే భక్తులకు సేవ చేయడంలో ఏదైనా లోపం ఉంటే అందుకు ప్రజలు కూడా క్షమించాలని కోరుతున్నా' అని మోదీ రాసుకొచ్చారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు సాగిన మహా కుంభమేళాకు దేశ విదేశాల నుంచి భక్తులు పోటెత్తారు. సామాన్య పౌరులతో పాటు పలువురు రాజకీయ, సినీ రంగాలకు చెందిన ప్రముఖులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఫిబ్రవరి 10, ప్రధాని మోదీ ఫిబ్రవరి 5న కుంభమేళాను సందర్శించి పుణ్యస్నానం చేశారు. మహాకుంభమేళా సంబరం ముగిసింది. అనూహ్యంగా ప్రపంచమంతా భారత్ వైపు చూసేలా ఈ ఆధ్యాత్మిక క్రతువు సాగింది. కోట్లాదిమంది హాజరై పుణ్యస్నానాలు చేసిన ఇతివృత్తం గతంలో ఎప్పుడూ జరగలేదని చెప్పవచ్చు. ఓ రకంగా ఇది న భూతో..న భవిష్యత్ అన్న తీరుగా సాగింది. 144 ఏళ్లకోసారి వచ్చే మహాకుంభమేళా మహాఘట్టం బుధవారంముగిసింది. జనవరి 13న మొదలైన ఈ మహా కుంభమేళా.. మహా శివరాత్రి పర్వదినంతో ముగిసింది.. చివరి రోజున భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. మహాకుంభమేళాలో మహాశివరాత్రి రోజున 2.5 కోట్లకు పైగా భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించారు.. ప్రయాగ్‌రాజ్‌లోని సంగం ఒడ్డున 45 రోజుల పాటు జరిగిన మహాకుంభమేళాలో ఇప్పటివరకు 65 కోట్ల మందికిపైగా పుణ్యస్నానాలు చేసినట్లు యూపీ ప్రభుత్వం వెల్లడించింది.. చివరి రోజున గణాంకాలు చూసుకుంటే.. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.. ఏడు శైవ అఖారాలకు, మహాకుంభ్-2025 బుధవారం నాడు గొప్ప ఊరేగింపుల తర్వాత కాశీ విశ్వనాథ ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలతో మహాశివరాత్రి నాడు ముగిసింది. ఊరేగింపులో భాగంగా, 10,000 మందికి పైగా నాగ సాధువులు, పండుగ ఉత్సాహాన్ని పెంచుతూ, కాశీ రోడ్ల గుండా తమ దేవతలు, జెండాలతో, త్రిశూలాలు, కత్తులు, గదలను ప్రదర్శిస్తూ 'హర్ హర్ మహాదేవ్' నినాదాల మధ్య పాడుతూ, నృత్యం చేస్తూ ప్రదర్శన చేశారు. శివరాత్రి రోజున పుణ్యస్నానాలు ఆచరించేందుకు ప్రయాగ్‌రాజ్‌కు భక్తులు పోటెత్తారు. చివరిరోజున కుంభమేళాలో భక్తులపై హెలికాప్టర్‌తో పూలవర్షం కురిపించారు.. ఆధ్యాత్మిక యాత్రకు వచ్చే వారిలో మరింత భక్తిభావం పెంచేలా ఇలా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. మహా శివరాత్రి పర్వదినం కూడా కలిసిరావడంతో 'హర హర మహాదేవ్' నామస్మరణలతో త్రివేణీసంగమం ఘాట్లు మార్మోగాయి. కుంభమేళాలో చివరి అమృతస్నానం ఆచరించేందుకు భక్తులు అర్ధరాత్రి నుంచే పెద్దసంఖ్యలో ఘాట్ల వద్దకు చేరుకొన్నట్లు అధికారులు తెలిపారు. దేశం నలుమూలలతోపాటు నేపాల్ నుంచి కూడా భక్తుల బృందం ఒకటి తరలివచ్చింది. కుంభమేళా ప్రాంతంలోని అయిదు ప్రధాన శివాలయాల వద్ద పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. బాలీవుడ్ ప్రముఖనటి ప్రీతి జింటా బుధవారం త్రివేణీసంగమంలో పుణ్యస్నానం చేశారు. కుంభమేళాకు తాను రావడం ఇది మూడోసారి అంటూ ఆమె తన 'ఎక్స్' హ్యాండిల్‌లో ఓ వీడియో పోస్టు చేశారు. ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సీనియర్ అధికారులతో కలిసి గోరఖ్‌పుర్ కంట్రోల్ రూములో తెల్లవారుజామున 4 గంటల నుంచే ఏర్పాట్లను పర్యవేక్షించారు. జనవరి 13న మొదలై నాగ సాధువుల ఊరేగింపులు, మూడు అమృత స్నానాలతో వైభవంగా 45 రోజులపాటు కొనసాగిన మహా కుంభమేళా ప్రశాంతంగా ముగిసింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం మొత్తం 65 కోట్లమంది భక్తులు కుంభమేళాను సందర్శించి పుణ్యస్నానాలు చేశారు. జనవరి 29 నాటి రెండో అమృతస్నానం సందర్భంగా రద్దీ వల్ల జరిగిన తొక్కిసలాటలో 30 మంది భక్తులు చనిపోయిన విషాద ఘటన రాజకీయ దుమారం రేపింది. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ వాంగ్‌ఛుక్, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా పలువురు కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, పారిశ్రామికవేత్తలు ముకేశ్ అంబానీ, గౌతం అదానీ, సినీతారలు, క్రీడాకారులు త్రివేణీసంగమంలో పుణ్యస్నానాలు చేశారు. ముగింపు వేడుకల్లో భాగంగా భారత వాయుసేన పైలట్లు అద్భుతమైన వైమానిక విన్యాసాలు ప్రదర్శించారు. కుంభమేళాలో భాగంగా మహా శివరాత్రి రోజు చివరి అమృత స్నానం ఆచరించేందుకు కోట్లాది మంది ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నట్లు అధికారులు తెలిపారు. మహాశివరాత్రి కావడంతో భక్తులు భారీ సంఖ్యలో హాజరవుతుండటంతో మరోసారి యూపీ అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఎక్కడికక్కడ ఆంక్షలను అమలు చేస్తూ? అవాంఛనీయ ఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టింది. కుంభమేళా ప్రాంతాన్ని ఇప్పటికే నో వెహికిల్ జోన్‌గా ప్రకటించి.. సిబ్బందిని భారీగా మోహరించారు. కాగా.. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఎప్పటికప్పుడు సీనియర్ అధికారులతో మాట్లాడుతూ.. శివరాత్రి వేడుకలు సజావుగా జరిగేలా చూశారు.

వ్యాక్సిన్ దుష్ప్రభావంతో చనిపోయిన వారి సంగతేంటి?

మొదటిపేజీ తరువాయి..

కొందరు టీకా పడకపోవడంతో దుష్ప్రభావాల కారణంగా చనిపోయారు. ఇలా చనిపోయిన వారి బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించేందుకు కేంద్రం ఏదైనా పాలసీ చేసిందో.. లేదో చెప్పాలని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం అడిషనల్ సోలిసిటర్ జనరల్ ఐశ్వర్యా భాటిని అడిగింది. కోవిడ్-19 వ్యాక్సిన్ ఇచ్చిన తర్వాత తన భర్త ఆరోగ్యం క్షీణించి చనిపోయాడని, తనకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కేరళకు మిసెస్ సయ్యద్ సుప్రీం కోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ సుప్రీంలో విచారణకొచ్చిన సందర్భంలో ఎక్స్‌గ్రే

ప్రాజెక్టులను కాపాడలేని దుస్థితిలో
ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

మేం నిలదీసిన తర్వాత కేఆర్ఎంబీ వద్దకు వెళ్లి ఫిర్యాదు చేశారు. రాష్ట్ర హక్కులను కాపాడటంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇదిలావుంటే బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున మందీమార్బలంతో టన్నెల్ వద్దకు రావడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అయితే ఆరు రోజుల తర్వాత తీసింది కేవలం తట్టెడు మట్టి మాత్రమేనని హరీష్ రావు అన్నారు. 8 మంది ప్రాణాలు కాపాడటం పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇదేనా.. అన్నారు. కాంగ్రెస్ సర్కార్ అవినీతి, నిర్లక్ష్యంతో 15 నెలల్లోనే 4 ప్రాజెక్టులు కూలిపోయినయ్. ప్రమాద ఘటనలో చిక్కుకున్న 8 మంది కార్మికుల ప్రాణాలు కాపాడే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఆరు రోజులైనా ఇప్పటి వరకు సరైన డైరెక్షన్ లేదు. మంత్రులు పొద్దున వస్తున్నారు.. సాయంత్రం పోతున్నారు.. ఎస్ఎల్బీసీ టన్నెల్ ఏమైనా టూరిస్ట్ ప్లేసా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇక ఉన్న ప్రాజెక్టులను కాపాడలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఏపీ ప్రభుత్వం అక్రమంగా కృష్ణా జలాలు తరలించుకుపోతోంది. మన నీటిని ఏపీ తరలించుకుపోతుంటే ఈ ప్రభుత్వం ఆపడం లేదు.రాష్ట్ర హక్కులను కాపాడటంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఆయన వెంట మాజీ మంత్రులు జగదీశ్ రెడ్డి, శ్రీనివాసగౌడ్, నిరంజన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవహారంపై
ప్రభుత్వం చొరవ

మొదటిపేజీ తరువాయి..

కార్యదర్శి శాంతికుమారి, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి,పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, ఈ సమావేశంలో పాల్గొన్నారు. 2001లో ఉమ్మడి రాష్ట్రంలో దుబాయ్‌కు చెందిన ఎమ్మార్ ప్రాపర్టీస్ హైదరాబాద్లో కన్వెన్షన్ సెంటర్, హోటల్, గోల్ఫ్ కోర్సు, విల్లాలు తదితర ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు అప్పటి ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకుంది. ఏపీఐఐసీతో ఆ సంస్థ చేసుకున్న ఒప్పందాల్లో అక్రమాలు జరిగాయని అప్పట్లో సీబీఐ, ఈడీ కేసులు నమోదయ్యాయి. ఏజెన్సీల దర్యాప్తులు, కోర్టుల్లో విచారణలు కొనసాగుతున్నాయి.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 2015 అక్టోబర్‌లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మార్ ప్రాపర్టీస్ కు సంబంధించిన ప్రాజెక్టుల వివాదాల పరిష్కారానికి ఛీఫ్ సెక్రెటరీ సారధ్యంలో అయిదుగురు సెక్రెటరీల కమిటీని ఏర్పాటు చేసింది. మరోవైపు కేంద్ర విదేశాంగశాఖ, సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియాకూడా ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు. ఎమ్మార్ ప్రతినిధులతో జరిగిన చర్చల సందర్భంగా ఈ అంశాలన్నింటినీ అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు. వివిధ దర్యాప్తు ఏజెన్సీల కేసులు, ఛార్జీ షీట్లు, న్యాయపరమైన అంశాలతో ముడిపడి ఉన్నందున ఎమ్మార్ ఒప్పందాల డాక్యుమెంట్లు, కోర్టు కేసుల వివరాలతో పాటు కేంద్ర ప్రభుత్వ సూచనలన్నీ క్షుణ్ణంగా పరిశీలించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవహారాన్ని పరిష్కరించేందుకు 2015లో చీఫ్ సెక్రటరీ నేతృత్వంలో అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి అదనంగా న్యాయ నిపుణులతో కూడిన కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. న్యాయ వివాదాలను అధ్యయనం చేయడానికి, సామరస్య పూర్వక పరిష్కారం చేసుకోవడానికి యూఏఈ ప్రభుత్వ ఆమోదంతో ఒక లీగల్ ఏజెన్సీని ఏర్పాటు చేస్తామని సంస్థ ప్రతినిధులు ప్రతిపాదించగా, వారి ప్రతిపాదనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమోదించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే కమిటీ వారితో సంప్రదింపులు జరిపి తదుపరి సూచనలు, సలహాలు అందిస్తుందని చెప్పారు.

తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన
ఎమ్మెల్సీ పోలింగ్

మొదటిపేజీ తరువాయి..

ఒక టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరిగాయి. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగ్ సమయం ముగిసే నాటికి పశ్చిమ గోదావరి జిల్లాలో 65.43 శాతం నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. దీంతో పాటు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విశాఖపట్నం జిల్లాలో 87.30 శాతం పోలింగ్ నమోదు అయింది. ఎన్‌టీఆర్ జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ముగిసే సమయానికి 61.99 శాతం నమోదు అయింది. మరోవైపు, తెలంగాణలోని మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ ముగిసింది. ఉమ్మడి కరీంనగర్- మెదక్-నిజామాబాద్- ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి 40.61 శాతం, ఇవే జిల్లాల్లో జరుగుతున్న టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 63.49 శాతం పోలింగ్ నమోదు కాగా, వరంగల్- నల్లగొండ- ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 76.35 శాతం పోలింగ్ నమోదు అయినట్లు తెలిపారు. కాగా, వచ్చే నెల 3వ తేదీన తుది ఫలితాలను ఎన్నికల కమిషన్ వెల్లడించనుంది. కొన్ని చోట్ల ప్రశాంతంగా, మరి కొన్ని చోట్ల ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో మంచిర్యాల జిల్లా, నస్పూర్ మున్సిపాలిటీలోని తీగల్ పహాడ్ పోలింగ్ కేంద్రం వద్ద బీజేపీ కాంగ్రెస్ వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుని ఉద్రిక్తత పరిస్థితికి దారితీసింది. దీంతో బీజేపీ కార్యకర్తలపై కాంగ్రెస్ శ్రేణులు దూసుకెళ్ళాయి. పరస్పరం రాళ్లు రువ్వుకున్నారు. ఇరు వర్గాల మధ్య తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకోవడంతో పోలీసులు జోక్యం చేసుకుని ఇరు వర్గాలను చెదరగొట్టి.. పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. కాగా పోలీసు కమిషనర్ శ్రీనివాస్ అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరిస్థితిని సమీక్షిస్తున్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద మోహరించారు.స్థానిక ఎస్ఐ కాంగ్రెస్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని స్థానిక బీజేపీ నేత కమలాకరరావు ఎస్ఐతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఎస్ఐ బీజేపీ నేతపై దాడి చేశారంటూ బీజేపీ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. మరోవైపు కాంగ్రెస్ కార్యకర్తలు కూడా బీజేపీ శ్రేణులపై దూసుకువచ్చారు. దీంతో ఇరు వర్గాల మధ్య పరస్పరం వాగ్వాదం, తోపులాట చోటు చేసుకుంది. ఒక నొక దశలో పరిస్థితి చేజారి ఇరు వర్గాలకు చెందిన కార్యకర్తలు పరస్పరం రాళ్లు రువ్వుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ సంఘటన ప్రదేశానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఎన్నికలను రెండు పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఓటు హక్కును 69,134 మంది పట్ట భద్రులు, 5,693 మంది ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధికారులు150 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్ జరిగింది. ఎన్నికల విధుల్లో 1500 మంది సిబ్బంది, 2 వేల మంది పోలీసులతో బందోబస్త్ ఏర్పాటు చేశారు.

కన్నుల పండువగా పాలకుర్తి సోమన్న రథోత్సవం

కోలాటాలు, డప్పు వాయిద్యాల నడుమ స్వామి వార్ల ఊరేగింపు

పాలకుర్తి పుర వీధుల్లో స్వాగతం పలుకుతూ భక్తుల పూజలు

బండ్లు తిరుగుట, రథోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్పై దూలం పవన్ కుమార్

వర్ధన్న పేట ఏసీపీ నర్సయ్య, పాలకుర్తి సీఐ గట్టు మహేందర్ రెడ్డి నేతృత్వంలో భారీ బందోబస్తు ఏర్పాటు

రాజీవ్ చౌరస్తాలో బాణాసంచా కాలుస్తున్న సమయంలో అపశృతి.

తృటిలో తప్పిన పెను ప్రమాదం. ఊపిరి పీల్చుకున్న భక్తులు

పాలకుర్తి, ఫిభ్రవరి 27, సాక్ష్యం న్యూస్:

ప్రముఖ పుణ్యక్షేత్రం పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయం లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ చండికా సహిత సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి వార్లు దివ్య కళ్యాణ మహోత్సవం బుధవారం ముగియగా గురువారం భక్తుల దర్శనార్థమై ఆశీర్వదించడానికి రథోత్సవ సేవ, కొండ చుట్టూ (గిరి ప్రదక్షిణ) బండ్లు తిరిగే కార్యక్రమాన్ని నిర్వహించారు. కోలాట నృత్యాలతో, డప్పు చప్పుల్ల నడుమ ఉత్సాహంగా రథోత్సవం పుర వీధుల్లో ఊరేగింపు కొనసాగగా భక్తులు భారీ సంఖ్యలో స్వాగతం పలికి పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మొదలైన రథోత్సవం ఆర్చి గేట్ దగ్గర నుండి గుడివాడ చౌరస్తా, గ్రామపంచాయితీ వీది నుండి సినిమా టాకీస్ రోడ్డు, బుచ్చిరెడ్డి దవాఖానా

రోడ్డు నుండి రాజీవ్ చౌరస్తా కు చేరుకుని మజీద్ దారి గుండా ఘాట్ రోడ్డు కు చేకుని కొండపైకి చేరింది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఎడ్ల బండ్లతో, ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలు, కార్లు, ట్రాక్టర్ లు, జేసీబీ వాహనాలతో గిరి ప్రదక్షిణ చేశారు. రథోత్సవం రాజీవ్ చౌరస్తా కు చేరుకున్న క్రమంలో మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ బాణాసంచా కాల్చారు. ఆ బాణాసంచాలను రోడ్డు మీద ఏర్పాటు చేసిన డివైడర్ ల పై పెట్టి ఒకేసారి రెండు భారీ బాణాసంచాలను ఒకేసారి కాల్చడం వలన వైబ్రేషన్ ఏర్పడి పైకి వెళ్ళి పేలాల్సిన ఆ టపాసులు అదుపు తప్పి డివైడర్ మీద నుండి కిందపడి ఒక్కసారి గా పేలి చుట్టూ పక్కలకు వెదజల్లబడి భక్తులు, ఆలయ సిబ్బంది, వాద్యకారులపైకి, నృత్యం చేస్తున్న మహిళలపైకి, పేలాయి. ఈ పేలుళ్లు మొదలవగానే అక్కడ ఉన్న జనం, రథానికి ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలను పట్టుకున్న వారంతా ఉలిక్కిపడి, ఏం జరుగుతుందో తెలియక దీపాలను వదిలేసి అందరూ ఒక్కసారిగా ఉరుకు పరుగులు మొదలు పెట్టారు. ఈ క్రమంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. పెను ప్రమాదం తప్పిందని అంతా ఊపిరి పీల్చుకున్నారు.ఈ బ్రహ్మోత్సవాలు వర్ధన్న పేట ఏసీపీ నర్సయ్య, స్థానిక సీఐ గట్టు మహేందర్ రెడ్డి నేతృత్వంలో జాతరలో భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మోహన్ బాబు, పాలకుర్తి ఎస్ఐ దూలం పవన్ కుమార్, ఎస్పై లింగారెడ్డి , ఆలయ అర్చకులు అనిల్

శర్మ, మత్తగజం నాగరాజు శర్మ, ఆలయ సూపర్డెంట్ వెంకటయ్య, ఓం ప్రకాష్ ,ఆలయ సిబ్బంది నిరంజన్ , యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

మీడియా.. ప్రజల పక్షం ఉండాలి: బీజేపీ నేత, ఎంపీ డీకే అరుణ

-నారాయణపేటలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యాలయం, ఎల్ ఎస్ టీవీ స్టూడియో ప్రారంభం

నారాయణపేట, ఫిబ్రవరి 27:

సమాజంలో మీడియా పాత్ర చాలా విలువైనదని, మీడియా రంగం

ప్రజల పక్షం ఉండాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా కార్యాలయాన్ని, ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు,సీనియర్ జర్నలిస్టు లొట్టి శ్రీను ఏర్పాటు చేసిన ఎల్ ఎస్ టీవీ ఛానెల్ ను ఆమె ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,గుడిగ రఘు,బండి విజయ్ కుమార్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, ప్రజా సమస్యలను ప్రతిబింబింప జేయటంలో ఎల్ ఎస్ టీవీ ముందుండాలని, సామాన్యుల సమస్యలు వెలుగు చూసేలా కృషి చేయాలని సూచించారు. పాలకులు చేసే తప్పిదాలను మీడియా ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకువెళ్ళి ప్రజల పక్షాన నిలవాలని అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో మీడియా రంగం మరింత విస్తరిస్తున్న నేపథ్యంలో ఈ తరం పాత్రికేయులు వార్తల సేకరణ పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. జర్నలిస్టులు చైతన్యవంతంతో ప్రజల తరపున నిలవాలని అన్నారు. వెనుకబడిన జిల్లాగా ఉండే నారాయణపేట జిల్లాలో జర్నలిస్టులు మరింత చైతన్యంతో ముందుకు సాగాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి,ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మహ్మద్ రఫీ, నారాయణపేట జిల్లా అధ్యక్షుడు లొట్టి శ్రీను, ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యదర్శి మాధవ్, కోశాధికారి లింగం తదితరులు పాల్గొన్నారు.

వికసిత భారత్ పేరుతో జేబులు గుల్ల
మోడీ తీరుపై ఘాటు మల్లికార్జున ఖర్గే విమర్శలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి27(సాక్ష్యం): ప్రధాని మోదీ చెబుతున్న వికసిత్ భారత్ ద్వారా దేశ ప్రజల జేబులు ఖాళీ అవుతున్నాయని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎద్దేవా చేశారు. మాటలుతప్ప ఆచరణలో కానరావడం లేదని అన్నారు. ఈమేరకు కేంద్రంలోని మోదీ సర్కార్‌పై మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. కొందరు సంపన్నుల ఖజానాను నింపుతోందని ఆరోపించారు. ఖర్చు చేసేందుకు కోట్లాది మంది ప్రజల వద్ద అదనపు ఆదాయం లేదన్నారు. భారత్ సుంకాలు, వాణిజ్య అడ్డంకులను ఎదుర్కొంటోందని ఖర్గే వ్యాఖ్యానించారు. మోదీజీ..ఖర్చు చేయడానికి కోట్లాది భారతీయులకు అదనపు ఆదాయం లేదు. దేశ జీడీపీలో 60శాతం ప్రజలు ఖర్చు చేయడంపైనే ఆధారపడి ఉంది. కానీ, దేశంలో 10 శాతం మంది మాత్రమే ఆర్థిక వృద్ధి, వినియోగాన్ని పెంచుతున్నారు. మిగిలిన 90 శాతం మంది నిత్యం అవసరమయ్యే వస్తువులను కొనుగోలు చేయలేకపోతున్నారు' అని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. పన్ను చెల్లిస్తున్న ప్రజల్లో 50 శాతం మందికి దశాబ్ద కాలంలో వేతన పెరుగుదల ఆగిపోయింది. గ్రామీణ వేతనాల పెరుగుదలలోనూ అంతే. కేంద్రంలోని ఎన్డీయే విధానాలు అందరి ఆదాయాలను పెంచడంలో విఫలమయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా భారత్ సుంకాలతో పోరాడుతోంది. వాణిజ్యంలోనూ అడ్డంకులున్నాయి. నిరుద్యోగం ఊబిలో యువత చిక్కుకుపోయింది. ద్రవ్యోల్బణం పీడిస్తోంది.

సమస్యలపై సమిష్టిగా పోరాడాలి

-సభ్యత్వ నమోదును వేగవంతం చేయండి

-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

మహబూబ్ నగర్,ఫిబ్రవరి 27:

రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్

(టీడబ్ల్యూజేఎఫ్) అని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. రాబోయే రోజుల్లో జర్నలిస్టుల సమస్యలపై బలమైన పోరాటాలు నిర్వహించేందుకు ఫెడరేషన్ ను బలోపేతం చేయాలని అన్నారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, గుడిగ రఘు, బండి విజయ్ కుమార్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలు చేసేందుకు ఫెడరేషన్ నాయకత్వం మరింత సిద్ధం కావాలని సూచించారు. జర్నలిస్టుల పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, హక్కులు హరింపబడుతున్నాయని, పాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలో కొనసాగిన గత ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని, జీవో 239 సమీక్ష పేరుతో కమిటీ వేసి కాలయాపన చేస్తుందని విమర్శించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, పెన్షన్ స్కీం, హెల్త్ కార్డులు, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాపితంగా ఫెడరేషన్ సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభమైందని, జర్నలిస్టులంతా సభ్యులుగా చేరాలని ఆయన పిలుపునిచ్చారు. మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలో టీడబ్ల్యూజే ఎఫ్ యూనియన్ ను మరింత బలోపేతం చేయాలని మామిడి సోమయ్య కోరారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు ఉమామహేశ్వర రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మహ్మద్ రఫీ, సీనియర్ నాయకులు యాదగిరి, మెట్టుకాడి ప్రభాకర్, పసుపుల శ్రీనివాస్, సుకుమార్,దిలీప్ కుమార్, మోయిస్, బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో మిస్‌వరల్డ్ పోటీలు

మే 7నుంచి 31వరకు గ్రాండ్ ఫినాలె

వరల్డ్ ఫెస్టివల్‌లో 120కి పైగా పాల్గొననున్న దేశాలు

హైదరాబాద్,ఫిబ్రవరి27(సాక్ష్యం): మిస్ వరల్డ్ పోటీలు అంటే ప్రపంచంలోనే ఓ అరుదైన, అద్వితీయమైన వేదుక. వివిధ దేశాల నుంచి సుందరీమణులు పాల్గొనే ఈ వేడుకలకు ఈసారి తెలంగాణలోని హైదరాబాద్ వేదిక కానుంది. ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూసే ప్రపంచ అందాల పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యమివ్వడం అనే మాట వింటుంటేనే హైదరాబాద్ జోష్ పెంచుతుంది. ఒక్కసారి ప్రపంచం దేశాలన్ని హైదాబాద్ వైపు చూపుతిప్పుకునే ఆ రోజు అతి చేరువలోనే ఉంది. ఈ ఏడాది ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్‌లో చెయ్యాలని నిర్వాహకులు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. దీంతో 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనున్నది. చారిత్రక, వారసత్వ సంపదను ప్రపంచానికి చాటడానికి తెలంగాణకు ఇదొక గొప్ప అవకాశం కానుంది. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటేందుకు అరుదైన ఘట్టం కానుంది. ఈ ఏడాది అందాల పోటీలకు అనువైన ప్రదేశంగా తెలంగాణను ఎంచుకోవడం, అందులోనూ హైదరాబాద్ వంటి మహానగరం ఈ వేడుకులకు సిద్ధమవ్వడం ఈ ప్రభుత్వంలో జరిగే ఓ అద్వితీయం వేడుకగా చెప్పవచ్చు. ఈ ఏడాది మేనెలలో నాలుగు వారాల పాటు జరిగే ఈ పోటీల ప్రారంభ, ముగింపు వేడుకలతోపాటు గ్రాండ్ ఫినాలేను సైతం హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ ఫెస్టివల్‌లో 120కి పైగా దేశాలు పాల్గొంటాయి. బ్యూటీ విత్ ఎ పర్పస్ అనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ మిస్ వరల్డ్ అందాల పోటీల్లో పాల్గొనే దేశ విదేశాల

ప్రతినిధులకు తెలంగాణ స్వాగతం పలకబోతుంది. మే 7 నుంచి ఈ అందాల పోటీలు ప్రారంభం కానున్నాయి. మే 31న గ్రాండ్ ఫినాలే ఉంటుంది. ప్రస్తుత మిస్ వరల్డ్ తర్వాత అందాల సుందరి కిరీటాన్ని ఎవరు ధరిస్తారో గ్రాండ్ ఫినాలే రోజు తేలనుంది. గతంలో న్యూఢిల్లీ, ముంబైలో ప్రపంచ సుందరి పోటీలు నిర్వహించారు. 71వ ఎడిషన్ ముంబైలోనే జరిగింది. ప్రపంచంలోనే అత్యుత్తమ మౌలిక సదుపాయాలున్న హైదరాబాద్ ఇప్పటికే పలు అంతర్జాతీయ వేడుకలకు వేదికైంది. ఐటీ, ఫార్మాసూటికల్, రియల్ ఎస్టేట్ వంటి రంగాల్లో దూసుకెళ్తున్న తెలంగాణకు ఈ అవకాశం దక్కడం నిజంగా గర్వించదగ్గ విషయమే. తెలంగాణను పర్యాటకంగా ప్రపంచ పటంలో నిలబెట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం చేసినట్లు సమాచారం. తెలంగాణ జరూర్ ఆనా నినాదంతో టూరిజం శాఖ దేశ విదేశీ పర్యాటకులను ఇప్పటికే ఆహ్వానాలు పంపుతోంది. గొప్ప చేనేత వారసత్వం, అద్భుతమైన పర్యాటక ప్రదేశాలు, అరుదైన వంటకాలు, విభిన్నమైన కళా వారతస్వమున్న తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలను స్వాగతిస్తున్నామని.. మిస్ వరల్డ్ లిమిటెడ్ చైర్మన్, సీఈఓ జూలియా మోర్లీ, తెలంగాణ పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ తాజాగా ఓ అధికారిక ప్రకటన విడుదల చేసారు. మిస్ ఇండియా పోటీలు అంటేనే సుందరీమణుల అలరిస్తారు. అందులోనూ మిస్ వరల్డ్ పోటీలు అంటే ఇంక మాటల్లో చెప్పక్కర్లేదు. ఎంత ఆహ్లదంగా ఉంటుంతో, అంతే స్థాయిలో వివిధ దేశాల యువతుల మధ్య గట్టిపోటీ కూడా సర్వసాధారణం. ఈ పోటీల వేదికగా హైదరాబాద్ బ్రాండ్ వాల్యూని మరింత పెంచడంతోపాటు, ప్రపందేశాల ప్రతినిధులను ఆకట్టుకునేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేసింది తెలంగాణ ప్రభుత్వం.

హిందీ రుద్దడంతో స్థానిక భాషలు సర్వనాశనం

చెన్నై,ఫిబ్రవరి27(సాక్ష్యం): ఏకపక్షంగా హిందీ భాష విధింపుతో ప్రాచీన భాషలు ఉనికిలేకుండా పోతున్నాయని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పేర్కొన్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లో బలవంతంగా హిందీని రుద్దడం వల్ల 100 ఏళ్లనాటి 25 భాషలు నాశనమయ్యాయని గురువారం నాడిక్కడ అన్నారు. ఉత్తరప్రదేశ్, బీహార్‌లు హిందీ రాష్ట్రాలు కావని, ఆయా రాష్ట్రాలకు చెందిన వాస్తవ భాషలు ఇప్పుడు గతానికి సంబంధించినవిగా మారాయని అన్నారు. హిందీ యుపి మాతృభాష కాదని, ఆ రాష్ట్ర ప్రాచీన భాషలైన భోజ్‌పురి, బుందేల్‌ఖండి (బుందేలీ) భాషలను కోల్పోయిందని అన్నారు. ఉత్తరాఖండ్ కుమావోనిని కోల్పోయిందని, రాజస్థాన్, హర్యానా, బీహార్, ఛత్తీస్‌గఢ్‌లలో స్థానిక భాషల ఉనికి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జాతిని, సంస్కృతిని నాశనం చేయడానికి భాషలపై దాడికి దిగుతోందని మోదీ ప్రభుత్వానికి చురకలంటించారు. తమిళం పట్ల ప్రధాని మోడీకి గౌరవం ఉందన్న వ్యాఖ్యలపై ఉత్తరప్రదేశ్‌లో ప్రయాగ్‌రాజ్‌లో బుధవారం ముగిసిన కుంభమేళాలో, తమిళ సంగమం (వారణాసిలో) సమయంలో హిందీయేతర భాషల్లో బోర్డులు ఏర్పాటు చేశారా? అని కేంద్రాన్ని ప్రశ్నించారు. హిందీని విధించడంపై కొన్ని అభ్యంతరాలను లేవనెత్తారు. ఏ రాష్ట్రంలోనైనా పాఠశాల విద్యార్థులు ఏ భాషనైనా నేర్చుకోవచ్చని సూచిస్తున్నారు. కానీ వాస్తవానికి తమిళాన్ని ఓ స్జబెక్టుగా అందించడం లేదని అన్నారు. నూతన జాతీయ విద్యావిధానంలోని త్రిభాషా ఫార్ములా ప్రకారం అన్ని రాష్ట్రాలు సంస్కృతానికి ప్రాధాన్యత ఇస్తాయని అన్నారు. ద్రావిడ ఉద్యమం ద్వారా మాత్రమే తమిళం రక్షించబడుతుందని అన్నారు. అండమాన్‌లో తప్ప ఎక్కడా తమిళం నేర్పడం లేదని, కేంద్రీయ విద్యాలయాల్లో తమిళ భాషా ఉపాధ్యాయులు లేరని అన్నారు. పాఠశాలల్లో కనీసం 15 మంది విద్యార్థులు తమిళాన్ని ఎంచుకుంటేనే ఉపాధ్యాయులను నియమిస్తామని కేంద్ర విద్యాశాఖ మంత్రి చెప్పారని అన్నారు. రాజస్థాన్‌లోని పాఠశాలల్లో ఉర్దూ స్థానంలో సంస్కృత ఉపాధ్యాయులను న

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 27 ,(సాక్ష్యం న్యూస్), ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పరిశీలించారు. గురువారం ఉపాధ్యాయ పోలింగ్ ప్రక్రియలో భాగంగా సింగరేణి కాలరీస్ బాలికల ఉన్నత పాఠశాల, పాల్వంచ బొల్లో రు గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా లోని 23 పోలింగ్ కేంద్రాల్లో 2022 మంది టీచర్లు ఓటు హక్కును వినియోగిం చుకు న్నారన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ,తదితరులు, పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

*** పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఫిబ్రవరి 27 (సాక్ష్యం న్యూస్), ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించా లని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం ఎమ్మెల్సీ ఎన్నిక ల ప్రక్రియలో భాగంగా శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాల లో బూత్ నెంబర్ 22లో జరుగు తున్న పోలింగ్ సరళిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన త్రాగునీరు, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించాలని ఎటువంటి పొరపాట్లు కుతావు లేకుండా సిబ్బంది జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం నిర్దేశించిన రూట్ మ్యాప్ ద్వారా నల్గొండ రిసెప్షన్ సెంటర్ కు బ్యాలెట్ బాక్స్ లను తీసుకువెళ్లాలని ఆయన సూచించారు.

పేకాట స్థావరంపై దాడి ..

*** సెల్ ఫోన్లు, బైకులు నగదు స్వాధీనం .. ఎస్సై**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 27,(సాక్ష్యం న్యూస్),: గుబ్బల మంగమ్మ గుడి అటవీ ప్రాంతంలో పేకా ట స్థావరం పై ఎస్సై రాజేందర్ ఆధ్వర్యంలో దాడులు నిర్వ హించారు. గురువారం విశ్వస నీయ సమాచారం మేరకు ఆయన దాడులు నిర్వహించి ఐదుగురు పేకాట రాయుళ్లును అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారి దగ్గర నుండి నాలుగు సెల్ ఫోన్లు, ఐదు బైకులు, రూ.7500 నగదు స్వాధీనపరచు కోవడం జరిగిందని ఆయన తెలిపారు.

ఓటు హక్కు వినియోగించుకున్న మెదక్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భరత్ గౌడ్

సాక్ష్యం (పాపన్నపేట ఫిబ్రవరి 27) పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పాపన్నపేట మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మెదక్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భరత్ గౌడ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పట్టబద్రులు తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.

పాముకాటుకు గురై బాలుడి మృతి...

నారాయణఖేడ్ ఫిబ్రవరి 27(సాక్ష్యం న్యూస్) నారాయణఖేడ్ మండల్ లోని కొత్తపల్లి గ్రామంలో పాముకాటుతో బాలుడు మృతి చెందాడు కొత్తపల్లి గ్రామానికి చెందిన కురుమ విట్టల్ కొడుకు కుర్మా హనుమంత్(15) గురువారం ఉదయం తమ వ్యవసాయ క్షేత్రానికి నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో చూడకుండా నాగుపాము పై అడుగు వేయడంతో పాము కాటు వేసింది గ్రామంలో సుమారు రెండు గంటల పాటు నాటువైద్యం చేసిన పరిస్థితి విసరించడంతో నారాయణఖేడ్ లోనే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్న సమయంలో హనుమంతు మృతి చెందడం జరిగింది

ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 27,(సాక్ష్యం న్యూస్), వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 23 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల పోలింగ్ చేపట్టామని, జిల్లాలో మొత్తం 2022 మంది ఓటర్లకు గాను 1859 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ఇందులో పురుషులు ఓటర్లు 973, మహిళా ఓటర్లు 886 ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. జిల్లాలో మొత్తం పోలింగ్ శాతం 91.94 శాతం గా నమోదయిందని ఆయన తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం కట్టుదిట్టమైన భద్రత మధ్య బ్యాలెట్ బాక్స్ లను నల్గొండ రిసెప్షన్ సెంటర్ కి తరలించడం జరిగిందన్నారు. జిల్లాలో పోలింగ్ ప్రక్రియ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా తూమాటి నాగిరెడ్డి ఝాన్సీ పెళ్లిరోజు వేడుక

కోదాడ ఫిబ్రవరి 27 (సాక్ష్యం) కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తూమాటి నాగిరెడ్డి ఝాన్సీ దంపతుల 25వ పెళ్లిరోజు వేడుక గ్రామస్తులు, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పలువురు నాయకులు, వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుక్కడుపు నాగరాజు, ఇర్ర నవరోత్తంరెడ్డి, , కుక్కుడుపు సైదులు, చింత సత్యనారాయణ రెడ్డి,చుక్కా బ్రహ్మం, సిద్దు ,హేమంతు, కృష్ణ రెడ్డి, చంద్రశేఖర్, డానియల్, రామదాసు, వీరేందర్, ఇస్సాకు, బుచ్చి రామయ్య, బహుదిన్, ప్రవీణ్, సాయి అఖిల్, పవన్ , చంద్రశేఖర్, పాపయ్య ,తిరుపతిరావు, శంకర్, అనిల్, తిరుమలి, పవన్ ప్రవీణు ప్రేమ్చంద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రిరోజున చారిత్రాత్మక ఘట్టం

*** 1000 సంవత్సరాల క్రితంనాటి అసలైన సోమనాథ జ్యోతిర్లింగ శకలాలను ఆవిష్కరించిన గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్**

*** ప్రత్యక్షంగా, ఆన్ లైన్ ద్వారా 180 దేశాలలో సోమనాథ లింగాన్ని దర్శించుకున్న భక్తులు**

*** గ్రామీ అవార్డుకు నామినేట్ చేయబడిన యువకళాకారిణి రాజా కుమారి, ఇండియన్ బ్యాండ్లచే భారతీయ భక్తిగీతాల ఆలాపన.**

సాక్ష్యం 26 ఫిబ్రవరి 2025, బెంగుళూరు: దేశవ్యాప్తంగా జరుగుతున్న మహాశివరాత్రి ఉత్సవాలు బెంగుళూరులోని ఆర్ట్ ఆఫ్ లివింగ్ అంతర్జాతీయ కేంద్రంలో ఒక అపురూప ఘట్టాన్ని ఆవిష్కరించాయి. వేలసంవత్సరాల క్రితం నాశనం చేయబడి, వేయి సంవత్సరాలకు పైగా రహస్యంగా కాపాడబడుతూ వచ్చిన సోమనాథ శివలింగపు శకలాలను గురుదేవ్ ఇక్కడ ఆవిష్కరించారు. 180 దేశాలనుండి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన భక్తులను తన్మయత్వానికి లోనుచేసిన ఈ కార్యక్రమంలో కేంద్ర న్యాయ, పార్లమెంటరీ శాఖల మంత్రి గౌ.అర్జున్ రామ్ మేఘ్వాల్ పాల్గొన్నారు."గతంలో, వర్తమానంలో, భవిష్యత్తులో ఉండే సమస్త విశ్వపు సారమే శివం" అని గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ పేర్కొన్నారు. "ఈ శివరాత్రికి మీరు శరణు పొందండి, సమస్త విశ్వంతో ఏకమైన అనుభూతిని పొందండి. పరమశివుడు మిమ్మల్ని ఎలా ఉన్నవారిని అలా స్వీకరిస్తాడు. మీరు శివునిలోపల కూర్చుని ఉన్న అనుభూతిని పొందండి." అని చెబుతూ గురుదేవులు శివునికి గల సృష్టి, స్థితి, లయ, ఆశీస్సు, రహస్య అనే ఐదు తత్వాలను వివరించారు. "శివుని ఆశీస్సులను, అనంత శక్తిని అనుభూతి చెందటమే శివరాత్రి. మనం ఆ తరంగాలలో మునిగి, మన లోపలకు వెళ్లిపోతాము." అని గురుదేవ్ అన్నారు.ఈనాటి కార్యక్రమంలో ప్రత్యేకంగా చెప్పుకోదగినది పురాతన సోమనాథ జ్యోతిర్లింగపు శకలాల దర్శనం. ద్వాదశ జ్యోతిర్లింగాలలో మొదటిదిగా పేర్కొనబడే ఈ లింగం ఎల్లప్పుడూ ఒక మహిమాన్వితమైన అద్భుతంగా, భక్తిభావనను రేకెత్తిస్తూ వచ్చింది. ఈ లింగం భూమికి రెండు అడుగుల ఎత్తున గాలిలో తేలుతూ దర్శనమిచ్చేదని ప్రాచీన గ్రంథాలలో చెప్పబడింది!

సోమనాథ దేవాలయం, అక్కడి జ్యోతిర్లింగం మహమ్మదు ఘజినీ దండయాత్రలో నాశమైనపుడు ఈ లింగపు శకలాలను అక్కడి బ్రాహ్మణులు జాగ్రత్తగా సేకరించి తమతో తమిళనాడుకు కొనిపోయి, వాటిని చిన్న లింగాలుగా తయారుచేసి పూజిస్తూ వచ్చారు. తరతరాలుగా వారి వంశాలలో రహస్యంగా పూజింపబడుతూ, సంరక్షింపబడుతూ వేయి సంవత్సరాల పాటు వాటిని కాపాడుతూ వచ్చారు.

ఒక శతాబ్ది క్రితం ప్రణవేంద్ర సరస్వతి స్వామి ఆ లింగాలను కంచి శంకరాచార్య స్వామి చంద్రశేఖరేంద్ర సరస్వతివారి వద్దకు తీసుకువచ్చారు. వాటిని మరొక నూరు సంవత్సరాల పాటు జాగ్రత్తగా దాచి ఉంచవలసిందిగా వారికి స్వామి సూచించారు.

అంతిమంగా ఆ క్షణం రానేవచ్చింది. ఈ సంవత్సరం, ప్రస్తుత తరంలో వాటిని సంరక్షిస్తున్న పండిట్ సీతారామ్ శాస్త్రి, వాటి విషయమై ప్రస్తుత కంచి శంకరాచార్యుల సలహాను కోరారు. "బెంగుళూరులో గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ అని ఒక సాధువు ఉన్నారు, వారితో మాట్లాడండి." అని శంకరాచార్య సూచించారు. ఆ ప్రకారం ఈ సంవత్సరం జనవరి నెలలో ఈ పవిత్ర లింగాలు గురుదేవుల పవిత్ర హస్తాలకు చేరాయి. వాటి పవిత్రతను, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను వెంటనే గుర్తించిన గురుదేవ్, వీని ప్రజల దర్శనార్థమై ఉంచి, సనాతనధర్మానికి ప్రతీకగా నిలచిన ఈ లింగాలను లక్షలాది ప్రజలు దర్శించుకునే భాగ్యం కల్పించారు.

"ఈ లింగాలను తిరిగి కనుగొనడం అంటే కేవలం చరిత్రను తిరగదోడటం కాదు, ఇది మన నాగరికత వెనుక గల స్ఫూర్తిని పునరుజ్జీవింపజేయటం. సనాతన ధర్మం అనంతకాలం నుండీ ఉన్నదనే సత్యాన్ని ఇది దృఢపరుస్తున్నది – ఇది గతానికి చెందిన ఒక ప్రాచీన శకలం కాదు, ఎల్లప్పుడూ సజీవంగా, నిత్యనూతనంగా తనను తాను ఆవిష్కరించుకుంటూ, కాలానికి అతీతంగా నిలబడిన సంస్కృతికి గుర్తు" అని గురుదేవ్ అన్నారు.

లింగోద్భవ కాలమైన అర్ధరాత్రి సమీపిస్తుండగా బెంగుళూరులోని ఈ అంతర్జాతీయ ఆశ్రమ ప్రాంగణం దివ్యానుభూతులతో నిండిపోయింది. లక్షలాది భక్తుల ఓం నమశ్శివాయ మంత్రోచ్ఛారణ ప్రతిధ్వనిస్తుండగా గురుదేవులు వారితో ధ్యానం చేయించారు. శ్రీరుద్ర పఠనం, వైదిక కార్యక్రమాలు, ఉర్రూతలూగించే భక్తి సంగీతం అన్నీ ఏకమై ఒకే విశ్వ భరిత నాదంగా రూపుదిద్దుకున్నాయి. ప్రపంచవ్యాప్తంగా భక్తులను భక్తిపారవశ్యంలో ముంచితేల్చాయి.

ఈనాటి మహాశివరాత్రి వేడుకలలో భక్తిసంగీతం మరింత ప్రత్యేకంగా నిలిచింది. గ్రామీ అవార్డుకు నామినేట్ చేయబడిన కళాకారిణి రాజా కుమారి తన భక్తి సంగీతంలో శ్రోతలను అలరించగా, ఆమెకు తోడుగా సాధో-ది బ్యాండ్, అభంగ-రిపోస్ట్, నిర్వాణ స్టేషన్ వంటి భారతీయ బ్యాండ్లు తమ భక్తి సంగీత పారవశ్యాన్ని భక్తులకు పంచాయి. భారతీయ శాస్త్రీయ సంగీతానికి సరికొత్త ఊపిరిగా నిలిచి, సంప్రదాయాన్ని నిత్యనూతన విధానాలలో ఆవిష్కరించాయి.ఉదయాన్నే ఇక్కడి ఆశ్రమ ప్రాంగణంలో శివాలయంలో అభిషేకాలతో ప్రారంభమైన మహాశివరాత్రి ఉత్సవాలకు హాజరైన లక్షలాది భక్తులకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ కార్యకర్తలు మహాప్రసాదాన్ని అందించారు. చీకట్లు అలముకున్న వేళ భక్తుల మనసులు నిశ్శబ్దమై, ప్రశాంతమై, సంపూర్ణమై, భక్తి, కృతజ్ఞతలతో నిండి అలరారాయి.ఈ మహాశివరాత్రి సాధారణమైనది కాదు. ఇది చరిత్ర సృష్టించబోతున్న రోజు. సోమనాథ్ లోని తమ స్వస్థలంలో ప్రతిష్ఠించబడే ముందు ఈరోజున ఇక్కడ పునరుద్భవించిన జ్యోతిర్లింగపు శకలాలు, భక్తి విశ్వాసాలకు, అనంతమైన శక్తికి ప్రతీకలుగా నిలచిన సనాతన ధర్మాన్ని మనముందు మరలా ఆవిష్కరించాయి.

రాఘవ రావు పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించిన సీతక్క

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 27(సాక్ష్యం న్యూస్) ములుగు జిల్లా తాడ్వాయి మండలం లోని కామారం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కొర్నిబెల్లి రాఘవరావు గుండెపోటు తో మరణించగా వారి కుటుంబాన్ని గురువారం పరామర్శించి ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క నివాళి అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాఘవ రావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుమహిళ జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న . నాయకులు చిటమట రఘు. గంపల శివ కార్యకర్తలు తదితరులు ఉన్నారు

లారీ ఢీకొని ఇద్దరు మృతి

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 27(సాక్ష్యం న్యూస్) ములుగు జిల్లా మల్లంపల్లి మండలం దేవనగర్ క్రాస్ వద్ద ఎక్సెల్ పై వస్తున్న ద్విచక్ర వాహనాన్ని లారీ ఓవర్ టెక్ చేస్తూ ఢీకొనడంతో ఇద్దరు అక్కడి కక్కడే మృతి చెంది న వీరి స్వగ్రామం ఉమ్మడి వరంగల్ జిల్లా బుధరావుపేట గ్రామానికి చెందిన వ్యక్తులుగా సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.తరుచూ అతి వేగంగా ఇసుక లారీ లు వెళ్లడం తో ప్రమాదాలు చోటు చేసుకుంటు న్నాయని దీంతో వాహనదారులు. ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇసుక లారీల వేగాన్ని నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

రాఘవ రావు పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 27(సాక్ష్యం న్యూస్) ములుగు జిల్లా తాడ్వాయి మండలం లోని కామారం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కొర్నిబెల్లి రాఘవ రావు గుండెపోటు తో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళుల ర్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న ఈ సందర్భంగా మాట్లాడుతూ రా ఘవ రావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో మహి ళ జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి కాంగ్రెస్ పార్టీ నాయకులు గంపల శివ కుమార్.కార్యకర్తలు ఉన్నారు.

తారా ప్రభుత్వ కళాశాలలో ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన దేశ్ పాండే

సాక్ష్యం న్యూస్ సదాశివపేట: సంగారెడ్డి జిల్లా పట్టణంలోతారా ప్రభుత్వ కళాశాల లో ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పోలింగ్ బూత్ ఏజెంట్లతో మాట్లాడి ఓటింగ్ శాతం పరిశీలిస్తున్నరాజేశ్వర్ రావు దేశ్ పాండే ఈ కార్యక్రమం లోమేకల శిల్పారెడ్డి సుధా డాక్టర్ రాజు గౌడ్ పోచారం రాములు మందుల నాగరాజు కసిని వాసు మీన గౌడు దోమల విజయ్ కుమార్ తేజశ్రీ శ్రీకాంత్ లక్ష్మమ్మ లక్ష్మి హర్షవర్ధన్ రెడ్డి అనిత సాయి కుమార్ రెడ్డి గురునాథ్ రణధీర్ రెడ్డి రాష్ట్ర జిల్లా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వీరాంజనేయ స్వామి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు

సాక్ష్యంన్యూస్ సదాశివపేట: సంగా రెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని శ్రీవీరాం జనేయ స్వామి హను మాన్ నగర్ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఆ పరమశివుని రుద్రాభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది భక్తులు ఉపవాసం ఉండి ఆ పరమశివుని దర్శించుకున్నారు అలాగే సాంప్రదాయ బద్దంగా పార్వతి పరమేశ్వర కళ్యాణం మహోత్సవం నిర్వహించారు బోలా శంకరుని అత్యంత ప్రీతి పాత్రమైన మహాశివరాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దంపతులుగా శివలింగానీకి అభిషేకం నిర్వహించారు.అర్చకులు శివకోటి స్వామి సంగమేశ్వర్ వీరేశం భక్తులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

సాక్ష్యం న్యూస్సదాశివపేట: సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణ బైపాస్ రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతిచెందిన ఘటననిన్న అనగా తేదీ 26 2 2025 రోజున సాయంత్రం అందాజా ఏడున్నర గంటలకి నడిమి దొడ్డి సామిల్ నివాసము గాజులరామారం హైదరాబాద్ తన భార్య వేదమని వయసు 49 సంవత్సరాలు ఇద్దరు కలిసి తన బైకుపై జహీరాబాద్ వైపు నుండి హైదరాబాద్ వైపు వెళుతుండగా మార్గమధ్యంలో వెంకటాపూర్ బ్రిడ్జిపై ప్రమాదవశాత్తు వెనుక కూర్చున్న వేదమని చీర కొంగు బైక్ యొక్క వెనుక చక్రంలో చుట్టుకొని పోవడంతో ఆమె ఒక్కసారిగా కిందపడగా తలకు బలమైన గాయం తగిలి అక్కడే చనిపోవడం జరిగినది. ముదిరాజ్ భర్త సామెల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది

మెదక్ చర్చ్ రిటైర్డ్ గురువు రాబిన్ సన్ గారి పార్థివ దేహానికి నివాళులర్పించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే

మెదక్ జిల్లా ప్రతినిధి 27 ఫిబ్రవరి సాక్ష్యం మెదక్ సిఎస్ఐ చర్చ్ రిటైర్డ్ గురువు రాబిన్ సన్ గారు బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం నాయకులు ద్వారా తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మాదేవేందర్ రెడ్డి గారు గురువారం రోజు మెదక్ పట్టణంలోని దయారవీధిలో రాబిన్సన్ గారి నివాసానికి చేరుకొని వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరి వెంట రాష్ట్ర నాయకులు యం.దేవేందర్ రెడ్డి,మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, తాజా మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షురాలు ఏం లావణ్య రెడ్డి,తాజా మాజీ కౌన్సిలర్ లు వంజరి. జయరాజు, ఆర్కే శ్రీనివాస్, చంద్రశేఖర్ గౌడ్, నాయకులు బండ. నరేందర్, కసాపురం.కిరణ్ , ఎం.బి పూర్ మహేష్ తదితరులు ఉన్నారు.

ఎల్లమ్మ బోనాల జాతరలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి

*** నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి**

మెదక్ జిల్లా ప్రతినిధి 27 ఫిబ్రవరి సాక్ష్యం మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డ ఆంజనేయులు గౌడ్, శివంపేట్ మండల్ పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి అన్నగారు ఎల్లమ్మ తల్లి దర్శనం దర్శించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా అన్నగారు, మండల ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే

సాక్ష్యం న్యూస్,శివంపేట. శివంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిటిసునీతలక్ష్మారెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు. వారితోపాటు మెదక్ జిల్లా మాజీ కోషన్స్ సభ్యులు మన్సూర్, మండల బిఆర్ఎస్ నాయకులు, పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క పట్టభద్రుడు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కొల్చారం మండల పరిధిలోని పోతన్‌శెట్టిపల్లి గ్రామ శివారులో గల ఏడుపాయల దేవస్థానంకు...

మెదక్ జిల్లా ప్రతినిధి 27 ఫిబ్రవరి సాక్ష్యం వెళ్ళు మార్గంలో ఫస్ట్ బ్రిడ్జి పై ఎడమవైపు ఫుట్పాత్ పై ఒక గుర్తుతెలియని భగవతి శవము కలదు. అట్టి వ్యక్తి యొక్క వయసు అందాజ 35 నుండి 40 సంవత్సరాలు ఉంటుంది అట్టి వ్యక్తి ఒంటిపై బూడిద రంగు దానిపై డిజైన్తో కూడిన ఫుల్ షర్టు మరియు బ్లూ కలర్ జీన్స్ పాయింట్ మరియు చాక్లెట్ కలర్ డ్రాయర్ కలవు మరియు కుడి చేయి పసుపు పచ్చని మరియు ఎరుపు రంగు గల దారము కలదు. అని ఫిర్యాదురాలకు విస్లావత్ అరుంధతి పోతంశెట్టిపల్లి పంచాయతీ సెక్రెటరీ గారు ఈరోజు తేదీ 8:30 గంటల సమయంలో ఫిర్యాదు ఇవ్వగా నేను ఎస్ఐపి మహమ్మద్ గౌస్ ని ఎఫ్ఐఆర్ నమోదు పరిచి పరిశోధన ప్రారంభించినది. ఇట్టి వ్యక్తి యొక్క ఆచూకీ తెలిసినచో ఎస్ఐపి కొల్చారం phone no.8712657919 మరియు సిఐపి మెదక్ రూరల్ phone no.8712657916 గార్లకు తెలుపగలరు.

కెరియర్ తోట..

కోర్సుల బాట

పరిమళాలను వెదజల్లే రంగురంగుల పూలను చూస్తూ మైమరచే మనస్తత్వం, ఏ తరహా వేడుకలో ఏ పుష్పాలను ఉపయోగించాలన్న సౌందర్య దృష్టి మీకున్నాయా? వీటితో పాటు- ఏయే రకాల పూలకు ఏ మార్కెట్లలో డిమాండ్ ఉంటుందన్న వ్యాపార అవగాహన, ఏ రకమైనవాటిని ఎంత సమయంలోపు వినియోగించాలన్న పరిజ్ఞానం, ఏడాది పాడవునా గిరాకీ ఉండే పూలను నిల్వచేసే శాస్త్రీయ ప్రక్రియలపై అనుభవం... ఇవి పెంచుకుంటే సరి! ఫ్లోరి కల్చర్ రంగంలో తిరుగే ఉండదు. అందుకే అభిరుచి, ఆసక్తితోపాటు తగిన కోర్సులు చేయాలి!

పరిమళాలను వెదజల్లే రంగురంగుల పూలను చూస్తూ మైమరచే మనస్తత్వం, ఏ తరహా వేడుకలో ఏ పుష్పాలను ఉపయోగించాలన్న సౌందర్య దృష్టి మీకున్నాయా? వీటితో పాటు- ఏయే రకాల పూలకు ఏ మార్కెట్లలో డిమాండ్ ఉంటుందన్న వ్యాపార అవగాహన, ఏ రకమైనవాటిని ఎంత సమయంలోపు వినియోగించాలన్న పరిజ్ఞానం, ఏడాది పొడవునా గిరాకీ ఉండే పూలను నిల్వచేసే శాస్త్రీయ ప్రక్రియలపై అనుభవం... ఇవి పెంచుకుంటే సరి! ఫ్లోరి కల్చర్ రంగంలో తిరుగే ఉండదు. అందుకే అభిరుచి, ఆసక్తితోపాటు తగిన కోర్సులు చేయాలి!పూల పెంపకాన్ని ఇంటి బాల్కనీలోనో, పెరటిలోనో సరదాగా, హాబీగా పెంచుకోవడం వేరు. దాన్నో జీవన ఉపాధి పథంగా మలచుకోవడం వేరు. ఆసక్తి ఉన్న వ్యాపకాన్ని ఉపాధి మార్గంగా మార్చుకోవాలనుకున్నప్పుడు దాని కోసం అకడమిక్ కోర్సులు చేయాల్సిందే. మార్కెట్లో డిమాండ్ ఉన్న అలంకరణ అవసరాలకు వినియోగించే పూల సాగుకి కావల సిన విజ్ఞానం, నైపుణ్యం నేర్పే ఫ్లోరి కల్చర్ కోర్సులు చేయాలి.

సాగసే కాదు సంపద

పూల పెంపకంలో సౌందర్య పిపాసే కాదు- సంపద సృష్టికీ అవకాశం వుంది. హార్టి కల్చర్‌లో ఫ్లోరి కల్చర్ అనేది మంచి లాభసాటి ఆదాయమార్గం. విడి పూలు, పూలకుండీల్లో పెంచే పూలమొక్కలు, భారీ భవనాల్లో బారులు తీరేలా పూల మొక్కల అమరిక అవసరాలకు పెద్ద మార్కెట్ ఉంది.

విభిన్న ఉపాధి మార్గం

ఫ్లోరి కల్చర్‌లో గ్రాడ్యుయేషన్ చేసినవారూ.. సాధారణ గ్రాడ్యుయేషన్ చేసి ఫ్లోరి కల్చర్‌లో నియమితకాల కోర్సులు అదనంగా చేసినవారూ.. ఫ్లోరి కల్చరిస్టులుగా, ఫ్లోరల్ డిజైనర్లుగా, ల్యాండ్ స్కేప్ ఆర్కిటెక్ట్స్‌గా, నర్సరీ మేనేజర్లుగా విధులు నిర్వహించవచ్చు. పరిశోధన, ఎగుమతులతోపాటు రిటెయిల్ పరిశ్రమలో కూడా ఉద్యోగాలు చేయవచ్చు.

పరిసరాలపై ప్రభావం

పూలు పరిసరాలను నయనానందకరం చేస్తాయి. ఏ వేడుకకైనా, ఏ సందర్భానికైనా కుసుమాలే ఆహ్లాదాన్ని జోడిస్తాయి. సామాజిక వేడుకలు, పెళ్లిళ్లు, పుట్టిన రోజులు ఇతర వేడుకల్లో పూల పరిమళాలే ఆకర్షణీయతను అందిస్తాయి. చివరికి గంభీరమైన రాజకీయ వేదికలపైనా పూల అలంకరణ ప్రాముఖ్యం ఎంతో!

సాంకేతిక విజ్ఞానం

మొక్కల పెంపకం వెనకున్న విజ్ఞానాన్ని ఫ్లోరి కల్చర్ కోర్సులు నేర్పుతాయి. విత్తనాల నుంచి వాతావరణ అంచనా, శీతోష్ణ స్థితిపై అవగాహన, క్రిమిసంహారక మందుల వాడకం, దిగుబడి తర్వాత గమ్యస్థానాలకు చేర్చే క్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, మంచి ధరల కోసం ప్రచార సరళిని ఈ కోర్సుల్లో విద్యార్థులు శాస్త్రీయ పంథాలో నేర్చుకుంటారు.

ఎగుమతులకు అవకాశం

మనదేశంలో పెరిగిన విభిన్న పూలంటే.. ఎన్నో దేశాల్లో మంచి గిరాకీ. ఫ్లోరి కల్చర్ చేసిన గ్రాడ్యుయేట్లకు అంతర్జాతీయ వర్తక కంపెనీల్లోనూ అవకాశాలు ఉన్నాయి. ఆంత్రప్రెన్యూర్లకూ మంచి వ్యాపార మార్గాలున్నాయి.

డిప్లొమా.. యూజీ.. పీజీ..

ఏపీలో డాక్టర్ వైఎస్ఆర్, తెలంగాణలో శ్రీ కొండా లక్ష్మణ్ హార్టికల్చర్ విశ్వవిద్యాలయాల ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు.. డిప్లొమా, యూజీ, పీజీ, పీహెచ్‌డీ కోర్సులు అందిస్తున్నాయి. పదో తరగతితో డిప్లొమాలో చేరవచ్చు. యూజీ కోర్సులకు ఇంటర్ బైపీసీ విద్యార్థత. పరీక్షతో ప్రవేశాలుంటాయి.

ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్‌లో స్వల్పకాల ఫ్లోరి కల్చర్ కోర్సు ఉంది

తమిళనాడు అగ్రికల్చర్ యూనివర్సిటీ ఎమ్మెస్సీ హార్టికల్చర్ కోర్సును అందిస్తోంది. పూల సాగు, మొక్కల పెంపకంపై రెండేళ్ల కోర్సులో సెమిస్టర్ వారీగా ఫ్లోరి కల్చర్ రంగ విజ్ఞానం అందిస్తారు. ఆనంద్ అగ్రికల్చర్ యూనివర్సిటీ కూడా ఆర్నమెంటల్ హార్టికల్చర్, కమర్షియల్ ఫ్లోరి కల్చర్, ల్యాండ్ స్కేప్ ఆర్కిటెక్చర్, బ్రీడింగ్, సీడ్ ప్రొడక్షన్‌లో వేర్వేరుగా కోర్సులు నిర్వహిస్తోంది.ఇంకా దేశంలోని వివిధ అగ్రికల్చర్ యూనివర్సిటీల్లో హార్టికల్చర్‌లో భాగంగా ఫ్లోరి కల్చర్ కోర్సులు ఉన్నాయి. ఇవి కాక వివిధ ప్రైవేటు సంస్థలు సర్టిఫికెట్, డిప్లొమా, ఆన్‌లైన్ కోర్సులను అందిస్తున్నాయి.

కృత్రిమ మేధకూ మతిమరుపు



మనుషుల్లో ఆలోచించటం, కార్యకారణాలను గుర్తించటం, జ్ఞాపకశక్తి, ఊహించటం, పదాలు నేర్చుకోవటం వంటి విషయ గ్రహణ సామర్థ్యాలు క్షీణించటం చూస్తూనే ఉంటాం. తప్పులనూ చేస్తుంటాం. ఇది మనకే పరిమితమనుకుంటే తప్పులో కాలేసినట్టే. మహా మేధగా భావిస్తున్న కృత్రిమ మేధ (ఏఐ) సైతం విషయగ్రహణ క్షీణతకు గురవుతుంది! ఆశ్చర్యంగా అనిపించినా ఇదే నిజమేనని తాజా అధ్యయనం పేర్కొంటోంది. ముఖ్యంగా జబ్బుల నిర్ధరణలో పొరపడే అవకాశముండటం సందేహాలను రేకెత్తిస్తోంది.

'కృత్రిమ మేధ వెల్లువతో ఆఫీసు ఉద్యోగాలు మాయమవుతాయి.'

'అంత సీనేమీ లేదు, దీనికీ కొన్ని పరిమితులు లేకపోలేదు.'

- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మీద ఇలాంటి వాదోపవాదాలు చాలాకాలంగా నడుస్తూనే ఉన్నాయి. ఈ భయాలను, ఆందోళనలను తగ్గించే.. అలాగే మరింత పెంచే కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. వయసు మీద పడుతున్నకొద్దీ మనుషుల్లో మాదిరిగానే ప్రముఖ ఏఐ మోడళ్లు, చాట్‌బాట్స్‌లోనూ విషయగ్రహణ సామర్థ్యం క్షీణిస్తున్న లక్షణాలు కనిపిస్తున్నట్టు బ్రిటిష్ మెడికల్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనంలో వెల్లడైంది మరి. ఇదేమీ అల్లాటప్పాగా తేల్చిన విషయం కాదు. జబ్బుల నిర్ధరణలో ఇప్పుడు వాడుకుంటున్న లార్జ్ లాంగ్వేజ్ మోడళ్లు, చాట్‌బాట్స్‌ను మాంట్రియల్ కాగ్నిటివ్ అసెస్‌మెంట్స్ (మోకా) పరీక్షతో పరిశీలించి మరీ గుర్తించిన సంగతి. ఇందులో చాట్‌జీపీటీ 4, చాట్‌జీపీటీ 4ఓ, క్లాడ్ 3.5, జెమినీ 1, జెమినీ 1.5 వంటి ప్రముఖ చాట్‌బాట్స్ పని తీరును విశ్లేషించటం గమనార్హం.

ఒకింత ఆందోళన

ఇప్పటికే వైద్యరంగంలో ఏఐ టూల్స్‌ను విరివిగా వాడుకుంటున్నారు. ఇవి రోగుల రికార్డులను క్రోడీకరించటం, వారికి అనుగుణమైన చికిత్స ప్రణాళికలను రూపొందించటం.. సీటీ స్కాన్లు, ఎక్స్‌రేలు, ఎంఆర్ఐల వంటి పరీక్షలను విశ్లేషించటం వంటివి చేస్తున్నాయి. ప్రయోగ పరీక్షల్లో, మందుల రూపకల్పనలో కచ్చితత్వాన్ని పెంచటానికి, ఖర్చును తగ్గించటానికీ ఇవి ఉపయోగపడుతున్నాయి. క్యాన్సర్ వంటి తీవ్ర జబ్బుల చికిత్సల్లోనూ దన్నుగా నిలుస్తున్నాయి. ఏఐ సాయంతో పరీక్షలను విశ్లేషించటం ద్వారా తొలిదశలోనే జబ్బులను పట్టుకోవచ్చు, నిర్ధరించొచ్చు. అంతేకాదు, జబ్బు ముదురుతున్న తీరును అర్థం చేసుకోవటానికి, అవసరమైతే చికిత్సలను మార్చటానికీ ఏఐ టూల్స్ ఉపయోగపడతాయి. ఈ నేపథ్యంలో తాజా అధ్యయనం కొంత ఆందోళన రేకెత్తిస్తోంది.

ఏంటీ మోకా పరీక్ష?

వృద్ధుల్లో డిమెన్షియా తొలిదశ లక్షణాలను మోకా పరీక్షతో అంచనా వేస్తుంటారు. దీన్ని పరిశోధకులు డిజిటల్ నమూనాలోకి మార్చటమే కాకుండా, దీంతో కృత్రిమ మేధనూ పరీక్షించారు. జాగరూకత, జ్ఞాపకశక్తి, కార్య నిర్వహణ సామర్థ్యాల వంటి వాటిని నిశితంగా విశ్లేషించారు. ఒక్క చాట్‌జీపీటీ 4ఓ తప్ప మిగతా అన్ని లార్జ్ లాంగ్వేజ్ మోడళ్లలోనూ ఒక మాదిరిగా విషయగ్రహణ సామర్థ్యం క్షీణించినట్టు, వీటిల్లో డిమెన్షియా తొలిదశ లక్షణాలు కనిపించినట్టు తేలటం గమనార్హం. మనుషుల్లో మాదిరిగానే వీటిల్లోనూ వయసు మీద పడటమే ఇందుకు కారణమవుతుండటం విచిత్రం. వయసు మీరిన రోగుల మాదిరిగా పాత చాట్‌బాట్స్ కూడా మోకా పరీక్షలో వెనకపడుతున్నట్టు తేలింది! ప్రముఖ చాట్‌బాట్స్‌లో విషయ గ్రహణ క్షీణత స్పష్టంగా కనిపిస్తుండటం, ఇది జబ్బుల నిర్ధరణలో విశ్వసనీయత మీద ప్రభావం చూపే అవకాశముండటమే ఇప్పుడు ఆలోచింప జేస్తోంది. ఇది రోగుల నమ్మకాన్నీ దెబ్బతీసే ప్రమాదముంది. కృత్రిమ మేధ త్వరలో డాక్టర్ల స్థానాన్ని ఆక్రమిస్తుందనే భావనలనూ ఇది సవాల్ చేస్తోంది.

పరిమితులు సుస్పష్టం

ఏఐ విషయ గ్రహణ పరిమితులను ఈ అధ్యయనం స్పష్టంగా చూపుతోంది. ఇప్పటికే దీన్ని వైద్య సాధనాలుగా ఉపయోగించుకుంటున్న నేపథ్యంలో దీని విశ్వసనీయత ప్రశ్నార్థకంగా మారే అవకాశమూ కనిపిస్తోంది. నిజానికి ఏఐ మోడళ్ల సామర్థ్యం మీద అనుమానాలు రేకెత్తటం ఇదే మొదటిసారి కాదు. ప్రపంచవ్యాప్తంగా ఆసుపత్రుల్లో రోగుల వివరాలను నమోదు చేయటానికి వాడుతున్న ఓపెన్ఏఐకి చెందిన ట్రాన్స్‌క్రిప్షన్ టూల్ 'భ్రమలు, భ్రాంతులకు' లోనవుతున్నట్టు గత సంవత్సరం అక్టోబరులో చేపట్టిన అధ్యయనంలో బయటపడింది. రోగులు చెప్పని సంగతులనూ ఇది పేర్కొనటం సందేహాలకు తావిచ్చింది. యూనివర్సిటీ ఆఫ్ సౌత్ కరోలినా పరిశోధకులూ అప్పట్లోనే ఏఐ విషయగ్రహణ సామర్థ్యాలను పరీక్షించారు. ఐక్యూ పరీక్షలు, దృశ్య సమస్యల ద్వారా ఏఐ మోడళ్లను విశ్లేషించారు. ఓపెన్ సోర్స్, క్లోజ్డ్ సోర్స్ ఏఐ మోడళ్లు రెండూ ఆలోచన, తార్కిక, కార్య నిర్వహణ సామర్థ్యాల విషయంలో ఇబ్బందులు పడినట్టు గుర్తించారు. అటూ ఇటూ.. రెండు కోణాలూ..

అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన వైద్యం వంటి రంగాల్లో ఏఐని వాడుకుంటున్నప్పుడు తప్పులు అతి తక్కువగా జరిగేలా చూసుకోవటం చాలా ముఖ్యం. ఇది తప్పులు చేస్తే రోగులకు ఏఐ మీద నమ్మకం సడలుతుంది. ఇప్పటికే దీని ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. వైద్యరంగంలో ఏఐని బాధ్యతాయుతంగా వాడే విషయంలో చాలామంది రోగులకు, వారి కుటుంబ సభ్యులకు నమ్మకం లేనట్టు ఇటీవల జామా పత్రికలో ప్రచురితమైన అధ్యయనం పేర్కొంటుండటమే దీనికి నిదర్శనం. ఆరోగ్యానికి సంబంధించిన తమ సమాచారం భద్రంగా ఉంటుందో లేదోననే అనుమానం బలంగా వ్యక్తమైంది. అలాగని అంతా ప్రతికూలమే అనుకోవటానికి లేదు. ఏఐ పట్ల సానుకూల కోణమూ లేకపోలేదు. మనుషుల స్థాయిలో ఏఐకి విషయగ్రహణ సామర్థ్యాలను కట్టబెట్టటానికి సంస్థలు నిశితంగా దృష్టి సారిస్తున్నాయి. ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ (ఏజీఐ)తో ఏఐ మోడళ్లను ఇంకాస్త పరిపుష్టం చేస్తున్నాయి. తార్కిక ధోరణులతో అంచెలంచెలుగా ఆలోచించాలంటూ ఏఐ మోడళ్లకు ప్రాంప్ట్‌ను అందించగా అవి గణనీయంగా మంచి నైపుణ్యాన్ని, పురోగతిని ప్రదర్శించినట్టు యూఎస్‌సీ పరిశోధకులు గుర్తించారు కూడా. హింట్స్‌తో మోడళ్లకు మార్గనిర్దేశం చేసినప్పుడు వాటి నైపుణ్యం నూటికి నూరు శాతం మెరుగవటం విశేషం. మనసుంటే మార్గముంటుందని ఇవి సూచిస్తున్నాయి. ఏఐ మోడళ్లకు 'వయోభారం' పడకుండా, ఎప్పటికప్పుడు వినూత్నంగా రూపొందిస్తే నమ్మకం, విశ్వసనీయత సడలకుండా కాపాడుకోవటం అసాధ్యమేమీ కాదు.

వృద్ధి చోదకాలతో వికసిత భారత్

'దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్' అన్న ప్రసిద్ధ తెలుగు కవి గురజాడ అప్పారావు సూక్తిని స్ఫూర్తిగా తీసుకుని ఇటీవల కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. దేశంలోని అన్ని ప్రాంతాలూ అన్నివిధాలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ కేటాయింపులు చేశారు. వ్యవసాయం, సూక్ష్మ-చిన్న-మధ్యతరహా పరిశ్రమలు, పెట్టుబడులు, ఎగుమతులను ప్రధాన వృద్ధి చోదకాలుగా పేర్కొంటూ మౌలిక వసతులు, మానవ వనరులు, ఆర్థిక వృద్ధి, ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇచ్చారు. ఆ మేరకు కీలక రంగాల్లో స్వల్ప, దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించుకున్న తాజా కేంద్ర బడ్జెట్‌పై పోటీ పరీక్షార్థులకు స్థూల అవగాహన ఉండాలి. సంఖ్యల్లో బడ్జెట్ స్వరూపం, ప్రధాన పథకాలకు చేసిన కేటాయింపులు, ప్రకటించిన కొత్త పథకాలు, ప్రాధాన్య అంశాలకు సంబంధించిన వృద్ధి వ్యూహాల గురించి వివరంగా తెలుసుకోవాలి.

కేంద్ర బడ్జెట్ - 2025-26

కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌ను 2025, ఫిబ్రవరి 1న పార్లమెంటులో ప్రవేశపెట్టారు. 'వికసిత్ భారత్' ఆకాంక్షలకు అనుగుణంగా పేదరిక నిర్మూలన, అందరికీ నాణ్యమైన విద్య, వైద్యం, నైపుణ్యం కల్పించి అర్థవంతమైన ఉపాధి సృష్టి, ఆర్థిక కార్యకలాపాల్లో మహిళల భాగస్వామ్యం పెంపు లాంటి లక్ష్యాలను ఈ బడ్జెట్ ప్రధానాంశాలుగా పేర్కొన్నారు. పేదలు, యువత, రైతులు, మహిళలకు సాధికారత కల్పించే విధంగా పది లక్ష్యాలను నిర్దేశించుకుని బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు.

1) వ్యవసాయం: వ్యవసాయం, రైతు సంక్షేమానికి బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇచ్చారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు రూ.1.45 లక్షల కోట్లు కేటాయించారు. పలు కొత్త పథకాలను ప్రవేశపెట్టారు.

ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజన-జిల్లాల అభివృద్ధి కార్యక్రమం: ఇది రాష్ట్రాల భాగస్వామ్యంతో సాగే కార్యక్రమం. తక్కువ ఉత్పాదకత, పంటల సాంద్రత ఒకే తరహాలో ఉండే 100 జిల్లాలకు వర్తించే విధంగా, 1.7 కోట్ల మంది రైతుల ప్రయోజనం కోసం రూపొందించారు.

పీఎం మత్స్యసంపద్ యోజన: మత్స్య పరిశోధన కోసం అండమాన్ నికోబార్, లక్షద్వీప్ ద్వీపాల్లో భారత ప్రత్యేక ఆర్థికమండలి ఏర్పాటు. దీనికోసం పీఎం మత్స్యసంపద్ యోజన నిధులు 64.33% పెంచారు.

కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి పెంపు: కిసాన్ క్రెడిట్ కార్డ్ రుణ పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచారు. దీనివల్ల 7.7 కోట్ల మంది రైతులు, మత్స్యకారులు, పాడి రైతులకు ప్రయోజనం కలుగుతుంది.

పత్తి ఉత్పాదకత కోసం మిషన్: పత్తి సాగు, ఉత్పత్తిలో గణనీయమైన మెరుగుదలకు, పొడవు రకం పత్తి రకాలను ప్రోత్సహించేందుకు ఐదేళ్ల మిషన్‌ను ప్రకటించారు.

2) ఎంఎస్ఎంఈలు: పారిశ్రామిక రంగంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు) ప్రధానపాత్ర పోషిస్తున్నాయి. కోటి వరకు చిన్నసంస్థలు నమోదైన ఈ రంగం 7.5 కోట్ల మందికి ఉపాధి కల్పిస్తోంది. మొత్తం తయారీరంగ ఉత్పత్తిలో 36%, పారిశ్రామిక ఎగుమతుల్లో 45% ఎంఎస్ఎంఈ ఉత్పత్తులే ఉన్నాయి. ఈ రంగం ప్రాధాన్యాన్ని గుర్తించి ప్రస్తుత బడ్జెట్‌లో ప్రత్యేకంగా క్రెడిట్ గ్యారంటీ ఫండ్ ఏర్పాటు చేస్తున్నారు. కొత్త ఎంఎస్ఎంఈలకు రెట్టింపు ఆర్థిక మద్దతు ఇస్తారు.

3) పెట్టుబడులు: మానవ వనరుల్లో పెట్టుబడి: మహిళా- శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖకు తాజా బడ్జెట్‌లో కేటాయింపు పెంచారు. 2025-26 సంవత్సరానికి రూ.26,889.69 కోట్లు కేటాయించారు. ఇందులో సాక్ష్యం అంగన్వాడీ పోషణ్ 2.0 కింద అత్యధికంగా రూ.21,960 కోట్లు ఖర్చు చేస్తారు. దీనిద్వారా 8 కోట్ల పిల్లలకు పౌష్టికాహారం అందుతుంది. కోటి మంది గర్భిణులు, బాలింతలకు, 20 లక్షల కిశోర్‌ప్రాయ బాలికలకు (అకాంక్షిత జిల్లాలు, ఈశాన్య రాష్ట్రాలు) ఈ పథకం ప్రయోజనం అందుతుంది.

అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఏర్పాటు: రాబోయే ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో 50 వేల అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఏర్పాటవుతాయి.

భారతీయ భాషా పుస్తక్ పథకం: పాఠశాలలు, ఉన్నత విద్య కోసం డిజిటల్ రూపంలో భారతీయ భాషా పుస్తకాలను అందించనున్నారు.

కృత్రిమ మేధ (ఏఐ) కేంద్రాలు ఏర్పాటు: వ్యవసాయ, ఆరోగ్య, సుస్థిరాభివృద్ధి కోసం కృత్రిమమేధ (ఏఐ) కేంద్రాల ఏర్పాటుకు బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించారు.

డే కేర్ క్యాన్సర్ కేంద్రాలు: రాబోయే మూడేళ్లలో అన్ని జిల్లా ఆసుపత్రుల్లో డే కేర్ క్యాన్సర్ కేంద్రాలు ఏర్పాటవుతాయి. 2025-26లో 200 కేంద్రాలను ఏర్పాటు చేస్తారు.

రాష్ట్రాల్లో మౌలిక సదుపాయాలకు మద్దతు: రాష్ట్రాలకు మూలధన వ్యయం, సంస్కరణల ప్రోత్సాహం కోసం 50 సంవత్సరాల కాలపరిమితితో వడ్డీ లేని రుణాల కోసం రూ.1.5 లక్షల కోట్ల వ్యయం ప్రతిపాదించారు. 2019లో ప్రారంభించిన జల్‌జీవన్ మిషన్ కార్యక్రమాలను 2028 వరకు పొడిగించారు.

అర్బన్ ఛాలెంజ్ ఫండ్: నగరాల సృజనాత్మక పునరాభివృద్ధికి రూ.లక్ష కోట్ల అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ప్రకటించారు. ఇందుకోసం 2025-26 బడ్జెట్‌లో రూ.10,000 కోట్ల కేటాయించారు.

వికసిత్ భారత్ కోసం న్యూక్లియర్ ఎనర్జీ మిషన్: చిన్న మాడ్యులర్ రియాక్టర్‌ల పరిశోధన, అభివృద్ధి కోసం రూ.20,000 కోట్లతో అణుశక్తి మిషన్‌ను ఏర్పాటు చేస్తారు.

సముద్ర అభివృద్ధి నిధి: రూ.25,000 కోట్ల మూలధనంతో ఈ నిధిని ఏర్పాటు చేస్తారు.

ఉడాన్: పదేళ్లలో నాలగు కోట్ల ప్రయాణికులు దేశీయ విమాన ప్రయాణం చేసేలా కృషి చేస్తారు.

స్వామిహ్-2 నిధి: ఆగిపోయిన గృహనిర్మాణ ప్రాజెక్టుల్లో లక్ష ఇళ్లు పూర్తి చేసేందుకు రూ.15,000 కోట్ల నిధి ఏర్పాటు చేస్తారు.

దీన్ని 2019, నవంబరులో కేంద్రం దేశవ్యాప్తంగా నిలిచిపోయిన గృహనిర్మాణ ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు 'స్పెషల్ విండో ఫర్ ఎఫర్డబుల్ అండ్ మిడ్ ఇన్‌కమ్ హౌసింగ్ (స్వామిహ్) నిధి పేరుతో వినియోగిస్తారు.

ఆవిష్కరణల్లో పెట్టుబడులు: పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణల కోసం రూ.20,000 కోట్ల కేటాయింపులు ప్రతిపాదించారు. ఐఐటీ, ఐఐఎస్సీల్లో సాంకేతిక పరిశోధన కోసం 10 వేల పీఎం రిసెర్చ్ ఫెలోషిప్‌లు ప్రారభిస్తారు. పరిశోధనల రంగంలో మౌలిక సదుపాయాలు, డేటా అభివృద్ధి కోసం 'నేషనల్ జియోస్పియర్ మిషన్' ఏర్పాటును ప్రస్తావించారు. విద్యాసంస్థలు, మ్యూజియంలు, గ్రంథాలయాలు, ప్రైవేట్ కలెక్షన్లలో కలిపి 'వారసత్వ జ్ఞాన భారతమ్ మిషన్' ఏర్పాటు చేస్తారు.

4) ఎగుమతులు: వాణిజ్యం, ఎంఎస్ఎంఈలు, ఆర్థిక మంత్రిత్వశాఖలు సంయుక్తంగా నడిపించే రంగాల వారీ, మంత్రిత్వ లక్ష్యాలతో కూడిన 'ఎగుమతి ప్రోత్సాహక మిషన్' ఏర్పాటు జరుగుతుంది.

అంతర్జాతీయ వాణిజ్యం పురోగతికి, వాణిజ్య డాక్యుమెంటేషన్, ఫైనాన్సింగ్ పరిష్కారాలకు ఏకీకృత వేదికగా 'భారత్ ట్రేడ్ నెట్' ఏర్పాటు.

అభివృద్ధి చెందుతున్న టైర్-2 నగరాల్లో 'గ్లోబల్ సామర్థ్య కేంద్రాలు' (జీసీసీ) ఏర్పాటును ప్రోత్సహించేలా రాష్ట్రాలకు మార్గదర్శకంగా ఒక జాతీయ ముసాయిదా రూపొందిస్తారు.

బడ్జెట్ అంచనాలు

మొత్తం బడ్జెట్ వ్యయం-రూ.50.65 లక్షల కోట్లు
రెవెన్యూ వసూళ్లు - రూ.34,20,409 కోట్లు
మూలధన వసూళ్లు - రూ.16,44,936 కోట్లు
రెవెన్యూ ఖాతా - రూ.39,44,936 కోట్లు
మూలధన ఖాతా - రూ.11,21,090 కోట్లు
రెవెన్యూ లోటు - 1.5%
వాస్తవ రెవెన్యూ లోటు - 0.3%
ద్రవ్య లోటు - 4.4% దీ ప్రాథమిక లోటు - 0.8%.
నాలుగు వృద్ధి చోదకాలు
1) వ్యవసాయం 2) ఎంఎస్ఎంఈలు 3) పెట్టుబడులు 4) ఎగుమతులు.
దేశ ఆర్థిక ప్రగతికి వీటిని ప్రధాన వృద్ధి చోదకాలు (గ్రోత్ ఇంజిన్‌లు)గా నిర్ణయించి బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇచ్చారు.

వాళ్ల ప్రేమాభిమానాలు నిజమైనవేనా..?

నమ్మకమే అనుబంధాల్ని శాశ్వతం చేస్తుందంటారు. అయితే ఈ నమ్మకంతోనే ఎదుటివారిని మోసం చేస్తుంటారు కొందరు. స్నేహితుల్లోనే కాదు.. బంధువులు, అత్యంత సన్నిహితుల్లోనూ ఇలాంటి వారుంటారు. మన ముందు ప్రేమగా ఉంటూనే.. వెనకాల మన పతనాన్ని కోరుకుంటారు. మనం సంతోషంగా ఉండడం చూడలేక.. పరోక్షంగా ఆ ఆనందాన్ని హరించాలని చూస్తుంటారు. ఇలాంటి వారితో ఎప్పటికైనా ప్రమాదమే అంటున్నారు నిపుణులు. మంచి వారిగా నటిస్తూనే.. మనసును గాయం చేసే అలాంటి మోసపూరితమైన అనుబంధాల్ని ఎలా గుర్తించాలి? వారితో ఎలా మెలగాలి? తెలుసుకోవాలంటే ఇది చదివేయండి!

మీతో ఇలా ప్రవర్తిస్తున్నారా?

వ్యక్తుల ప్రవర్తన/నడవడికను బట్టి వారు మీపై చూపే ప్రేమ, అభిమానం అసలైనవా? నకిలీవా? అనేది గుర్తించచ్చంటున్నారు నిపుణులు.ముందొకలా, వెనకాల మరోలా ప్రవర్తించే వాళ్ల ఆలోచనలు, స్వభావం, చేతలు స్థిరంగా ఉండవు.. పరిస్థితుల్ని బట్టి వాటిని తమకు అనువుగా మార్చుకుంటుంటారు. ఈ క్రమంలో ఎదుటివారు బాధపడతారేమోనన్న ఆలోచన, కనీస జ్ఞానం కూడా వారికి ఉండదు.ఇలాంటి వారు తమ బంధువుల్లో డబ్బు/పలుకుబడి ఉన్న వాళ్లతో అణిగిమణిగి ఉన్నట్లు.. వాళ్ల నిర్ణయాలే సరైనవన్నట్లు ప్రవర్తిస్తుంటారు. అదే ఇతర బంధువుల దగ్గరికి వచ్చేసరికి ఇందుకు భిన్నంగా ప్రవర్తిస్తుంటారు.. తమ ఆలోచనలే సరైనవన్నట్లు గొప్పలు చెప్పుకుంటుంటారు. నకిలీ వ్యక్తుల నవ్వు కూడా నకిలీగానే ఉంటుంది. మీకు మంచి జరిగినా.. మీ పిల్లలకు ఉన్నతోద్యోగాలొచ్చినా.. వాళ్లు ఓర్చుకోలేరు. మీ ముందు నకిలీ సంతోషాన్ని వ్యక్తపరిచినా.. వెనకాల ఈర్ష్య పడుతుంటారు. ఈ క్రమంలో మీపై లేనిపోనివి కల్పించి మీ బంధువులందరికీ మీ గురించి నెగెటివ్‌గా ప్రచారం చేయడానికి వెనకాడరు. ఎప్పుడూ ఎదుటివారిలో ఏ లోపాలు/తప్పులు కనిపిస్తాయా? వాటి గురించి బంధువులందరికీ చెబుదామా? అన్న ఆలోచనల్లోనే నిమగ్నమవుతుంటారు. ఈ క్రమంలో చిన్న క్లూ దొరికినా.. వాటిని పెద్దవి చేయడానికి ఆరా తీస్తుంటారు. ఇలా అనవసరమైన విషయాల్ని భూతద్దంలో పెట్టి చూస్తూ నలుగురిలో మిమ్మల్ని నవ్వులపాలు చేయాలనుకుంటారు.. అది కూడా వారిపై సందేహం రాకుండానే..!మీపై నకిలీ ప్రేమను, అభిమానాన్ని చూపే బంధువుల కంటికి మీరు ఎంత అందంగా కనిపించినా.. దాన్ని వాళ్లు అంగీకరించరు. ఈ క్రమంలో మీ చర్మ ఛాయ, శరీరాకృతి.. గురించి ద్వంద్వార్థాలు తీస్తూ.. విమర్శిస్తుంటారు.ప్రతి విషయంలోనూ గొప్పలు చెప్పుకొనే తత్వాన్ని ఇలాంటి వ్యక్తులు/బంధువుల్లో గమనించచ్చు. ఎదుటివారి భావాలు ఎలా ఉన్నా తమ మాటలు, చేతలతో వాటిని తక్కువ చేసి చూస్తుంటారు. ఇలా ఒక రకమైన అభద్రతా భావాన్ని వారిలో గుర్తించచ్చు.కష్టాల్లో ఉన్నప్పుడు తమ సహాయం అడుగుతారేమోనని దూరంగా ఉంటారు.. అదే వాళ్లకు కష్టాలు/సమస్యలొస్తే ఎదుటివారి సహాయం అడగడానికి వెనకాడరు. అంతేకానీ.. వాళ్లకు అప్పుడు సహాయం చేయలేకపోయామే, ఇప్పుడు వాళ్ల సహాయం కోరితే ఏమనుకుంటారోనన్న కనీస ఆలోచన కూడా వారికి ఉండదు. ఎంతమంది బంధువుల మధ్య ఉన్నా.. ఎవరి గురించి చర్చ జరుగుతున్నా.. ప్రతిసారీ తమ గురించే, తమ జీవితంలో జరిగిన విషయాల గురించే చర్చించడానికి ఆసక్తి చూపుతుంటారు. ఇలా అందరూ తమ గురించే మాట్లాడుకోవాలన్న ఆతృత వారిలో కనిపిస్తుంటుంది. తమ పొరపాటును అంగీకరించే స్థితిలో వారుండరు. మంచి చెప్పినా వారి తలకెక్కదు. తమ నిర్ణయమే సరైందన్నట్లుగా ఒక రకమైన ఆధిపత్య ధోరణిని వారిలో చూడచ్చు.

దూరం పెట్టాల్సిందే!

అయితే ఇలా పైకి మంచిగా ఉంటూనే.. వెనకాల గోతులు తవ్వే నకిలీ వ్యక్తులు/బంధువులతో జాగ్రత్తగా మెలగాలంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో కొన్ని విషయాలు దృష్టిలో పెట్టుకోవాలంటున్నారు.ఇలాంటి వారి ప్రవర్తన గురించి ఆలోచిస్తూ మనసు పాడు చేసుకుంటుంటారు కొందరు. కానీ వాళ్లను పట్టించుకోకుండా, ప్రతి విషయంలో వారిని సాధ్యమైనంత దూరం పెట్టడం మంచిదంటున్నారు నిపుణులు. అప్పుడే వాళ్లకు మీరిచ్చే విలువేంటో అర్థం చేసుకొని మీ జీవితంలో కలగజేసుకోకుండా ఉంటారని చెబుతున్నారు. మీ వ్యక్తిగత, కెరీర్‌కు సంబంధించిన ఎలాంటి విషయాల్లోనూ వారి అభిప్రాయాలు, సలహాలు తీసుకోకూడదు. ఒకవేళ కలగజేసుకొని వాళ్లు తమ అభిప్రాయాన్ని/ఆలోచనల్ని చెప్పినా.. వినీ వినన్నట్లుగా ఊరుకోవడం మంచిది. ఇలాంటి వ్యక్తులు/బంధువులు ఏ విషయంలోనైనా మిమ్మల్ని నమ్మించి మోసం చేయడానికి వెనకాడరు. కాబట్టి ఇలా జరగకుండా ఉండాలంటే.. ఎదుటివారి ప్రవర్తన సందేహంగా అనిపించిన వెంటనే వాళ్ల నుంచి పూర్తిగా దూరం జరగడం ఉత్తమం. ఇలాంటి బంధువులు భార్యాభర్తలు, అత్తకోడళ్ల మధ్యా నిప్పు రాజేయాలనుకుంటారు. కాబట్టి వాళ్ల మాటలు నమ్మి మీరు గొడవ పడడం కాకుండా.. ఏవైనా సమస్యలొస్తే ముందు నిజానిజాలేంటో తెలుసుకోండి.. ఆపై కలిసి కూర్చొని మాట్లాడుకుంటే బంధాలు దూరమవవు. సమస్యలూ త్వరగా పరిష్కారమవుతాయి. ఇలాంటి వారితో ఒంటరిగా ఉన్నా.. వాళ్ల విషపూరితమైన ఆలోచనలతో ఎదుటివారి మనసులు మార్చడానికి వెనకాడరు. కాబట్టి అలాంటి వ్యక్తులతో ఒంటరిగా గడపకపోవడం మంచిది. మీకు సంబంధించిన విషయాల గురించి వారు ప్రతికూలంగా స్పందించినా పట్టించుకోవాల్సిన అవసరం లేదు. మీకు నమ్మకంగా అనిపించే వ్యక్తుల సలహాలు తీసుకొని మీకు నచ్చినట్లుగా ముందుకెళ్లడం శ్రేయస్కరం!

రెండోసారి ప్రేమలో పడితే..!

వ్యక్తిగత కారణాలు, చిన్న చిన్న మనస్పర్థలే ప్రస్తుతం చాలామంది ప్రేమికుల మధ్య చిచ్చుపెడుతున్నాయి. వారి అనుబంధాన్ని బ్రేకప్ దాకా లాగుతున్నాయి. దీంతో 'వన్‌సైడ్ లవ్' శాశ్వతం కాదు కాబట్టి.. ఇష్టం లేకపోయినా కొంతమంది తమ భాగస్వామితో విడిపోతుంటారు.వ్యక్తిగత కారణాలు, చిన్న చిన్న మనస్పర్థలే ప్రస్తుతం చాలామంది ప్రేమికుల మధ్య చిచ్చుపెడుతున్నాయి. వారి అనుబంధాన్ని బ్రేకప్ దాకా లాగుతున్నాయి. దీంతో 'వన్‌సైడ్ లవ్' శాశ్వతం కాదు కాబట్టి.. ఇష్టం లేకపోయినా కొంతమంది తమ భాగస్వామితో విడిపోతుంటారు. ఇలాంటి వారు మరోసారి ప్రేమలో పడడమంటే అది చాలా అరుదనే చెప్పాలి. మొదటి ప్రేమబంధం తమ జీవితంలో మిగిల్చిన చేదు జ్ఞాపకాలే దీనికి ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. అయితే మరి నిజంగానే రెండోసారి ప్రేమ పలకరిస్తే.. దాన్ని స్వీకరించాలా? వద్దా? అంటే.. ఆ ప్రేమలో నిజాయతీ ఉంటే దాన్ని స్వీకరించడంలో తప్పు లేదంటున్నారు రిలేషన్‌షిప్ నిపుణులు. అయితే ఈ క్రమంలో మొదటిసారి జరిగిన తప్పు మరోసారి పునరావృతం కాకుండా ఉండాలంటే ముఖ్యంగా అమ్మాయిలు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు.ఒకసారి ప్రేమలో విఫలమయ్యామంటే ఇక ఆ బంధంపై నమ్మకం పూర్తిగా కోల్పోతాం. దీనికి మొదటి అనుబంధంలో ఎదురైన చేదు జ్ఞాపకాలు, ఇతర అంశాలు కారణాలు కావచ్చు. అయితే బ్రేకప్ అయినంత మాత్రాన మన జీవితం ఇక్కడే ఆగిపోదు. కాబట్టి ఆ బాధ నుంచి క్రమంగా బయటపడుతూ కొత్త జీవితాన్ని ప్రారంభించాలంటున్నారు రిలేషన్‌షిప్ నిపుణులు. అంతేకాదు.. ఇలా ఓసారి దెబ్బతిన్న వారు మరోసారి ప్రేమంటేనే విసుగెత్తుతుంటారు. అవతలి వారు తమని నిజాయతీగా ప్రేమిస్తున్నప్పటికీ.. ఇది కూడా బ్రేకప్ అవుతుందేమోనని భయపడుతుంటారు. అయితే ఇలాంటి నిజమైన ప్రేమను అంగీకరించడంలో తప్పు లేదని, ఈ క్రమంలో కొన్ని అంశాల్ని దృష్టిలో ఉంచుకొని ముందుకు సాగితే ఈ ప్రేమబంధాన్ని శాశ్వతం చేసుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

ఆ సంతోషాన్ని ఆస్వాదించండి!

మొదటిసారి విఫలమైన ప్రేమ నుంచి పాఠాలు నేర్చుకొని.. రెండోసారి దాన్ని అంగీకరించే క్రమంలో మనసులో కొన్ని భయాలుండడం సహజమే! అలాగని ఎప్పుడూ వాటినే తలచుకుంటూ కూర్చుంటే ముందుకు సాగలేం! ఈ క్రమంలో కొంతమంది మొదటిసారి ఎదురైన చేదు జ్ఞాపకాల్ని గుర్తు చేసుకుంటూ.. ఇప్పుడున్న సంతోషాన్ని కోల్పోతుంటారు. కానీ దీనివల్ల మానసిక ఒత్తిడి తప్ప మరే ప్రయోజనం ఉండదు. అందుకే మీ ప్రేమను కోరుతూ మీ వద్దకొచ్చే వ్యక్తి తన మనసులో మీపై ఎంత ప్రేముందో వ్యక్తపరచనివ్వండి. ఈ క్రమంలో మీకు అంతగా సందేహం అనిపిస్తే.. 'అసలు నేను మీకు ఎందుకు నచ్చాను? నన్నే ఎందుకు ప్రేమించాలనుకున్నారు?' అని నిర్మొహమాటంగా అడగచ్చు. అలాగే ఇదే సంభాషణలో భాగంగా వారి అభిరుచులు, ఇష్టాయిష్టాలు వంటివి తెలుసుకోవడంతో పాటు మీ అభిరుచులు, ప్రాధాన్యతల గురించి కూడా వారికి వివరించండి. తద్వారా ఇద్దరికీ ఒకరంటే ఒకరికి ఒక కచ్చితమైన అవగాహన ఏర్పడుతుంది. ప్రేమ బంధాన్ని శాశ్వతం చేసుకోవడానికి ఇది తొలి అడుగు అంటున్నారు నిపుణులు.

గతాన్ని దాచద్దు!

మీరంటే ఇష్టమంటూ వచ్చిన వ్యక్తి దగ్గర మీ గత అనుబంధం గురించి దాచడం ఎంతమాత్రం కరక్ట్ కాదు. దాని గురించి మూడో వ్యక్తి చెబితే తెలుసుకోవడం కంటే మీరే నేరుగా వారితో చెప్పడం వల్ల మీ ఇద్దరి మధ్య పొరపొచ్చాలు దొర్లకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే ఈ క్రమంలో వారికి సంబంధించి గతంలో చేదు జ్ఞాపకాలు, బ్రేకప్స్ ఏమైనా ఉన్నాయేమో అని మనసులో సందేహించే కంటే నేరుగా అడిగేయడం మంచిది. తద్వారా వారి నిజాయతీ గురించి మీకు తెలుస్తుంది. ఇలా ఒకరికొకరు చెప్పుకునే క్రమంలో మీ మనసుల్లో ఉన్న బాధ ఇద్దరినీ మరింత దగ్గర చేస్తుంది. అయితే అంతటితో మీ సంభాషణను ఆపకుండా.. భవిష్యత్తు గురించి కూడా మాట్లాడుకుంటే ఓ పనైపోతుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో మీ లక్ష్యాలు, మీరు ఎలా ఉండాలనుకుంటున్నారు? వంటివన్నీ వారితో చెప్పచ్చు. అలాగే భవిష్యత్తులో వారేం చేయాలనుకుంటున్నారో కూడా మీకు ఒక అవగాహన వస్తుంది. ఇలా ఇద్దరూ పంచుకున్న అభిప్రాయాల్ని ఒకరికొకరు గౌరవించుకోవాలే తప్ప విమర్శించడం, ఇది నాకు నచ్చలేదనడం.. అస్సలు సరికాదు.

వారిని కలుస్తున్నారా?

ప్రేమబంధం ఎప్పుడూ ప్రైవసీని కోరుకుంటుంది. ప్రేమికులిద్దరూ ఒకరికి ఒకరుంటే చాలనుకుంటుంది.. ఈ క్రమంలో కుటుంబాన్ని, స్నేహితుల్నీ మర్చిపోతుంటాయి కొన్ని జంటలు. కానీ కొత్తగా, అది కూడా రెండోసారి ప్రేమబంధంలోకి అడుగుపెట్టే జంటలు తమ స్నేహితులతో కాస్త సమయం గడపడం మంచిదని చెబుతున్నారు రిలేషన్‌షిప్ నిపుణులు. ఈ క్రమంలో ఓసారి మీ భాగస్వామిని మీ స్నేహితులకు పరిచయం చేయడం, మరోసారి మీరు వారి ఫ్రెండ్స్‌ని కలవడం.. చేయాలి. తద్వారా మీ భాగస్వామి గురించి మీకు మరిన్ని విషయాలు తెలుస్తాయి. ఇది మీ మధ్య అనుబంధాన్ని మరింత దగ్గర చేయడంతో పాటు మీ ఫ్రెండ్స్ సర్కిల్ కూడా పెరుగుతుంది.

మిమ్మల్ని మీరు మర్చిపోతున్నారా?

ప్రేమంటే మనల్ని మనమే మర్చిపోయేలా చేస్తుంది. నిరంతరం భాగస్వామి ధ్యాసలో పడిపోయి.. 'ఇలా ఉంటేనే వారికి నచ్చుతుందేమో?, తనకు ఆ రంగంటే ఇష్టం కాబట్టి ఈ రోజు ఆ కలర్ డ్రస్ వేసుకుంటా?' అంటూ తమ ఇష్టాయిష్టాల్ని పూర్తిగా పక్కన పెట్టేస్తుంటారు కొందరు. అయితే ప్రేమ కోసం ఎదుటివారి ఇష్టాయిష్టాల్ని గౌరవించడం వరకు ఓకే కానీ ప్రతి విషయంలో మీ ఇష్టాలను మార్చుకోవాల్సిన అవసరం లేదంటున్నారు నిపుణులు. అంతేకాదు.. ఎదుటివారికి ఇష్టం అనిపించిన ఇవే ఒక్కోసారి మీకు అసౌకర్యంగా అనిపించచ్చు. కాబట్టి మీకు ఏది నచ్చుతుందో ఆ పనే చేయమంటున్నారు నిపుణులు.. తద్వారా మీపై మీకు మరింత ఇష్టం, ఆత్మవిశ్వాసం ఏర్పడతాయి. ఇలా మీలో ఉన్న ఈ ప్రత్యేకత మీ భాగస్వామికీ నచ్చచ్చు. ఇక ఓసారి ప్రేమలో విఫలమయ్యాక ఇలాంటి సెల్ఫ్ లవ్ మిమ్మల్ని మరింత పాజిటివ్‌గా మార్చుతుంది కూడా!

ప్రేమకు పీటముడి!

ప్రేమంటే పెళ్లికి ముందే ఉంటుందా? ఆ ప్రేమను పెళ్లితో శాశ్వతం చేసుకున్నాక మునుపటిలాగే ప్రేమించుకోలేరా? అంటే.. అంతకుమించిన ప్రేమను కురిపించుకోవచ్చంటున్నారు నిపుణులు. అందుకే రెండోసారి ప్రేమను అందుకున్నాక, ఆ ప్రేమలోని నిజాయతీని తెలుసుకున్నాక.. ఇక ఆలస్యం చేయకుండా ప్రేమబంధానికి పెళ్లితో పీటముడి వేయమంటున్నారు. ఈ క్రమంలో ముందుగా ఇరు కుటుంబాల్లోని పెద్దల్ని ఒప్పించి ఒక్కటవ్వాలంటున్నారు. ఇలా పెళ్లితో ఇద్దరొక్కటయ్యాక కూడా మీ అనుబంధాన్ని నిత్యనూతనం చేసుకోవాలంటే.. అందుకు అకేషన్స్‌తో పనిలేదు.. మునుపటి లాగే రోజూ ఇద్దరూ కాస్త సమయం గడుపుతూ, ఒకరినొకరు గౌరవించుకుంటూ ముందుకు సాగితే చాలు.. ఇక మీ అనుబంధాన్ని ఎవ్వరూ విడదీయలేరు. ఈ క్రమంలో ఒకవేళ అప్పుడప్పుడూ చిన్న చిన్న గొడవలు, మనస్పర్థలు వచ్చినా మీ అనుబంధం ముందు అవి నిలవలేవు.

పెళ్లైన కొత్తలో..!

ఈ కాలపు దంపతుల్లో భాగస్వామి కోసం నేనెందుకు మారాలన్న స్వార్థ పూరిత ధోరణి ఎక్కువగా కనిపిస్తోంది. ఇందుకు ఇద్దరూ ఉద్యోగాలు చేయడం.. చేతి నిండా సంపాదించడం.. వంటివి కారణాలు కావచ్చు. అయితే ఇద్దరి మధ్య ప్రతి విషయంలోనూ ఈ స్వార్థం పనికి రాదంటున్నారు రిలేషన్‌షిప్ నిపుణులు.ఈ కాలపు దంపతుల్లో భాగస్వామి కోసం నేనెందుకు మారాలన్న స్వార్థ పూరిత ధోరణి ఎక్కువగా కనిపిస్తోంది. ఇందుకు ఇద్దరూ ఉద్యోగాలు చేయడం.. చేతి నిండా సంపాదించడం.. వంటివి కారణాలు కావచ్చు. అయితే ఇద్దరి మధ్య ప్రతి విషయంలోనూ ఈ స్వార్థం పనికి రాదంటున్నారు రిలేషన్‌షిప్ నిపుణులు. ఇది అర్థం చేసుకోలేక చాలామంది దంపతులు తమ వైవాహిక జీవితంలో తొలి ఏడాదే కొన్ని చేదు అనుభవాలు చవిచూడాల్సి వస్తోందంటున్నారు. ఇలా జరగకూడదంటే ఇద్దరూ కొన్ని విషయాలు దృష్టిలో పెట్టుకోవాలని సూచిస్తున్నారు.

మార్చుకుంటే తప్పేంటి?!

పెళ్లయ్యాక అమ్మాయిలు మాత్రమే తమ ఇంటి పేరు మార్చుకోవడం పాత ట్రెండ్. భార్యాభర్తలిద్దరూ ఒకరి పేరు వెనకాల మరొకరి పేరు జోడించుకోవడం ఇప్పుడు కామనైపోయింది. నిజానికి ఇది దాంపత్య బంధంలోని సమానత్వాన్ని చాటుతుంది. అయితే అందరూ ఇలా ఉండచ్చు.. ఉండకపోవచ్చు..! కొంతమంది 'ఇది నా జీవితం.. నాకు నచ్చినట్లుగా ఉంటా.. పెళ్లైతే పేరు మార్చుకోవాల్సిన అవసరమేముంది..!' అనుకోవచ్చు. అయితే ఇది కొన్నిసార్లు ఇద్దరి మధ్య తగాదాలకు దారితీయచ్చు. కాబట్టి ఇంత చిన్న విషయాన్ని పెద్దది చేయకుండా.. ఎవరో ఒకరు సర్దుకుపోవడం లేదంటే ఏ సమస్యా లేకుండా ఒకరి పేరు మరొకరు జోడించుకోవడం.. మంచిది.

భరోసా కల్పించాలి!

పెళ్లైన తొలి ఏడాది చాలామంది దంపతులకు కష్టంగా అనిపించే మరో అంశం.. ఆర్థిక విషయాలు! ఎందుకంటే అప్పటిదాకా తమ సంపాదనతో స్వేచ్ఛగా గడిపిన వారు.. ఇప్పుడు కుటుంబం కోసం ఖర్చు పెట్టాల్సి రావచ్చు.. మరికొంతమందికి భవిష్యత్తు కోసం చేసే పొదుపు-మదుపుల గురించి సరైన అవగాహన ఉండకపోవచ్చు.. ఇంకొంతమంది తక్కువ సంపాదనతో ఖర్చులన్నీ నెట్టుకురావాల్సిన పరిస్థితులు తలెత్తచ్చు.. ఇలా కారణమేదైనా ఆర్థిక విషయాల్లో ఇద్దరికీ పొసగక.. పలు భేదాభిప్రాయాలు వచ్చే అవకాశాలు ఎక్కువ. ఇలాంటప్పుడు ఇద్దరూ గొడవపడడం మాని.. భవిష్యత్తు కోసం భరోసా ఇచ్చిపుచ్చుకోవాలి. ఇద్దరూ తమ లక్ష్యాలు, ఆలోచనలు చర్చించుకొని.. చక్కటి ప్రణాళిక వేసుకుంటేనే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది.. సంసారమూ సాఫీగా సాగుతుంది.

మొహమాటాలొద్దు!

పెళ్లంటే రెండు కుటుంబాల కలయిక. కాబట్టి ఇకపై మీరు తీసుకునే ఏ నిర్ణయమైనా కుటుంబాలను సైతం ప్రభావితం చేయచ్చు. అయితే పెళ్లైన కొత్తలో చాలా జంటలు మొహమాటానికి పోయి.. ఇరు కుటుంబాలను సంతృప్తిపరిచే క్రమంలో కాస్త ఒత్తిడిని ఎదుర్కొంటున్నట్లు నిపుణులు చెబుతున్నారు. ఇది వారి దాంపత్య జీవితం పైనా ప్రభావం చూపచ్చు. కాబట్టి మీరు తీసుకునే ప్రతి నిర్ణయం మీ ఇద్దరికీ నచ్చినట్లుగా, పెద్దవాళ్లను నొప్పించకుండా ఉండేలా చూసుకుంటే సరిపోతుంది. తద్వారా మీరూ సంతోషంగా ఉండచ్చు.. అనుబంధాన్నీ దృఢం చేసుకోవచ్చు.

మితిమీరకుండా..!

వైవాహిక బంధం శాశ్వతం కావాలంటే దంపతులిద్దరూ సర్దుకుపోవడం ఎంతో ముఖ్యం. అలాగని ప్రతి విషయంలోనూ సర్దుకుపోయినా.. ఒకరంటే మరొకరికి లోకువై.. క్రమంగా గొడవలకు దారితీయచ్చు. అలాగే కొత్తగా పెళ్లైన మోజులో ఎక్కువ సమయం భాగస్వామితో గడపడం మంచిదే అయినా..

కొన్నాళ్లకు ఇది బోర్ కొట్టచ్చు. కాబట్టి ఈ రెండు విషయాలు మితిమీరకుండా చూసుకోవాలి. దీన్ని బ్రేక్ చేయాలంటే ఎవరికి వారు కొంత వ్యక్తిగత సమయాన్ని కేటాయించుకోవాలి. ఈ క్రమంలో మీ స్నేహితుల్ని కలవడం, మీకు నచ్చిన పనులు చేయడం, అభిరుచులకు పదును పెట్టడం.. వంటివి చేస్తే జీవితంలో బోర్ అనే ఫీలింగే రాదు.. ఈ సంతృప్తి దాంపత్య బంధం పైనా సానుకూల ప్రభావం చూపుతుంది.

అది అపోహే



చాలామంది తల్లులకి పిల్లల్ని చైల్డ్‌కేర్‌లో వదిలేసి ఉద్యోగానికి వెళ్లాలంటే గిల్టీగా అనిపిస్తుంటుంది. పిల్లలు సరిగా ఎదగరేమో, నేనే దగ్గరుండి చూసుకోవాలేమో అని అపోహ పడుతుంటారు. దాంతో మూడు నాలుగేళ్లు వచ్చేవరకూ వాళ్లే చూసుకుంటూ ఉంటారు. అయితే, తోహోకు యూనివర్సిటీ తాజా అధ్యయనం ప్రకారం... మూడేళ్లలోపు పిల్లల్ని కిండర్‌గార్డెన్‌లో ఉంచడం వల్ల వాళ్లలో కమ్యూనికేషన్, వ్యక్తిగత, సామాజిక, ఫైన్ మోటార్ స్కిల్స్ వంటివి పెరిగాయట. ఇంట్లో ఉన్న పిల్లలతో పోలిస్తే, చైల్డ్‌కేర్‌లోని పిల్లలకి కమ్యూనికేషన్, వ్యక్తిగత- సామాజిక నైపుణ్యాలు అధికంగా ఉన్నాయట. వాళ్లమీద వాళ్లకు నియంత్రణ, కోఆర్డినేట్ చేసుకునే తత్వం ఎక్కువట. కాబట్టి, తల్లులు ఎలాంటి ఆందోళన, అపరాధభావం లేకుండా కెరియర్‌ను నిర్మించుకోవచ్చు.

మరమ్మత్తు పనులు పూర్తి చేయాలి

ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా ఐఏఎస్

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 27(సాక్ష్యం న్యూస్)
ఆశ్రమ పాఠశాలలలో మనమత్తు పనులను వెంటనే పూర్తి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చిత్రమిశ్రా అధికారులను ఆదేశించారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐ టి డి ఏ ఏటూరునాగారం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ట్రైబల్ వెల్ఫేర్ ఆయన బృందంతో కలిసి ములుగు మండలం జగ్గన్నపేటలోని ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలికలు గురువారం సందర్శించి అవసరమైన మరమ్మతు పనులను పరిశీలించారు.
కిచెన్ డైనింగ్ ఏరియాను పరిశీలించి, రెండు ప్రాంతాలలో ఫ్లోరింగ్ మరమ్మతు పనులు చేపట్టాలని ఇంజనీర్లను ఆదేశించారు . ఆవరణను

శుభ్రంగా ఉంచాలని హెడ్ మాస్టర్/వార్డెన్‌లను ఆదేశించారు ప్రతిసారీ విద్యార్థులకు వేడిగా వండిన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. టాయిలెట్ బ్లాకులను పరిశీలించి, పని నాణ్యత మరియు పెయింటింగ్‌తో అదనపు టాయిలెట్ బ్లాక్‌ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఇంజనీర్లను ఆదేశించారు. డార్మిటరీ భవనాన్ని పరిశీలించి, కిటికీలకు మెష్‌ను అమర్చాలని మరియు తలుపులు కిటికీలు ఫ్లోరింగ్‌ల మరమ్మత్తులు పెయింటింగ్‌లో ఏవైనా ఉంటే వాటిని పరిష్కరించాలని ఇంజనీర్లను ఆదేశించారు. జీసీసీ ఆహార పదార్థాల సరఫరా, ఆహార పదార్థాల సరైన నిల్వ, స్టాక్ రిజిస్టర్ నిర్వహణ, అనుసరించిన రోజువారీ మెనూ మొదలైన వాటిపై హెడ్ మాస్టర్/వార్డెన్‌తో విచారించారు.తనిఖీ సమయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ట్రైబల్ వెల్ఫేర్ డి.వీరభద్రం, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రశాంత్, అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మణ్, టెక్నికల్ ఆఫీసర్ సురేష్ సంబంధిత హెడ్ మాస్టర్/వార్డెన్ సిబ్బంది ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంట ఉన్నారు.

సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్ పనులను వేగవంతం చేయాలి

కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఫిబ్రవరి 27 ,(సాక్ష్యం న్యూస్),
సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు .గురువారం అన్నపురెడ్డి పల్లి

మండలం ఎర్రగుంట వద్ద చేపడుతున్న సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్ పనులను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కెనాల్ పనుల పురోగతి పై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ కెనాల్ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ పనులు త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా నీటిని పంపుల ద్వారా తరలింపు చేపట్టాలని, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఈఈ అర్జున్ రావు, సంబంధిత అధికారులు , తదితరులు,పాల్గొన్నారు.

మంత్రి సీతక్క చొరవతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల చేసిన ప్రభుత్వం

భూమి లేని నిరు పేదలకు ఆర్థిక సహాయం

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 27(సాక్ష్యం న్యూస్)
అనునిత్యం ప్రజల్లో ఉండే జననాయకురాలు మంత్రి సీతక్క ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధుల విషయంలో చొరవ చూపించి ఉపాధి కూలీలకు

నిధులు విడుదల చేయించారు. ప్రత్యేకించి ఎన్నికల కోడ్ అమల్లో లేని ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల్లో వున్న 66,249 మంది కూలీల ఖాతాల్లో 39,74 కోట్లు జమ చేయించారు. మండలి ఎన్నికల నేపథ్యంలో అమల్లో ఎన్నికల కోడ్ వున్నందున ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిలిచిపోయిన సంగతి విదితమే. ఎన్నికల కోడ్ ముగియగానే లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను ఖాతాలో జమ చేయనున్నట్లు ప్రభుత్వం తెలియజేసింది. రెక్కల కష్టాన్ని నమ్ముకున్న ఉపాధి కూలీలకు పెద్దదిక్కుగా నిలుస్తున్న తెలంగాణ ప్రభుత్వం, దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ఉపాధి కూలీలకు ఆర్థిక చేయుత కల్పిస్తూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ప్రవేశపెట్టింది. ఒక సీజన్ కు 6000 రూపాయలు చొప్పున కూలీలకు భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం, డిబిటి పద్ధతిలో ఉపాధి కూలీల ఖాతాల్లోకి నేరుగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను జమ చేయనున్నారు. మంత్రి సీతక్క చొరవతో విధులు విడుదల కావడంతో మంత్రి సీతక్క కృషికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు ప్రజలు.

ప్రతి ఒక్కరు అటవీ సంపాదను కాపాడాలి

గుత్తి కోయ ఆవాసాలలో పర్యటించిన కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఫిబ్రవరి 27 ,(సాక్ష్యం న్యూస్),
ప్రతి ఒక్కరు అటవీ సంపాదను కాపాడాలని , పొడు కొట్టడం చట్ట వ్యతిరేకమని , ఎవరు చెట్లు నరకరాదని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు .గురువారం ఆయన ,మిషన్ భగీరథ ఈ తిరుమలేష్ తో కలిసి లక్ష్మీదేవి పల్లి మండలం పునుకోడు చెలక గ్రామపంచాయతీ పరిధిలోని చింతల మేది ,మద్ది గుంపు గుత్తి కోయ ఆవాసాలలో

పర్యటించా రు .ఈ సందర్భంగా వారి జీవనస్థితిగతు లను ,వారికి అందుతున్న మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన ఆవాసాలలో త్రాగునీరు కొరకు ఏర్పాటు చేసుకున్న చెలమలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ అటవీ సంపదను కాపాడాలని, పోడు కొట్టడం చట్ట వ్యతిరేకమని, ఎవరు చెట్లను నరకరాదని

సూచించారు. గుత్తి కోయిల అభివృద్ధి కొరకు నిత్యం కృషి చేస్తున్నామని, విద్య, వైద్య, రవాణా సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. విలువైన జీవితాన్ని అందించడానికి గాను, త్రాగునీరు, మౌలిక వసతులు కల్పించడానికి సరైన రహదారి మార్గం కూడా లేనందున చింతల మెది లో నివసించే 6 కుటుంబాల వారు రోడ్డుకు చేరువుగా రావాలని దాని ద్వారా అన్ని మౌలిక వసతులు, సౌకర్యాలు అందిస్తామని సూచించారు. గ్రామస్తులు త్వరలో తమ నిర్ణయం తెలియజేస్తామని తెలిపారు. గ్రామంలో త్రాగునీరు కోసం సంపు నిర్మాణం చేపట్టాలని మిషన్ భగీరథ ఈఈని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చలపతిరావు, మిషన్ భగీరథ డి ఈ శివయ్య, ఏఈ వెంకటస్వామి, పంచాయతీ కార్యదర్శులు, అటవీ శాఖ అధికారులు , స్థానికులు , తదితరు,పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

ములుగు ఎస్పి డా. శబరిష్. పి ఐపీఎస్

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 28 (సాక్ష్యం న్యూస్):
టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ ప్రశాంతమైన వాతావరణంలో జరుగుతున్నట్లు ములుగు జిల్లా ఎస్పీ డా. శబరిష్.పి ఐపీఎస్ తెలియచేశారు. ఈ ఎన్నికల సందర్భంగా ములుగు జిల్లా నందు గల 9 పోలింగ్ సెంటర్ ల నందు 200 మంది సిబ్బందితో పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టినట్లు తెలియజేశారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని బందోబస్తు లో ఉన్న సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఎన్నికల నియమావళిని అనుసరించి పోలింగ్ సెంటర్ నుంచి 100, 200 మీటర్ల పరిధిలో ఓటర్లను, పోలింగ్ సిబ్బంది ని, అనిమతించబడిన పాత్రికేయులను తప్ప ఎవరిని కూడా అనుమతించకూడదని సూచించారు.
ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. పోలింగ్ సందర్భంగా ములుగు లోని గవర్నమెంట్ జూనియర్ కళాశాల మరియు వెంకటాపూర్ లోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నందుగల పోలింగ్ సెంటర్లను ఎస్పీ సందర్శించారు. ఈ

సందర్భంగా అధికారులకు, బందోబస్తు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలింగ్ సెంటర్ ల పరిధిలో ఓటర్లను ఎవరు కూడా ప్రభావితం చేయకుండా, ఓటర్లు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేసే విధంగా చూడాలని, తగిన చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. ఓటింగ్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, పోలింగ్ సమయం ముగిసేంతవరకు అప్రమత్తంగా ఉండాలని బందోబస్తు సిబ్బందికి సూచనలు చేశారు. ఈ పోలింగ్ సెంటర్ల సందర్శన లో ములుగు డి.ఎస్.పి రవీందర్, ములుగు సిఐ శంకర్ ములుగు, వెంకటాపూర్ ఎస్ఐలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు.

పోలింగ్ కేంద్రంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.

ములుగు ప్రతినిధి
ఫిబ్రవరి 27(సాక్ష్యం న్యూస్):
వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక గురువారం నిర్వహించగా ములుగు జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. ఓటు హక్కు కలిగిన ఓటర్లు గురువారం ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల ముందు ఓటు హక్కు వినియోగించుకోవడానికి బారులు తీరారు. జిల్లాలో మొత్తం 628 మంది ఓటర్లు ఉండగా 92.83 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గురువారం ఎన్నికలు పురస్కరించుకొని జిల్లా యంత్రాంగం బుధవారం మధ్యాహ్నం వరకే పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ పత్రాలతో పాటు ఎన్నికల్లో విధులు నిర్వహించనున్న సిబ్బందిని ప్రత్యేక బస్సుల ద్వారా జిల్లాలోని 9 మండల కేంద్రాలకు తరలించారు. గురువారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఎన్నిక సాయంకాలం నాలుగు గంటలు సమయంలో ముగిసింది.
ఎన్నికలు జరుగుతున్న పరిస్థితులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన లైవ్ వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లాలోని 09 పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఓటింగ్ సరళిని వీక్షించడం తో పాటు జిల్లా కేంద్రం లోని జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంను పరిశీలించారు. జిల్లాలోని ఏజెన్సీ మండలాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాటు చేసింది. ఎన్నికలు జరుగుతున్న సరళిని కలెక్టర్ తో పాటు అదరపు కలెక్టర్ సిహెచ్. మహేందర్ జి, ఆర్డిఓ వెంకటేష్ ఏజెన్సీ గ్రామాలలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్స్ లను నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించాలని అధికారులను ఆదేశించారు. ఏజెన్సీ మండలాల నుండి ప్రత్యేక వాహనాల ద్వారా బ్యాలెట్ పత్రాలను భారీ బందోబస్తు మధ్య నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించారు. ములుగు మండలంలో 193 ఓట్ల గాను 180 మంది, వెంకటాపూర్ లో 40 మంది ఓటర్లకు గాను 35 మంది, గోవిందరావుపేట్ మండలంలో 108 ఓట్లకి గాను 102, తాడ్వాయి మండలంలో 65 ఓట్లు గాను 58 ఓట్లు పోలయ్యాయి. ఏటూర్ నాగారం మండలంలో 46 ఓట్ల గాను 44, కన్నాయిగూడెం మండలంలో 19 ఓట్లగాను 18, మంగపేట మండలంలో 95 ఓట్ల గాను 88, వాజేడు మండలంలో 33 ఓట్ల గాను 31 ఓట్లు, వెంకటాపురం మండలంలో 29 ఓట్ల గాను 27 ఓట్లు నమోదయ అని జిల్లా కలెక్టర్ తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కలిగిన ఓటర్లు అత్యధిక సంఖ్యలో ఓటును వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు.

గుర్తుతెలియని మహిళా మృతదేహం లభ్యం

సాక్ష్యం న్యూస్ సదాశివపేట
సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో తేదీ 27/2/25 నాడు ఉదయం అందాజా 8:00 35 నిమిషాల సమయం నా సదాశివపేట పట్టణంలో గల ఎంపీడీవో

కార్యాలయం ప్రక్కన గల ప్రహరీ గోడ ప్రక్కన ఒక మహిళ బట్టలు లేకుండా తలకు తీవ్రత గాయమై నగ్నంగా పడి చనిపోయి ఉండగా నంది కంది గ్రామానికి చెందిన ఆమె అని తెలిసి గ్రామస్తులకు తెలుపగా గ్రామస్తులు వెంటనే ఆమె తమ్ముడైన చెట్టు కింద మల్లేశం తండ్రి అంజయ్య వయస్సు 31 సంవత్సరాలు కులం ముదిరాజ్ వృత్తి ఫోటోగ్రాఫర్ ఆర్.ఓ నివాసం వెంకటాపూర్ గ్రామము సాహసిబి మండలం అనునాతడు వచ్చి చూడగా మృతురాలు తన అక్క సార చిన్న లక్ష్మి భర్త అంజయ్య వయస్సు 39 సంవత్సరాలు కులం ముదిరాజ్ వృత్తి కూలి పని నివాసము నది కంది గ్రామము సదాశివ్పేట్ అను ఆమె అని తెలిసినది ఆమె తన కూతురు శిరీష దగ్గరకు గత నాలుగైదు రోజుల క్రితం అనంతసాగర్ పోయి నిన్న తేదీ 26 2 000 25 నాడు తన కూతురు శిరీషతో కలిసి అనంతసాగర్ నుంచి సాహసిపేట్ కు వచ్చి కూరగాయలు తీసుకొని అను సగర ఆటో ఎక్కి ఎక్కించి అనంతరం తన గ్రామానికి నంది కందిపోయి రాత్రి పదిన్నర గంటల సమయంలో ఏదో పని ఉన్నదని తన భర్తకు చెప్పి తిరిగి సదాశివ పేట కు వచ్చి ఇక్కడ హత్యకు గురై నగ్నంగా పడి ఉన్నది గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసి ఉండవచ్చు ఇట్టి విషయమై ఎం మహేష్ కుమార్ గౌడ్ సదాశివపేట పోలీస్ ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమాజాన్ని జాగృతపరిచేవి కళలని ఆలయ ఈవో చంద్ర శేఖర్ రెడ్డి

మెదక్ జిల్లా ప్రతినిధి 27 ఫిబ్రవరి సాక్ష్యం
కవులకు కళాకారులకు మెట్టినిల్లు మెదక్ జిల్లా ఏడుపాయల నవదుర్గ భవాని అమ్మవారి జాతర మూడు రోజులు నిర్వహణలో భాగంగా మొదటి రోజు బుదవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పాలన యంత్రాంగం ఆధ్వర్యంలో ఏడుపాయల జాతర

ప్రాంగణంలో అధికారికంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల కార్యక్రమానికి సంబంధిత వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశ భక్తికి సంబంధించిన వివిధ కళాకారులు భరతనాట్యం , పాటలు రూపంలో దేశభక్తిని ఆధ్యాత్మ భక్తి భావాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతూ సమాజాన్ని చైతన్యవంతం చేసే శక్తి కళలకు ఉందని అన్నారు.మంచి నైపుణ్యం గల ,కళాకారులు జిల్లాలో అనేక మంది ఉన్నారని, వారు చేసే సాంస్కృతి సాంప్రదాయాలు నేటి తరానికి కనువిందు చేస్తాయని చెప్పారు . తెలంగాణ రాష్ట్రంలో కళాకారులకు ప్రభుత్వం విశేష ఆదరణ కలిగిస్తుందని అన్నారు. వారిలో ఉన్న ప్రతిభాపాటవాలు సమాజానికి అవగతమవుతాయన్నారు. దేశభక్తి, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం మహాశివరాత్రి, పనదుర్గ అమ్మవారి ఆధ్యాత్మిక భావన ఉట్టిపడే పాటలు కళ్లకు కట్టినట్టుగా పాటలు నృత్యాల రూపంలో ద్వారా వినిపించారని ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కాకర్లపూడి రామచంద్ర రాజు, అధికారులు సాంస్కృతిక సారధి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీల సంచివేత హేయమైన చర్య

– ఈ ఆర్ ఫౌండేషన్ ఖండన

సాక్ష్యం న్యూస్ ఆర్మూర్:

బడుగు బలహీన వర్గాలకు చెందిన ఈ ఆర్ ఫౌండేషన్ ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చించడం హేయమైన చర్య అని ఈ ఆర్ ఫౌండేషన్ సభ్యులు ఖండించారు. గురువారం ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన సిద్దుల గుట్టపై ఈ ఆర్ ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ఉద్దేశపూర్వకంగా కొందరు చించి వేయడం హేయమైన చర్యని వారు ఆరోపించారు. ప్రముఖ ఉపాధ్యాయుడు పేరుపై ఏర్పాటుచేసిన ఈ ఆర్

ఫౌండేషన్ను అనగదొక్కాలని ధోరణితో ఉన్నత వర్గాల వారు ఈ చర్యకు పాల్పడడం దురదృష్టకరమన్నారు. సిద్దులగుట్ట కార్యవర్గానికి తమ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆర్థికంగా సహకారాన్ని అందించినప్పటికీ, భక్తులకు స్వాగతం పలికేందుకు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను జీర్ణించుకోలేని, కొందరు ఫ్లెక్సీలను చించివేసి కోతులపై నిభం వేయడం సిగ్గుచేటన్నారు. ఫ్లెక్సీలను చించివేసిన వారు తమకు తెలిసినప్పటికీ తాము ఎవరిని దూషించడం లేదని, ఈ విషయంపై పోలీసులే నిజ నిర్ధారణ చేసి తమకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఈఆర్ ఫౌండేషన్ సభ్యులు అర్గుల్ సురేష్, రాంప్రసాద్, రామ్ చందర్, శ్రీకాంత్ గౌడ్, శేఖర్, బాదం రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపురం లో ఘనంగా శివరాత్రి ఉత్సవాలు.

దేవరకొండబీ నెరడుగొమ్ము: ఫిబ్రవరి. 27.(సాక్ష్యం)

నేరడుగొమ్ము మండలం . తిమ్మాపురం గ్రామంలో ఘనంగా శివరాత్రి

బ్రహ్మోత్సవాలు జరిగాయి . బొడ వంశస్తుల్ చెందిన వారు దేవరపెట్టను కొన గుట్ట నుండి తిమ్మాపురం గ్రామం తీసుకు వచ్చి స్వామి వారి కళ్యాణం అనంతరం స్వామి వారిని ఊరేగింపుగా గ్రామం లో వీధుల్లో తిప్పారు గుడి పూజారి . బోడ బుచ్చయ్య మాట్లాడుతూ 500 . సంవత్సరాల క్రితం . బోడ రామయ్య స్వప్నం లో స్వామి వారు కనిపించి కొనగుట్ట పై నేను స్వయంభుగా నిలచను ప్రతి సంవత్సరం నాకు వేడుకలు చేయాలని స్వామి వారు కోరారట.అప్పటినుండీ స్వామి వారి బ్రహ్మోత్సవాలు మూడు రోజులు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది అన్నారు.అన్నదానం కోలాటలు భజనలు సంస్కృతి కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడ బుచ్చయ్య. బోడ దానయ్య యాదవ్.యాదయ్య యాదవ్.రాకేష్ కుమార్ యాదవ్. రామ్ చరణ్ తేజ యాదవ్.వంశీ.సత్యనారాయణ.గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఎస్ ఎల్ బి సి పై పాలకుల నిర్లక్ష్యం

కెసిఆర్ ప్రభుత్వం 10 ఏళ్లు పూర్తి నిర్లక్ష్యం
సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 27 (సాక్ష్యం న్యూస్)

పాలకవర్గాలు నిధులు విడుదల చేయకపోవడం వల్లే ఎస్ ఎల్ బి సి నిర్మాణంలో తీవ్ర కాలయాపన జరుగుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల ఫలితంగా సీఎం రాజశేఖర్ రెడ్డి కాలంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించేందుకు2004-2005 లో సర్వే జరిపి 2000 కోట్లు అంచనా తో ఎస్ఎల్బీసీ పథకాన్ని రూపొందించి 2006లో ప్రారంభించారని తెలిపారు. ఐదారు ఏళ్ల లోపు ప్రాజెక్టు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ నిధులు విడుదల చేయకపోవడంతో నిర్మాణ పనులు మొత్తం సాగాయన్నారు. సుమారు 43 కిలోమీటర్ల సొరంగ మార్గంలో మరొక ఎనిమిది కిలోమీటర్ల మేర పూర్తి చేయాల్సి ఉండగా టిఆర్ఎస్ ప్రభుత్వం గత పది ఏళ్ళుగా ప్రాజెక్టును అవహేళన చేసి నిధులు విడుదల చేయకపోవడంతో ప్రాజెక్టు పనులు ముందుకు సాగలేదన్నారు. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం పనులు ప్రారంభించినప్పటికీ అధికారుల ముందు చూపు లేకపోవడంతో ప్రమాద సంఘటనకు దారితీసిందని అన్నారు. పదేళ్లుగా పనులు చేయకపోవడంతో సొరంగ మార్గంలో నీటి ఊట పరిణామాన్ని అంచనా వేయకపోవడం, సొరంగ మార్గం మట్టి పొరల సామర్థ్యాన్ని పరీక్షించకపోవడంతో ప్రాణ నష్టం సంభవించే పరిస్థితులు తలెత్తయని అన్నారు. జిల్లాలో 550 గ్రామాలకు తాగునీరు, 4 లక్షల 30 వేల ఎకరాలకు సాగునీరు అందించే ఎస్ ఎల్ బి సి ని ప్రభుత్వం చిత్తశుద్ధితో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

నల్గొండ జిల్లాలోని సుమారు 550 గ్రామాలకు సురక్షిత త్రాగు సాగు నీరు అందక పోగా విద్యుత్ లిఫ్ట్ లకు విద్యుత్ బిల్లుల భారం తో పాటు ఎనిమిది మంది కార్మికుల ప్రాణాలను పణంగా పెట్టాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. పదేండ్లు పాలించిన బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణంలో చిత్తశుద్ధి వహించక పొగా అప్పటి సీఎం వ్యంగ్యంగా మాట్లాడినట్లు పేర్కొన్నారు. ఇటీవల అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్టు పనులకు నిధులు విడుదల చేయడం సంతోషదాయకం అయినప్పటికీ ప్రమాద సంఘటన దురదృష్టకరమన్నారు. సొరంగ నిర్మాణ పనులకు వేసవికాలం అనుకూలంగా ఉంటుందని, ప్రభుత్వ పర్యవేక్షణలో ప్రాజెక్టు పెండింగ్ పనులు పూర్తి చేసి నల్గొండ జిల్లా ప్రజలకు సాగు తాగు నీరు అందుబాటులోకి తేవాలని కోరారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్ కార్యదర్శి డా. మల్లు గౌతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ తరాలకు అన్ని డిజిటలైజ్ చేయడమే లక్ష్యం ..

అభివృద్ధికి డ్రోన్ సర్వే తో మాస్టర్ ప్లాన్ :కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఫిబ్రవరి 27 ,(సాక్ష్యం న్యూస్), భవిష్యత్ తరాలకు అన్ని డిజిటలైజ్ చేయడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు .గురువారం పాల్వంచ మున్సిపల్ పరిధిలో డ్రోన్‌తో సర్వే చేసి మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేస్తునట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ఐ డి ఓ సి కార్యాలయ ఆవరణలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, మున్సిపల్ అధికారులు, సర్వే ఆఫ్ ఇండియా అధికారులు, డీటీసీపీ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రోన్‌కు పూజ చేసి సర్వేను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో భాగంగా మున్సిపాలిటీకి సమస్యలు లేని మాస్టర్ ప్లాన్ తయారవుతున్నదని, భవిష్యత్ తరాలకు అన్ని డిజిటలైజ్ చేయడమే లక్ష్యమన్నారు. లేటెస్ట్ టెక్నాలజీ, డ్రోన్ కెమెరాల సాయంతో పాల్వంచ మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వే పకడ్బందీగా నమోదు చేయడం జరుగుతున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 స్కీమ్ కింద రాష్ట్రంలో 50వేల నుంచి లక్ష జనాభా కలిగిన 20 మున్సిపాలిటీలను మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వే చేయడం కోసం పాల్వంచ మున్సిపాలిటీ సెలెక్ట్ చేసినట్లు తెలిపారు.జిల్లాలో మొట్టమొదటి సారిగా పాల్వంచ మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఈ మాస్టర్ ప్లాన్ సర్వే సాయంతో పాల్వంచ పట్టణం అభివృద్ధి చెందుతుందని, చాల ఏండ్ల కింద రూపొందించిన ప్రణాళికలను ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా మార్చేందుకు ఈ డిజిటల్ సర్వే ఉపయోగపడుతుందన్నారు. ఈ సర్వేలో ఉపగ్రహాల డ్రోన్ల సాయంతో మున్సిపాలిటీల పరిధిలోని ప్రాంతాల

వారీగా ఉపరితలం ఎత్తు, పరిస్థితులు, రోడ్లు, ఇండ్లు, డ్రైనేజీ, తాగునీటి పైపులైన్లు, సెల్ టవర్స్, టాయిలెట్స్, రిజర్వాయర్లు, మార్కెట్లు, వైకుంఠధామాలు ఇలా ప్రతిదీ చిత్రాలతో విభాగాల వారీగా సేకరించి బేస్ మ్యాప్‌లను తయారు చేస్తారన్నారు.ఈ మాస్టర్ ప్లాన్ ఆధారం చేసుకుని రాబోయే భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు అధికార యంత్రాంగం కొత్త మాస్టర్ ప్లాన్‌ను రూపొందించే పనిలో నిమగ్నమైందన్నారు. పట్టణాల అభివృద్ధి, పరిష్కారంలో ఈ బేస్ మ్యాప్‌లే కీలకం కానున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి టీ సిపిఓ నెల్లూరి సత్యనారాయణ , పాల్వంచ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి, మున్సిపల్ సిబ్బంది,సంబంధిత అధికారులు , తదితరులు,పాల్గొన్నారు.

పని ప్రదేశాల్లో మహిళల పట్ల లైంగిక వేధింపులు నేరం

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి: అవగాహన సదస్సులో కలెక్టర్, భానుమతి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 27 ,(సాక్ష్యం న్యూస్), పని ప్రదేశాలలో మహిళల పట్ల లైంగిక వేధింపులు నేరమని,మహిళలకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ వారి ఆధ్వర్యంలో మహిళలకు చట్టాలపై అవగాహన సదస్సును సర్వీసెస్ సెక్రటరీ గొల్లపూడి భానుమతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని ప్రదేశాలలోమహిళా ఉద్యోగులపై

తోటి సాహుద్యోగులు లైంగిక వేధింపులకు గురి చేస్తే ,మహిళా చట్టాలను ఉపయోగించి ఫిర్యాదు చేయాలని సూచించారు.ఎవరైనా మహిళలు వేధింపులకు గురైతే నేరుగా ఫిర్యాదు చేస్తే విచారణ చేపట్టి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వేధింపులకు గురైన మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పైన మహిళలకు అవగాహన కల్పించారు. మహిళలకు ఆర్థిక అక్షరాస్యత ,కట్టపడి సంపా దించిన వాటికి విలువను, గుర్తింపును తీసుకువస్తుందన్నా రు.

భవిష్యత్ ప్రణాళికలో ఆర్థిక అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తుందన్నారు.బ్యాంకు పరిధిలోని ప్రజలందరూ జీవనజ్యోతి, ప్రధానమంత్రి యోజన ఇతర పథకాలన్నీ వినియోగించు కోవాలని, వాటి గురించి అవగాహన చేసుకోవాలని తెలిపారు.అనంతరం జిల్లా న్యాయ సేవా అధికారి సమస్త కార్యదర్శి భానుమతి మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు నేరమన్నారు. లైగింక వేధింపుల నివారణకు విశాఖ మార్గదర్శకాలను భారతసుప్రీం కోర్టు జారీచేసిందని ఆమె గుర్తు చేశారు. స్త్రీల రక్షణ కోసం చట్టం అనే బలమైన సాధనం ఉందని, ఎంతటి బలవంతులైన చట్టం ముందు సమానమే అన్నారు. మహిళా సాధికారతకు వ్యక్తులు, వ్యవస్థలు సహకారం అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల కలెక్టర్ విద్యా చందన, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి, మహిళా శిశు వయో వృద్ధుల శాఖ అధికారి స్వర్ణలత లెనినా, ఎస్బిఐ బ్యాంక్ రీజనల్ మేనేజర్ రాజబాబు, జిల్లా భారత్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ,తదితరులు ,పాల్గొన్నారు.

మంత్రాల నెపంతో వీరమ్మ ను చంపిన దుండగులను కఠినంగా శిక్షించాలి

బి కే యం యు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్) :

మంత్రాలు చేస్తున్నదనే అనుమానంతో సారపాక వీరమ్మను దారుణంగా హత్య చేయడాన్ని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు తీవ్రంగా ఖండించారు. దుండగులను కఠినంగా శిక్షించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలన్నారు .జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్లమండలం గరిమిళ్ళపల్లి శివారు గ్రామమైన బోయినపల్లికి చెందిన సారపాక వీరమ్మను మంత్రాలు చేస్తున్నదని అనుమానంతో గొంతు నులిమి చంపి గోనే సంచిలో కుక్కి బావిలో పడేయడం అత్యంత దారుణం అన్నారు. అదే గ్రామానికి చెందిన బోయిన మల్లయ్య తన కుమార్తె అనారోగ్యంతో ఉంటే అందుకు వీరమ్మ మంత్రాలు చేయడమే కారణమని భావించి వారి బంధువులతో కలిసి ఈ దారుణానికి పాల్పడి నిందు ప్రాణాన్ని బలిగొనడం దుర్మార్గమన్నారు. స్వాతంత్రం వచ్చి 78

సంవత్సరాలు కావస్తున్న శాస్త్ర సాంకేతిక రంగాలలో దేశం ప్రగతి పథంలోపయనిస్తున్నదనిచెప్పుకుంటున్న తరుణంలోమంత్రాలవల్లనే అనారోగ్యాలపాలవుతున్నామని మూఢనమ్మకాలతో తోటి మనుషులను కిరాతకంగా చంపడం నాగరిక సమాజం సిగ్గుతోతలదించుకోవాల్సియుందన్నారు.ప్ర జలను చైతన్యవంతులను చేయాల్సిన ప్రభుత్వాలు, పాలకులు మూఢనమ్మకాలను ప్రోత్సహించడం వలననే ఇలాంటి సంఘటనలు వివిధ ప్రాంతాల్లో జరుగుతున్నాయన్నారు. మూఢనమ్మకాలను నిర్మూలించి గాఢాంధ కారంలో ఉన్న ప్రజలను చైతన్యవంతంచేసేందుకు ప్రభుత్వాలు ప్రజా సంఘాలు స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాల్సిన అవసరముందన్నారు. హత్యకుగురైన వీరమ్మ కుటుంబానికి రూ. 20 లక్షలు ఎక్స్ గ్రేషియో ఇచ్చి వారిని అన్ని విధాల ఆదుకోవాలని వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదములు!

తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట.

శివంపేట మండల ఆపద్బాంధవుడు ,సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా జన్మదిన సందర్భంగా ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ సోషల్ మీడియా ద్వారా కానీ జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదములు అని తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అన్నారు ఈ సందర్భంగా పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ మీ అందరి ప్రేమ, ఆప్యాయత, ఆధార అభిమానాలు ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని కోరుకుంటున్నాను అని తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అన్నారు.

ఉమామహేశ్వర దేవాలయంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం!

పబ్బ స్వాతి మహేష్ గుప్తా, పట్లోళ్ల రమాదేవి రాజు ఆధ్వర్యంలో.!!

సాక్ష్యం న్యూస్, శివంపేట.

శివంపేట మండల కేంద్రంలో ఉమామహేశ్వరి దేవాలయ నిర్మాణా కర్తలు పబ్బ సరూప రాణి రమేష్ గుప్తా , పబ్బ స్వాతిమహేష్ గుప్తా, పట్లోళ్ల రాజు రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో కొలువైనటువంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో ఘనంగా జరిగాయి. అందులో భాగంగా ఈరోజు ఉ దయం సక్రుత్ రుద్రాభిషేకము . అన్నాభిషేకము. అన్న పూజ. కాలభైరవ అలంకరణ. పూర్ణాహుతి. శ్రీ పార్వతీ సమేత ఉమామహేశ్వర స్వామి కళ్యాణము. మహా పూజ. మంగళ హారతి. మంత్రపుష్పము. మహదాశీర్వచనం. అన్నదానము మొదలగు కార్యక్రమాలు జరిగినవి. ఈ కార్యక్రమంలో గ్రామ రాజ పురోహితులు శాస్త్రుల వామన శర్మ, నటరాజ శర్మ ,రాధాకృష్ణ శర్మ, సుబ్రహ్మణ్య శర్మ ,తదితరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించబడినాయి. ముఖ్య అతిథులుగా నర్సాపూర్ నియోజకవర్గం శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి ,తాజా మాజీ సర్పంచ్ పాత్రలా శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మ వెంకటేష్ ,వార్డు సభ్యులు, మండల్ నాయకులు మండల కార్యకర్తలు శివంపేట గ్రామ నాయకులు కార్యకర్తలు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో ఉమామహేశ్వర కళ్యాణ మహోత్సవంలో భక్తులు పాల్గొన్నారు.

రైతుల వ్యవసాయ సంక్షేమానికి 20 శాతం బడ్జెట్ కేటాయించాలి

ఏఐకేఎఫ్-ఏఐఏడబ్ల్యూఎఫ్ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్) :
హెచ్రైతుల వ్యవసాయానికి ప్రోత్సహించేందుకు కేంద్ర రాష్ట్ర బడ్జెట్లో కనీసం 20శాతం నిధులు కేటాయించాలనిహెతెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్, ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి మండల వెంకన్న, తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల వెంకటయ్య వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాంతయ్య, ఏఐఏడబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గోనె కుమారస్వామి ఏఐఏడబ్ల్యూయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్రి ప్రసాద్ డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్), అఖిలభారత వ్యవసాయ కార్మిక సమైక్య (ఏఐఏడబ్ల్యూఎఫ్) రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో 'కేంద్ర రాష్ట్ర బడ్జెట్లు-రైతుల వ్యవసాయంపై ప్రభావం' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం బాగ్ లింగంపల్లి ఓంకార్ భవన్ బి ఎన్ హాల్లో ఏఐకేఎఫ్, ఏఐఏడబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య వరికుప్పల వెంకన్నల

అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ కేంద్ర రాష్ట్ర బడ్జెట్ లపై నోట్ ప్రవేశపెట్టగా వివిధ రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర బాధ్యులు, వివిధ జిల్లాల నాయకులు హాజరై చర్చల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నూటికి 70 శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి ప్రజలు జీవిస్తున్నప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులతో మనిషి బ్రతుకుతున్నప్పటికీ పాలకులకు మాత్రం రైతులు వ్యవసాయం పట్టింపు లేదన్నారు. పైగా ఆరుగాలం కష్టం పండించిన పంటలను మార్కెట్లో దోచుకునే విధంగా, రైతుల భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే విధంగా చట్టాలను రూపొందించి తమ నైజాన్ని తేట తెల్లం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.మానవ మనుగడకు దేశ అభ్యున్నతికి జీవనాధారమైన దేశీయ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ బడ్జెట్లలో తగిన నిధులు కేటాయించకుండా కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రైతుల సంక్షేమాన్ని విస్మరించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు.

దేశీయ రైతుల వ్యవసాయానికి ప్రోత్సాహకాలు ప్రకటించకుండా కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా రాయితీలు సబ్సిడీలు మాఫీలు ఇస్తున్నారని ఈ క్రమంలో రైతులు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటూ రైతు కుటుంబాలు దిక్కులేని పరిస్థితిలోకి నెట్టి వేయబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 52 శాతం మందికి ఉపాధి అవకాశాలు కేవలం వ్యవసాయ రంగంలోని లభిస్తున్నాయని, ఈ స్థితిలో పాలకులు ఎన్నికల్లో రాజకీయ లబ్ధికోసం రైతులకు ఆశాజనకమైన హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా తాత్సారం చేస్తూ మోసం చేస్తున్నారని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా అన్నారు. ఆహార భద్రతకు ప్రమాదం ఏర్పడేలా ఎరువుల సబ్సిడీ తగ్గించి సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా వ్యవసాయ ఉత్పత్తులను తగ్గించేలా కేంద్రం కుట్ర చేస్తుందని ఇప్పటికే ఆహార సంక్షోభం ఆకలి చావులలో ప్రపంచంలో 105 దేశంగా భారత్ ఉందని ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధి కల్పనకు కృషి చేయాల్సిన కేంద్రం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేవలం 86 వేల కోట్లు మాత్రమే కేటాయించి జాబ్ కార్డులను తగ్గిస్తుందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర బడ్జెట్ ను సవరించి వ్యవసాయ రంగానికి కనీసం ఐదు లక్షల 50 వేల కోట్ల రూపాయలను కేటాయించాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం 15% బడ్జెట్ వ్యవసాయ రంగానికి ఇవ్వాలని కోరారు. ఎన్నికల్లో చెప్పినట్లు రైతులకు ఇచ్చిన హామీల అమలుకు ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. వ్యవసాయ కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించి కూలి పెంచాలని కోరారు. రైతు కూలీల ఐక్యతతో ఉద్యమాలను బలోపేతం చేయాలని జిల్లా మండల స్థాయిలో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జక్కుల నరసింహ, ఏఐసిటియు రాష్ట్ర కార్యదర్శి రాయబండి పాండురంగం ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి ఏపూరి సోమన్న కుర్ర రవీందర్ గౌడ్ ప్రభాకర్ రెడ్డి వరికెల కిషన్ మానయ్య మోహన్ నాయక్ మారయ్య బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

టీచర్స్ ఎమ్మెల్సీ ఓటును వినియోగించుకున్న పిఆర్టియురాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మాతంగి ప్రభాకర్ రావు రత్నకుమారి దంపతులు

కోదాడ ఫిబ్రవరి 27 (సాక్ష్యం)
నల్లగొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా స్థానిక పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో కోదాడ పట్టణానికి

చెందిన పిఆర్టియురాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మాతంగి ప్రభాకర్ రావు రత్నకుమారి దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయులు సమస్యలే ఏజెండాగా,ఏ పార్టీకి సంబంధం లేకుండా టిఆర్టియు దూసుకుపోతుంది అన్నారు, విజయం జయపాల్ రెడ్డి దే అన్నారు,సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉపాధ్యాయులు సమస్యలే ఏజెండాగా ఏ పార్టీకి సంబంధం లేకుండా పిఆర్టియు దూసుకుపోతుంది, విజయం జయపాల్ రెడ్డికి అన్నారు, దంపతుల ఇద్దరం కోదాడ పట్టణంలో ఎమ్మెల్సీ ఓటును నియోగించుకోవడం మాకు ఎంతో సంతోషంగా ఉంది తెలిపారు.ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకున్నామని వారు తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యం

- చిన్నశంకరంపేట జడ్పీహైస్కూల్ లో ఓటును వేసిన ఎమ్మెల్యే
- గ్లోబల్ ప్రచారాలు, డబ్బులకు మేధావులు లొంగలేరు
- ప్రజాకురుక్షేత్రంలో ధర్మమే అభివృద్ధికి పట్టం కట్టనుంది
- మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

మెదక్ జిల్లా ప్రతినిధి
27 ఫిబ్రవరి సాక్ష్యం:
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన సంవత్సర కాలంలోనే అభివృద్ధిని చూసిన మేధావులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టబోనున్నారని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ స్పష్టం చేశారు. గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో తన ఓటు హక్కును చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని జడ్పీహైస్కూల్ లో ఓటు ను వేసి వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజేపి గ్లోబల్ ప్రచారంతో పాటు డబ్బులు పంచినప్పటికి మేధావులు ఎవరు కూడా లొంగలేరని ఆయన అన్నారు. అభివృద్ధిని చూసి ప్రజాకురుక్షేత్రంలో ధర్మమే అభివృద్ధికి పట్టం కట్టనుందని ఆయన జోస్యం చెప్పారు. అనంతరం మెదక్ పట్టణంలోని జూనియర్ కళాశాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించి అక్కడ ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలతో మాట్లాడారు. అనంతరం హావేళిఘణపురం మండలం, పాపన్నపేట మండలాల్లో పర్యటించిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించి అక్కడ ఉన్న నాయకులు, కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. ఈ

కార్యక్రమంలో మెదక్, పాపన్నపేట, చిన్నశంకరంపేట, హావేలిఘణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజిరెడ్డి, సాన సత్యనారాయణ, ఆవుల రాజిరెడ్డి, పరుశురాం, లక్కరు శ్రీనివాస్, నాగిరెడ్డి, శ్రీకాంత్, ప్రభాకర్ రెడ్డి, గోవింద్ నాయక్, శ్రీకాంత్ రెడ్డి, సూపిలతో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తాజా మున్సిపల్ చైర్మెన్ చంద్రపాల్, బొజ్జ పవన్, జీవన్ రావు, శ్రీనివాస్ చౌదరి, శంకర్, పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, తాజా మాజీ కౌన్సిలర్ లు చంద్రకళ, దాయర లింగం, దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, గోదల జ్యోతి క్రిష్ణ, స్వరూప ముదిరాజ్ మెదక్ జిల్లా కాంగ్రెస్ మహిళా జనరల్ సెక్రెటరీ , ప్రవీణ్ గౌడ్, శ్రీధర్, లక్ష్మినారాయణ గౌడ్, చంద్రబోస్, పోచేందర్, మున్నా, నాగరాజు, దయాసాగర్, డిజె రితీష్, సాదిక్, మైసన్, ఆదిల్ లతో పాటు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అడ్డంగా దొరికిన భార్య.. వివాహేతర బంధం కోసం బరితెగింపు

వివరాలు వెల్లడించిన వరంగల్ ఏసీపీ నందిరామ్ నాయక్

వరంగల్ ప్రతినిధి (సాక్ష్యం న్యూస్). వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తనే చంపించేందుకు ప్లాన్ వేసింది భార్య. ఇటీవల వరంగల్ వైద్యుడిపై హత్యాయత్నం కేసును మిస్సింగ్ కాలనీ పోలీసులు ఛేదించారు. డాక్టర్ భార్యే ప్రధాన సూత్రధారిగా తేల్చారు. నిందితురాలు గాదె ఫ్లోరా మరియా (వరంగల్), ఆమె ప్రియుడు ఏర్రోల్ల శామ్యూల్ (సంగారెడ్డి), వీరికి సహకరించిన ఏఆర్ కానిస్టేబుల్ మంచుకురి రాజ్ కుమార్ (సంగారెడ్డి)ని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. ఈమేరకు వరంగల్ ఏసీపీ నందిరామ్ నాయక్ కేసు వివరాలను వెల్లడించారు. వరంగల్ కు చెందిన డాక్టర్ సుమంత్ రెడ్డికి ఫ్లోరా మరియాతో 2016 లో ప్రేమ వివాహం జరిగింది. 2018లో సంగారెడ్డిలో సుమంత్ రెడ్డి బంధువుల విద్యాసంస్థలు ఉండగా వాటిని చూసుకోవడానికి అతని భార్య ఫ్లోరా మరియా, డాక్టర్ సుమంత్ రెడ్డి సంగారెడ్డికి షిఫ్ట్ అయ్యారు. అక్కడ డాక్టర్ సుమంత్ రెడ్డి సంగారెడ్డి పీహెచ్ సీలో కాంట్రాక్టు పద్ధతిన మెడికల్ ఆఫీసర్ గా పనిచేస్తుండగా, ఫ్లోరా స్కూల్లో టీచర్ గా పని చేస్తోంది.
ఫ్లోరా బరువు తగ్గడానికి సంగారెడ్డిలోని సిద్ధు జిమ్ సెంటర్ కి వెళ్తుండేది. జిమ్ సెంటర్లో కోచ్ గా పని చేస్తున్న ఏర్రోల్ల శామ్యూల్ పరిచయమయ్యాడు. పరిచయం

కాస్తా వివాహేతర బంధంగా మారింది. ఈ విషయం సుమంత్ రెడ్డికి తెలియడంతో కుటుంబలో గొడవలు మొదలయ్యాయి. దీంతో డాక్టర్ సుమంత్ రెడ్డి ఫ్యామిలీతో వరంగల్ కు మకాం మార్చారు. 2019లో ఫ్లోరా మరియా లెక్చరర్ ఉద్యోగం సాధించి జనగామ జిల్లాలోని పెంబర్తి సోషల్ వెల్ఫేర్ కాలేజీలో విధులు నిర్వహిస్తూ అక్కడే ఉండేవారు. తర్వాత కాలేజీ వరంగల్ లోనిరంగశాయిపేటకు మారడంతో డాక్టర్ సుమంత్ రెడ్డి వరంగల్ ని వాసవి కాలనీలో ఉంటూ కాజీపేటలో ప్రైవేట్ హాస్పిటల్ నడుపుకుంటూ ఉదయం వెళ్లి రాత్రి తన ఇంటికివస్తుండేవాడు.శ్యామూల్ ను మరిచిపోని ఫ్లోరా..ఫ్లోరా మరియా సంగారెడ్డిలో పరిచయమై శామ్యూల్ తో తరచుగా ఫోన్ లో మాట్లాడడం వీడియో కాల్స్ మాట్లాడడం డాక్టర్ సుమంత్ రెడ్డి లేని సమయంలో అతడిని ఇంటికి పిలిపించుకునేది. ఇది తెలుసుకున్న డాక్టర్ సుమంత్ రెడ్డి ఆమెను మందలించేవాడు . ఈ విషయంలో వారిద్దరి మధ్య తరుచుగా గొడవలు జరుగుతుండేవి. దీంతో ఫ్లోరా మరియా, శామ్యూల్ డాక్టర్ ను ఎలాగైనా అంతమొందించాలని నిర్ణయించుకున్నారు. శామ్యూల్ ఈ విషయాన్ని స్నేహితుడైన ఏఆర్ కానిస్టేబుల్ రాజ్ కుమార్ కు చెప్పాడు. డాక్టర్ సుమంత్ రెడ్డి హత్యకి సహకరిస్తే సంగారెడ్డిలో ఇల్లు కట్టిస్తానని చెప్పగా హెడ్ కానిస్టేబుల్ రాజ్ కుమార్ ఒప్పుకొన్నాడు.ఫ్లోరా మరియా 15 రోజుల క్రితం లక్ష రూపాయలను శామ్యూల్ కి పంపింది. అందులో నుంచి ఖర్చులకు రూ. 50 వేలు శామ్యూల్ తీసుకోని, మిగిలిన 50 వేలను ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ రాజ్ కుమార్ కు ఇచ్చాడు. ఈనెల 20వ తేదీన మధ్యాహ్నం సంగారెడ్డిలో సుత్తిని కొనుగోలు చేసి రాజకుమార్ రాయల్ ఎన్ ఫీల్డ్ మోటార్ సైకిల్ పై బయలుదేరి కాజీపేటకు వచ్చి ముందుగా వారు అనుకున్న ప్రకారం డాక్టర్ సుమంత్ రెడ్డిని హత్యచేసేందుకు సీసీ కెమెరాలు, జనసంచారం లేని చీకటి ప్రదేశాన్ని ఎంచుకున్నారు. సుమంత్ రెడ్డి రాత్రి తన క్లినిక్ ముగించుకొని కారులో బట్టుపల్లి రోడ్డు నుంచి రంగాశాయపేట వెళ్తున్న క్రమంలో వెనుకే వచ్చిన శామ్యూల్, రాజ్ కుమార్ డాక్టర్ సుమంత్ రెడ్డి కారును ఆపి విచక్షణారహితంగా కొట్టి గాయపర్చారు.చనిపోయాడని భావించి అక్కడి నుంచి వారు పారిపోయారు. డాక్టర్ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఈ కేసును వరంగల్ ఏసీపీ నంది రామ్ ఆధ్వర్యంలో మిల్స్ కాలనీ సీఐ వెంకటరత్నం దర్యాప్తు చేసి ప్రత్యక బృందాలుగా ఏర్పడి నిందితులను అరెస్ట్ చేశారు

కాకతీయ పురస్కారం అందుకున్న స్విమ్మర్ రాజు

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్) :
బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ వరంగల్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు)కాకతీయ పురస్కారం అందుకున్నారు.
హనుమకొండ, బాలసముద్రం, హయగ్రీవాచారి మైదానంలో ఇండస్ ఫౌండేషన్ వరంగల్ చైర్మన్, ఫౌండర్ ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో కళా రాజధాని, చారిత్రక ఓరుగల్లు కేంద్రంగా ఆధ్యాత్మిక, సంస్కృతిక, కాకతీయ కళవైభవాలనుహాప్రోత్సహించాలనే ముఖ్య ఉద్దేశంతో గత 5 సంవత్సరాలుగా మహాశివరాత్రి పర్వదినాన ఆధ్యాత్మిక సంస్కృతిక సమ్మేళనంలో కాకతీయ సామ్రాజ్యం, శివ తత్వానికి ప్రతీక, ప్రతిష్టాత్మకమైన "కాకతీయ పురస్కారం" ను వివిధ రంగాలలో ప్రతిభను కనపరుస్తూ, సమాజంలో ఆదర్శంగా ఉంటూ, స్ఫూర్తి నింపుతూ మన ఓరుగల్లు వైభవాన్ని, తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేస్తున్న వారికి " కాకతీయ పురస్కారం " పేరు మీద అవార్డ్స్ అందిస్తున్నారు.
వరంగల్ జిల్లా, ఖానాపురం మండలం, రాగంపేట గ్రామానికి చెందిన కన్నె కుమారస్వామి - రమనీల దంపతుల పెద్ద కుమారుడు వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సిటీ ఆర్మ్డ్ రిజర్వు (ఏ.ఆర్) పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న, బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు). గత 20 సంవత్సరాలుగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టాడు. ఈసందర్భంగా స్విమ్మర్ రాజు మాట్లాడుతూ స్వయంగా 36సార్లు రక్తదానం చేయడం, తలసేమియా చిన్నారుల కోసం 64 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం, ఇప్పటి వరకు అత్యవసర సమయంలో ఉన్న వారికి 17,834 మందికి ఉ

చితంగా రక్తం అందించడం, 5రాష్ట్రాలలో రక్తదాన పై అవగాహన కల్పించడం, దీనితోపాటు అన్నదానం, అవయవదానం, విద్యాదానం, హరితహారం, స్వచ్ఛ - భారత్, కరోనా (కోవిడ్ - 19) కష్టకాలంలో 235 మందికి ప్లాస్మాదానం చేయడం, వృద్ధాశ్రమలకు ఆర్థిక సహాయం,హొ జాతీయస్థాయి స్విమ్మింగ్ క్రీడలలో పాల్గొని,హో2009 సంవత్సరంలో స్పోర్ట్స్ కోటాలో పోలీస్ కానిస్టేబుల్ గా ఉద్యోగం సాధించి, పోలీస్ శాఖలో ఉద్యోగం చేస్తూనే, రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడలు స్విమ్మింగ్ విభాగంలో 7 పతకాలు సాధించడం జరిగింది. నాకు సామాజిక సేవా , క్రీడా విభాగంలో ఈ పురస్కారం రావడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఇండస్ ఫౌండేషన్ వరంగల్ చైర్మన్, ఫౌండర్ ఏనుగుల రాకేష్ రెడ్డి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా " కాకతీయ పురస్కారం - 2025 " ను ప్రత్యేకంగా నా యొక్క భార్య " కన్నె మమత " తో ఈ అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.
ఇంత అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించిన ఇండస్ ఫౌండేషన్ వరంగల్ చైర్మన్, ఫౌండర్ ఏనుగుల రాకేష్ రెడ్డి, పురుషోత్తంకు, ఇండస్ ఫౌండేషన్ టీం సభ్యులందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదేవిధంగా నాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ, ప్రోత్సహిస్తున్న నా యొక్క కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, నా యొక్క గురువులకు, వరంగల్ పోలీస్ శాఖ వారికి, రక్తదాతలకు,హొయువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

కాపుగల్లు లో ఘనంగా మహా శివరాత్రి సంబురాలు.

కోదాడ ఫిబ్రవరి 27 (సాక్ష్యం)
కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రముఖ వ్యాపారవేత్త బి ఆర్ యస్ నాయకులు దొంతగాని అప్పారావు చేతులమీదుగా అందించారు.ప్రతీ సంవత్సరం నిర్వహించే భద్రకాళి అమ్మవారి

రంగం కార్యక్రమం లో కొండాపురం గ్రామానికి చెందిన సిరి బోనం భద్రకాళి వేషధారణలో భక్తులకు భవిష్యవాణి చెప్పారు.అనంతరం హర్షత్ ప్రియాంక డాన్స్ మాస్టర్స్ చే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

వాలీబాల్ ప్రథమ బహుమతి గణపవరపు సాయి టీం.రెండవ బహుమతి స్నేహ యూత్ మూడవ బహుమతి గోపి టీం స్లో బైక్ రేస్ మొదటి బహుమతి మీగడ వీరయ్య సెకండ్ బాలెబోయిన భార్గవ్ మూడవ బహుమతి వెంకటసాయి ముగ్గులపోటీలలో ప్రథమ బహుమతి దొంగల త్రివేణి గెలుచుకున్నారు.

అంగరంగ వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణం

కోదాడ ఫిబ్రవరి 27 (సాక్ష్యం)
కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలోని ప్రాచీన భ్రమరాంబా సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో మహా శివరాత్రి వేడుకలలో భాగంగా పార్వతీ పరమేశ్వర కళ్యాణం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకులు రెంటాల పుల్లేశ్వర శర్మ, వేదపండితులు కొంకపాక పురుషోత్తమ శర్మ, మహంకాళి రాకేశ్ శర్మ, ముదుంబ విష్ణు, లక్ష్మణాచార్య మంత్రాలతో, వ్యాఖ్యానంతో కన్నుల పండువగా జరిపారు. స్వామివార్లకు నూతన పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను యాదా శ్రీనివాసరావు-మీనా, ఉపేందర్-సంగీత, గుండపనేని వెంకట సత్యనారాయణ - సునీత, కుక్కడపు కోటేశ్వరరావు - కవిత దంపతులు అందజేశారు. వేణుగోపాలస్వామి దేవాలయం చైర్మన్ అమరనాయని వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, కోదాడ సొసైటీ డైరెక్టర్ బుడిగె నాని, గుండపనేని ప్రభాకరరావు దేవాలయ కమిటీ సభ్యులు నందుల శాస్త్రి, వేంకటేశ్వర్లు, సత్యనారాయణ, వీరబాబు కోటేశ్వరరావు, మధు, కొండలు, యాదగిరి,

జైలు సెల్‌లో ఒంటరిగా ఉండలేను

తోడుగా మరో ఖైదీని పంపించండి

కోర్టులో జడ్జికి విన్నవించిన వంశీ

వార్డెన్‌ను ఏర్పాటు చేసామన్నప్రభుత్వం

విజయవాడ,ఫిబ్రవరి27(సాక్ష్యం):
వైకాపా నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ 3 రోజుల పోలీసు కస్టడీ ముగియడంతో విజయవాడ కోర్టులో హాజరుపర్చారు. ఈ సందర్భంగా వంశీ కోర్టులో కీలక వ్యాఖ్యలు చేశారు. జైలులోని సెల్‌లో తనను ఒంటరిగా ఉంచారని న్యాయమూర్తి దృష్టికి తెచ్చారు. తనకు ఆస్తమా సమస్య ఉందని, ఆరోగ్య సమస్య వస్తే ఇబ్బందని తెలిపారు. తనతో పాటు సెల్‌లో మరొకరిని ఉంచాలని, భద్రతా పరంగా తనకు ఇబ్బంది లేదని కోర్టును కోరారు. ఇప్పటికే వంశీకి దగ్గరలో అటెండర్ సౌకర్యం కల్పించారు కదా అని న్యాయమూర్తి అడిగారు. సెల్‌లో మరొకరిని ఉంచేందుకు ఇన్‌ఛార్జి జడ్జిగా తాను ఆదేశించలేనని న్యాయమూర్తి తెలిపారు. సెల్‌లో ఏమైనా జరిగితే అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందని న్యాయమూర్తి వ్యాఖ్యానించినట్టు సమాచారం. సెల్ మార్పు కోసం శుక్రవారం రెగ్యులర్ కోర్టులో మెమో దాఖలు చేయాలని వంశీ తరపు న్యాయవాదికి సూచించారు. సెల్ పద్ద వార్డెన్‌ను ఉంచాలని జైలు సూపరింటెండెంట్‌కు ఆదేశాలు జారీ చేశారు. వంశీ భద్రత దృష్ట్యా సెల్‌లో ఒంటరిగా ఉంచామని ప్రభుత్వ న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. ఆరోగ్య పరిశీలనకు వార్డెన్‌ను ఏర్పాటు చేసేందుకు అభ్యంతరం లేదని తెలిపారు. అనంతరం విజయవాడ జిల్లా జైలుకు తరలించారు. సత్యవర్ధన్‌ను బెదిరించి కేసు తారుమారు చేయాలని చూశారని విజయవాడ సెంట్రల్ ఏసీపీ దామోదర్ తెలిపారు. వంశీ, అతని అనుచరులు సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసినట్లు ఆధారాలు ఉన్నాయన్నారు. సీసీ కెమెరా ఫుటేజీ, సాంకేతిక ఆధారాలు సేకరించాం. కోర్టు ఆదేశాలతో వంశీని 3 రోజులు ప్రశ్నించాం. కొన్నింటికి ఔనని.. మరి కొన్ని ప్రశ్నలకు జవాబివ్వలేదు. కనిపించని ఫోన్ గురించి అడిగితే తెలియదన్నారు. ఈనెల 12న హైదరాబాద్ నుంచి వచ్చి జగన్‌ను కలిసినట్టు వంశీ అంగీకరించారు. మాకు ఇంకా పూర్తి సమాచారం రావాల్సి ఉంది. మరోసారి వంశీతో పాటు ఇతర నిందితులను కస్టడీకి కోరుతూ పిటిషన్ వేస్తామని ఏసీపీ తెలిపారు.

నేడు ఎపి కేబినేట్ భేటీ

బడ్జెట్‌కు లాంఛనంగా ఆమోదం

అమరావతి,ఫిబ్రవరి27(సాక్ష్యం):
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో 2025-26వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ ను చంద్రబాబు సర్కార్ ప్రవేశ పెట్టనుంది. ఎన్నికలు ముగిసిన తర్వాత పూర్తి స్థాయిలో ఈ బడ్జెట్ ప్రవేశ పెట్టనుంది. ఇందులో భాగంగా శుక్రవారం జరిగే కేబినేట్ సమావేశం బడ్జెట్‌కు లాంఛనంగా ఆమోదం తెలుపనుంది. ఈ మేరకు ఉదయం 9 గంటలకు ఏపీ కేబినేట్ సమావేశం జరగనుంది. ఈ మంత్రి మండలి సమావేశంలో దీనికి ఆమోదం తెలువుతుంది. ఆ తర్వాత ఉదయం 10 గంటలకు శాసన సభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. వ్యవసాయ బడ్జెట్‌ను మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రవేశ పెట్టనున్నారు. కౌన్సిల్ లో మంత్రి కొల్లు రవీంద్ర బడ్జెట్ ను ప్రవేశ పెట్టనుండగా.. వ్యవసాయ బ్జడెట్ ను మంత్రి పొంగూరు నారాయణ ప్రవేశ పెట్టనున్నారు.

కొమరవోలు గ్రామస్థులతో బాలయ్య దురుసు ప్రవర్తన

విజయవాడ,ఫిబ్రవరి27(సాక్ష్యం): కృష్ణా జిల్లాలోని తన స్వగ్రామం నిమ్మకూరులో సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా కొమరవోలు గ్రామస్థులు బాలకృష్ణతో ఫొటోలు దిగేందుకు ఎగబడగా.. వారిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమయంలోనే ' మా గ్రామాన్ని పట్టించుకోరా' అని ఆ గ్రామస్తులు ప్రశ్నించగా.. దీనిపై బాలకృష్ణ మాట్లాడుతూ.. పట్టించుకోను.. ఫోటోలు దిగారుగా.. ఇక వెళ్ళండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొమరవోలు గ్రామమా అదెక్కడ అని వ్యంగంగా మాట్లాడారు. కొమరవోలు గ్రామానికి ఈ జన్మలో రాను. వాళ్లు లింగాయత్తులు.. వాళ్లను పట్టించుకోవాల్సిన అవసరం లేదు అని వ్యంగాస్త్రాలు సందించారు. అయితే, బాలకృష్ణ మాతృమూర్తి బసవతారకం స్వగ్రామం కొమరవోలు గ్రామమే. తన కన్నతల్లి స్వగ్రామస్తులపైనే బాలకృష్ణ మండిపడడం హాట్ టాపిక్ అయింది. బాలకృష్ణ తీరుపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

భవన నిర్మాణాలకు మార్గదర్శకాలు జారీ

అమరావతి,ఫిబ్రవరి27(సాక్ష్యం): రాష్ట్రంలో అనధికార, అక్రమ నిర్మాణాలకు సంబంధించి పురపాలకశాఖ మార్గదర్శకాలను విడుదల చేసింది. అన్ని రాష్ట్రాలకు ఇటీవల సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలతో తాజా మార్గదర్శకాలు జారీ అయ్యాయి. ఈమేరకు పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆక్యుపేషన్ సర్టిఫికెట్‌పై భవన యజమానుల వద్ద అండర్ టేకింగ్ తీసుకోవాల్సి ఉంటుంది. ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఉంటేనే భవనాల్లోకి వచ్చేలా చూడాలి. నిర్మాణం పూర్తయ్యే వరకు ప్లాన్ ప్రదర్శించేలా చర్యలు చేపట్టాలి. ఎప్పటికప్పుడు అధికారులు బిల్డింగ్ ప్లాన్, నిర్మాణాన్ని తనిఖీ చేయాలి. డీవియేషన్ సరిచేసే వరకు ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఇవ్వొద్దు. డీవియేషన్ ఉన్న నిర్మాణాలకు ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఇస్తే చర్యలు తప్పవు. నివాసయోగ్య ధ్రువపత్రం ఇస్తేనే తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలి. అక్రమ నిర్మాణాలకు ట్రేడ్, బిజినెస్ లైసెన్స్‌లు జారీ చేయొద్దన స్పష్టం చేశారు. జోనల్ ప్లాన్‌లోనూ డీవియోషన్ లేకుండా నిర్మాణాలు ఉండేలా చూడాలి.నివాసయోగ్య పత్రం చూశాకే బ్యాంకులు నిర్మాణాలపై రుణాలు ఇవ్వాలని నిర్దేశించారు.

ముగిసిన వల్లభనేని వంశీ పోలీస్ కస్టడీ

విజయవాడ,ఫిబ్రవరి27(సాక్ష్యం): వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పోలీసు కస్టడీ ముగిసింది. మూడు రోజుల కస్టడీకి కోర్టు అనుమతించడంతో కృష్ణలంక పీఎస్‌లో పటమట పోలీసులు ఆయన్ను విచారించారు. చివరిరోజు విచారణ ముగిసిన అనంతరం వంశీని విజయవాడ జీజీహెచ్‌కు తరలించి వైద్యపరీక్షలు చేయించారు. కస్టడీలో వంశీతో పాటు మరో ఇద్దరు నిందితులు లక్ష్మీపతి, శివరామకృష్ణను పోలీసులు విచారించారు. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ప్రమేయం ఉన్నవారిపై ఆరా తీశారు. వంశీ చెబితేనే సత్యవర్ధన్‌ను తీసుకెళ్లినట్లు మిగతా నిందితులు చెప్పినట్లు సమాచారం. తనకేమీ తెలియదని పోలీసుల విచారణలో వంశీ పదేపదే చెప్పినట్లు తెలిసింది. దీంతో మరోసారి ఆయన్ను కస్టడీకి తీసుకుని విచారించాలని భావిస్తున్నారు.

అక్రమాలకు తెగించిన అధికార టిడిపి

స్వతంత్ర అభ్యర్థి కె.ఎస్ లక్ష్మణరావు విమర్శలు
పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ప్రత్తిపాటి

గుంటూరు,ఫిబ్రవరి27(సాక్ష్యం): కృష్ణా, గుంటూరు జిల్లాల శాసనమండలి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ అక్రమాలకు తెగబడిందని స్వతంత్ర అభ్యర్థి కె.ఎస్ లక్ష్మణరావు తీవ్రంగా విమర్శించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ' ముఖ్యంగా పల్నాడు ప్రాంతంలోని దుర్గి, బెల్లంకొండతో పాటు మరికొన్ని మండలాల్లోని కొన్ని బూత్‌లలో మా ఏజెంట్లను బయటకు పంపారు. ఇదేమి న్యాయం అని అడిగితే సమాధానం లేదన్నారు. మీకు చేతనైతే తలపడండి.. అంతేగాని, ఏజెంట్లను అలా బయటకు పంపడం ఏంటన్నారు. తెనాలిలో మున్సిపల్ హైస్కూల్‌లోని ఏడు బూత్‌లలో కోగంటి శివయ్య అనే వ్యక్తి పెద్ద ఎత్తున దొంగ ఓట్లు వేసేందుకు ప్రయత్నం చేసారు. మంగళగిరిలో కూడా ఆ విధంగానే జరుగుతోంది. అధికార పార్టీ వాళ్లు గేటు దాకా వచ్చి ప్రచారం చేసుకుంటున్నారు. మేము ప్రచారం చేసుకోకూడదా అని నిలదీసారు. వీటన్నింటిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయబోతున్నట్లు వెల్లడించారు. ప్రజల మద్దతు, గ్రాడ్యుయేట్‌ల మద్దతు పొందండి. వారి మద్దతు పొందలేకపోవడంతో జావగారిపోయి ఇలాంటి పద్ధతులకు పాల్పడుతున్నారు. వీటిని మేం ఖండిస్తున్నాం. అధికార పార్టీ పాల్పడుతున్న ప్రజాస్వామ్య వ్యతిరేక పద్ధతులపై ఎన్నికల సంఘం అధికారి వివేక్ యాదవ్‌కి, ఆర్‌వో, జిల్లా కలెక్టర్, ఎస్పీ లకు కూడా ఫిర్యాదు చేశాం. రాబోయే మూడు నాలుగు గంటల్లో ఎన్నికలు క్రమపద్ధతిలో నిర్వహించాలని మేం డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఇదిలావుంటే ఎంఎల్ సి ఎన్నికల సందర్భంగా ఓటింగ్ సరళిని పరిశీలించేందుకు పోలింగ్ కేంద్రాల వద్దకు కూటమి నేతలు చేరుకున్నారు. చిలకలూరిపేటలో ఆర్వీఎస్ సీబీఎస్ హైస్కూల్లోని పోలింగ్ బూత్ లను శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పరిశీలించి అనంతరం ఎక్కువ శాతం ఓట్లు పోలయ్యేలా శ్రద్ధ వహించాలని కార్యకర్తలకు సూచనలు చేశారు.

విశాఖ గీతంలో 5,6 తేదీల్లో కెరీర్ ఫెయిర్

పదివేల ఉద్యోగాల కల్పన లక్ష్యం: లోకేశ్

అమరావతి,ఫిబ్రవరి27(సాక్ష్యం): నిరుద్యోగులకు మంత్రి నారా లోకేశ్ శుభవార్త చెప్పారు. మార్చి 5, 6 తేదీల్లో విశాఖలోని గీతం విశ్వవిద్యాలయం వేదికగా కెరీర్ ఫెయిర్ ఉంటుందని లోకేశ్ తెలిపారు. విశాఖలోని గీతం వర్సిటీ వేదికగా నిర్వహించే అతిపెద్ద కెరీర్ ఫెయిర్‌లో భాగస్వాములు కావాలని కోరారు. 49 అగ్రశ్రేణి ఐటీ, ఐటీ ఆధారిత కంపెనీల్లో 10వేల ఉద్యోగావకాశాలను కల్పించడమే లక్ష్యంగా ఈ కెరీర్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు 'ఎక్స్'లో పేర్కొన్నారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఆయన గురువారం సాయంత్రం విడుదల చేశారు. ఏపీ ఉన్నత విద్యామండలి, ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థతో కలిసి నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ ఈ మేళా నిర్వహిస్తోంది. 2004, 2025 పాస్‌అవుట్ (టెక్, ఆర్ట్స్, సైన్స్, ఐటీఐ, పాలిటెక్నిక్ అండ్ డిప్లమా) విద్యార్థులు దీనికి అర్హులు. తొలుత వచ్చిన వారికి తొలి ప్రాధాన్యం ప్రాతిపదికగా ఈ కెరీర్ ఫెయిర్ సాగుతుంది. అభ్యర్థులు మార్చి 3లోగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్లు చేసుకోవాలి. భవిష్యత్తును తీర్చిదిద్దే ఈ అవకాశాన్ని యువత మిస్ చేసుకోవద్దని లోకేశ్ సూచించారు.

ప్రశ్నార్థకంగా ప్రముఖమైన భాషల మనుగడ

తెలుగు భాషని కాపాడుకోవలసిన బాధ్యత అందరిది
అంతర్జాతీయ తెలుగుభాషా సమావేశాల్లో వక్తల వెల్లడి

తిరుపతి,ఫిబ్రవరి27(సాక్ష్యం): ప్రపంచంలోనే ప్రముఖమైన భాషల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని, అందులో తెలుగు భాష ప్రాముఖ్యత కూడా రోజురోజుకి తగ్గిపోతుందని, తెలుగు భాషని కాపాడుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని, తెలుగు భాషాభివృద్ధికి సమష్టి కృషి చేయవలసిన అవసరం ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ, ప్రాచ్య పరిశోధనా సంస్థ, తెలుగు సంపద, బెంగళూరు సంయుక్తంగా

నిర్వహించిన మూడవ అంతర్జాతీయ తెలుగు భాషా సమావేశాలు తిరుపతిలో ఎస్వీయూలోని సేనెట్ హాల్లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య అప్పారావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయం వేదికగా ఇటువంటి గొప్ప సదస్సు నిర్వహించుకోవడం మంచి పరిణామమని, భారతీయ భాషల్లో తెలుగు విశిష్టతను కలిగిందని అన్నారు. తెలుగుదనం తగ్గి , ఆంగ్లత్వ పోకడలు సినిమా, మీడియాలో పెరిగాయని వాటిపై అర్థవంతమైన చర్చ జరగాలని ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయంలో తెలుగు భాషా సాహిత్య రంగాలపై విస్తృత పరిశోధనలు సాగాయని తెలిపారు. పూర్వ శాసన మండలి సభ్యులు వితపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విదేశీ భాషల పట్ల వ్యామోహం పెరుగుతూ ఉందన్నారు. తెలుగు భాష అంతరిస్తూ ఉందనే విషయం సత్య దూరమైనదని చెప్పారు. ప్రపంచ సాహిత్య ప్రమాణాలకు ఏ మాత్రం తీసిపోని తెలుగు రచనలు ఉన్నాయని అన్నారు. ఉన్నవ లక్ష్మీనారాయణ మాలపల్లి నవల, గురజాడ అప్పారావు కన్యాశుల్కం నాటకం ఇందుకు నిదర్శనమని వివరించారు. తెలుగులో కథకు ఇప్పటికీ ఆదరణ ఎక్కువగా ఉందన్నారు. వారానికి సుమారు వంద కొత్త కథలు పత్రికల్లో ప్రచురితమవుతున్నాయని తెలిపారు. కీలకోపన్యాసం చేసిన హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యులు గారపాటి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ బోధన, అధికారిక కార్యకలాపాల్లో తెలుగు ప్రాధాన్యం పెరగాలన్నారు. భాషా సంబంధ పరిశోధనలు విశ్వవిద్యాలయాల్లో మరింతగా సాగాలని కోరుకున్నారు. ఆంగ్ల మాధ్యమంలో బోధన శాశ్వత పరిష్కారం కాదని , డిగ్రీలో ఒక సంవత్సరం మాత్రమే తెలుగు చదువుకునే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు భాషా పరిశోధకులు స.వెం. రమేశ్ మాట్లాడుతూ తెలుగు సమాజానికి వెలుపల తెలుగు భాష వివిధ కళా రూపాలు, ఆచారాలూ సంప్రదాయాల రూపంలో కనిపిస్తుందన్నారు. తమిళనాడు, శ్రీలంక వంటి మిగతా రాష్ట్రాల్లోనూ, మిగతా దేశాల్లోనూ తెలుగు వెలుగు కనబడుతూ ఉందన్నారు. అసలైన తెలుగు భాషా సంపద ఇదేనని తెలిపారు. తెలుగు భాషను కాపాడుతున్నదంతా సామాన్య నిజమేనని చెప్పారు. శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యులు శలాక రఘునాథ శర్మ మాట్లాడుతూ ధారణ శక్తి వల్ల చురుగ్గా ఆలోచిస్తారని, తెలుగు పద్యాలు అలాంటి ధారణకు సహకరిస్తాయని తెలిపారు. సదస్సులో భాగంగా అన్నమయ్య భవన్ తిరుపతి ఆర్ట్స్ సొసైటీ వారు 30 మంది చిత్రకారులతో రూపొందించిన 100 వందకు పైగా చిత్రాలను ప్రదర్శించారు. అందరినీ ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమాన్ని సదస్సు సంచాలకులు ఆచార్య ఆర్. రాజేశ్వరమ్మ, నిర్వహణ కార్యదర్శి ఆచార్య పీసీ వేంకటేశ్వర్లు, సలహాదారు డాక్టర్ రేమిళ్ల మూర్తి నిర్వహించారు. వివిధ విశ్వవిద్యాలయాల ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు,పలువురు తెలుగు రచయితలు, భాషాభిమానులు పాల్గొన్నారు.

మార్చి 1 నుంచి ఇంటర్ పరీక్షలు

భారీగా ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం

అమరావతిఫిబ్రవరి27(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ రెగ్యులర్, ఓపెన్ స్కూల్ సొసైటీ ఇంటర్ పరీక్షలు మార్చి నుంచి ప్రారంభంకానున్నాయి. మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు రెగ్యులర్ ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయి. ఇందులో మార్చి 1 నుంచి 19 వరకు ఫస్ట్ ఇయర్, మార్చి 3 నుంచి 20 వరకు సెకండ్ ఇయర్ పరీక్షలు నిర్వహించనున్నారు. మొత్తం 26 జిల్లాల్లో దాదాపు 10,58,892 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారు. ఓపెన్ స్కూల్ సొసైటీ ఇంటర్ పరీక్షలు మార్చి 3 నుంచి 15 వరకు జరగనున్నాయి.పరీక్షాకేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకోవడానికి వీలుగా విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు నడపనున్నారు. విద్యుత్తు అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేయనున్నారు. ప్రశ్నపత్రాలను పోలీసు అధికారుల సమక్షంలో భద్రపరిచి.. ఎలాంటి లీకేజీలకు తావులేకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు విద్యార్థులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టడంతో పాటు ప్రతి కేంద్రంలో మౌలిక వసతులు సదుపాయాలను అధికారులు పూర్తి చేశారు.

అయితే ఈ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను కూడా ఇప్పటికే ఇంటర్ బోర్డు జారీ చేసింది. హాల్‌టికెట్లను విద్యార్థులే నేరుగా ఆన్‌లైన్ నుంచి డౌన్‌లోడ్ చేసుకునే అవకాశాన్ని ఈ పర్యాయం రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. మరోవైపు పరీక్షల నిర్వహణకు అధికారులు అన్ని జిల్లాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రెగ్యులర్ ఇంటర్ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1535 కేంద్రాలను ఏర్పాట్లు చేయగా.. అందులో 68 సెంటర్లను సున్నిత, 36 కేంద్రాలను అతి సున్నితమైనవిగా అధికారులు గుర్తించారు. వీటన్నింటిలో సీసీకెమెరాలను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాలను సీసీ కెమెరాలతో అనుసంధానించి అమరావతిలోని చీఫ్ సూపరింటెండెంట్ లైవ్ స్ట్రీమింగ్‌లో పర్యవేక్షించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. పరీక్షలు జరిగే రోజుల్లో పరీక్ష కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144వ సెక్షన్ విధించనున్నారు. అలాగే చుట్టుపక్కల ఉండే జిరాక్స్ సెంటర్లు, ఇంటర్ నెట్ కేంద్రాలు పూర్తిగా మూసేలా అధికారులు చర్యలు చేపట్టారు.

పరీక్షల నిర్వహణలో ఫిర్యాదుల స్వీకరణకు కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నంబరు 18004251531 ఏర్పాటు చేశారు. అన్ని జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లను కూడా నెలకొల్పనున్నారు..పరీక్ష కేంద్రాల్లోకి ఎట్టిపరిస్థితుల్లోనూ మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించేది లేదని ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది. విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు కూడా మొబైల్ ఫోన్లను పరీక్ష కేంద్రానికి బయటే వదిలేసి వెళ్లాల్సి ఉంటుందని పేర్కొంది.

ఓటు వేసిన ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

గుంటూరు,ఫిబ్రవరి27(సాక్ష్యం): ఎమ్మెల్సీ కే.ఎస్.లక్ష్మణరావు గుజానగుల్ల పాలిటెక్నిక్ కళాశాల పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కొన్ని కేంద్రాలలో మా ఏజంట్లను అడ్డుకుంటున్నారని తెలిపారు. పట్ట భద్రులంతా తప్పకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. కొన్ని కేంద్రాలలో మా ఏజంట్లను అడ్డుకుంటున్నారని..ఇది అప్రజాస్వామికం అని అన్నారు. అమరావతి, పెదకూరపాడు, చుండూరు మండలాల్లో మా ఏజెంట్లను పోలింగ్ బూత్లలో కూర్చోవద్దని బెదిరిస్తున్నారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. . తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఓటేసిన చంద్రబాబు, లోకేశ్

అమరావతి,ఫిబ్రవరి27(సాక్ష్యం): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏపీ సీఎం చంద్రబాబు , మంత్రి నారా లోకేశ్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల స్థానానికి గురువారం ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉండవల్లిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రం వద్దకు చంద్రబాబు, లోకేశ్ చేరుకుని ఓటు వేశారు. ఈ ఎమ్మెల్సీ స్థానంలో మొత్తం 25 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. వీరిలో ఆలపాటి రాజేంద్రప్రసాద్ (కూటమి) కేఎస్ లక్ష్మణరావు (పీడీఎఫ్) మధ్య ప్రధాన పోటీ నెలకొంది.

నేరస్థులను వదిలి..విపక్ష నేతల అరెస్ట్

కూటమి ప్రభుత్వానికి కాలం దగ్గర పడింది
విజయవాడ పోలీసుల నోటీసులపై గోరంట్ల మాధవ్

అనంతపురం,ఫిబ్రవరి27(సాక్ష్యం): నేరం చేసిన వారిని వదిలిపెట్టి.. ప్రతిపక్షాలను అరెస్ట్ చేసే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చూడుతోందని హిందూపురం మాజీ ఎంపీ, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గోరంట్ల మాధవ్ ఆరోపించారు. అందుకు ఈ ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలో అతి త్వరలో మీ చేష్టలు, అక్రమ కేసులకు అంతర్యుద్ధం రావడానికి ఎంతో దూరం లేదన్నారు. హిందూపురం మాజీ ఎంపి గోరంట్ల మాధవ్ నివాసానికి విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు వెళ్లారు. ఆయనకు సెక్షన్ 35 బీఎన్ఎస్ఎస్ కింద పోలీసులు నోటీసులు అందజేశారు. మార్చి 5వ తేదీన సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు హాజరు కావాలని గోరంట్ల మాధవ్‌కు ఆ నోటీసుల్లో స్పష్టం చేశారు. 2024, నవంబర్ 2 తేదీన సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో మహిళా కమిషన్ మాజీ చైర్మన్ వాసిరెడ్డి పద్మ ఫిర్యాదు చేశారు. దీంతో ఆయనపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఓ ఇంటర్వ్యూలో ఫోక్సో కేసులో బాధితురాలి పేరు గోరంట్ల మాధవ్ చెప్పారంటూ ఆయనపై కేసు నమోదు చేశారు. విజయవాడ పోలీసులు జారీ చేసిన నోటీసులపై మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ స్పందించారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగానే తాను ఈ వ్యాఖ్యలు చేశానని స్పష్టం చేశారు. దీనిని కూటమి ప్రభుత్వంలోని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మైండ్‌లో పెట్టుకోవాలని సూచించారు. రాజ్యాంగం ప్రసాదించిన భావప్రకటన స్వేచ్ఛను హరిస్తున్నారంటూ కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. విజయవాడ పోలీసులు ఇచ్చిన నోటీసులు తీసుకున్నానన్నారు. మార్చి ఐదో తేదీన హాజరు కావాలని చెప్పారని.. న్యాయవాదుల సలహా తీసుకొని పోలీసుల విచారణకు వెళ్తానన్నారు. అయితే ప్రింట్ మీడియాలో సోషల్ మీడియాలో వచ్చిన పేర్లను మాత్రమే తాను ప్రస్తావించానన్నారు. దీనిపై కేసు నమోదు చేసి అసలు ముద్దాయిలను వదిలిపట్టారని గోరంట్ల మాధవ్ మండిపడ్డారు.

క్రెడిబిలిటీ కోల్పోయిన కూటమి ప్రభుత్వం

అమరావతి,ఫిబ్రవరి27(సాక్ష్యం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్రెడిబిలిటీ కోల్పోయింది అని మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ అన్నారు. ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం అనేక వాగ్దానాలు ఇచ్చారు.. తొమ్మిది నెలల పాలనలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మోసం అర్థమైపోయిందన్నారు. ఈ ప్రభుత్వం కక్ష సాధింపులకు మాత్రమే పూర్తి సమయం వెచ్చిస్తుంది.. ప్రజలు ప్రభుత్వానికి అధికారం ఇచ్చింది.. కేవలం కక్ష సాధింపు కోసమేనా అని ఆయన ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వం రూ. 14 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని చెప్పిన తర్వాత ఏడు లక్షలు కోట్లకు మాట మార్చారు.. చంద్రబాబు అబద్దాల కోరు అని మళ్లీ నిరూపితమైంది.. తిరుమల లడ్డూను పరీక్షించకుండా కల్తీ జరిగిందని ప్రభుత్వం ఎలా చెప్పింది.. అధికారం అనే అతి పెద్ద బాధ్యతను విస్మరించి ప్రభుత్వం పాలను చేస్తుంది అని చెల్లుబోయిన వేణు పేర్కొన్నారు. ఇక, ఇచ్చిన అబద్ధపు హామీలను నెరవేర్చకుండా వాటిని కప్పి పుచ్చుకునేందుకు మరిన్ని అబద్దాలు చెబుతున్నారు అని మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు ఆరోపించారు. కక్ష సాధింపులే మీ సాంప్రదాయమా.. బీఎన్ఎస్ సెక్షన్ 111 ఈ కేసుకు ఎలా అన్వయిస్తారు అని అడిగారు.

గ్రామ సచివాలయాల్లో మిగులు సిబ్బంది గుర్తింపు

క్షేతస్థాయిలో విజన్ అమలు యంత్రాంగంలో భర్తీకి కసరత్తు

అమరావతి,ఫిబ్రవరి27(సాక్ష్యం):
స్వర్ణాంధ్ర విజన్ -2047 అమలు దిశలో రాష్ట్రప్రభుత్వం జోరుగా కసరత్తు చేస్తోంది. దీనిలో భాగంగా ఇప్పటికే గ్రామ, వార్డు సచివాలయాల్లో మిగులు సిబ్బందిని గుర్తించింది. వీరిని క్షేతస్థాయిలో విజన్ అమలు యంత్రాంగంగా వినియోగించుకోవాలని భావిస్తోంది. ఎక్కడ అవసరమో అక్కడ పనిచేయించడం లక్ష్యంగా కసరత్తు చేస్తున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 15,498 మందిని మిగులు ఉద్యోగులు ఉన్నట్లు ప్రభుత్వం లెక్కలు తేల్చింది. ఇందులో గ్రామ సచివాలయాల్లో 12,126 మంది, వార్డు సచివాలయాల్లో 3,372మంది మిగులు ఉద్యోగులు ఉన్నట్లు సమాచారం. గ్రామ సచివాలయాల్లో మిగులు ఉద్యోగుల్లో అత్యధికంగా సర్వేయర్లు (గ్రేడ్-3) 4,722మంది, గ్రామ మహిళా పోలీసులు 2,107 మంది, విఆర్ఓలు 2,899 మంది వార్డు ఎ÷-లానింగ్, రెగ్యులరేషన్ కార్యదర్శులు 1,336మంది ఉన్నారు. వార్డు సచివాలయాల్లో అత్యధికంగా వార్డు రెవెన్యూ కార్యదర్శులు 1,006మంది, వార్డు, ఎ÷-లానింగ్ రెగ్యులేషన్ కార్య దర్శులు 1,336మంది మిగులు సిబ్బందిగా తేలారు. వీరిలో అర్హులను 'విజన్-2047' విధు

డబ్ల్యూపీఎల్ లో ముంబై జైత్రయాత్ర

డబ్ల్యూపీఎల్ లో మాజీ చాంపియన్ ముంబై ఇండియన్స్ ముచ్చటగా మూడో విజయాన్ని అందుకుంది. బుధవారం బెంగళూరులో జరిగిన మ్యాచ్ లో యూపీ వారియర్స్ పై ఎనిమిది వికెట్లతో సునాయస విజయం సాధించింది. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన యూపీ వారియర్జ్ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 142 పరుగులు చేసింది. ఓపెనర్ గ్రేస్ హారిస్ (26 బంతుల్లో 45, 6 ఫోర్లు, 2 సిక్సర్లు) వేగంగా ఆడి టాప్ స్కోరర్ గా నిలిచింది. బౌలర్లలో నాట్ స్కివర్ బ్రంట్ మూడు వికెట్లతో సత్తా చాటింది. అనంతరం ఛేజింగ్ ను ముంబై సునాయాసంగా పూర్తి చేసింది. బ్యాటింగ్ లో నూ సత్తా చాటిన బ్రంట్ విధ్వంసక అజేయ ఫిఫ్టీ (44 బంతుల్లో 75 నాటౌట్, 13 ఫోర్లు)తో సత్తా చాటింది. దీంతో కేవలం 17 ఓవర్లలోనే రెండు వికెట్లకు 143 పరుగుల చేసిన ముంబై గెలుపొందింది. ఆల్ రౌండ్ షో తో అదరగొట్టిన బ్రంట్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. తర్వాతి మ్యాచ్ లో ఆర్సీబీతో గుజరాత్ జెయింట్స్ తలపడుతారు.

ఫస్ట్ బ్యాటింగ్ చేసిన యూపీని బ్యాటర్ల వైఫల్యం వెంటాడింది. ఓపెనర్ కిరణ్ నవగిరే (1)తో విఫలం కాగా, మరో ఓపెనర్ హారిస్.. వన్ డౌన్ బ్యాటర్ దినేశ్ వృందా (33) తో కలిసి కొద్ది సేపు ఓపికగా ఆడింది. వీరిద్దరూ సత్తా చాటి మెరైన స్ట్రైక్ రేట్ తోపాటు బౌండరీలు సాధించడంతో ఒక దశలో స్కోరు 81-1తో నిలిచింది. అయితే వీరిద్దరూ వరుస ఓవర్లలో ఔటవడంతో యూపీ పతనం మొదలైంది. వచ్చినవారు వచ్చినట్లు వెనుదిరిగారు. మధ్యలో శ్వేతా షెరావత్ (19), వికెట్ కీపర్ బ్యాటర్ ఉమా ఛెత్రి (13 నాటౌట్) డబుల్ డిజిట్ స్కోర్లతో పోరాడటంతో యూపీ కాస్త గౌరవ ప్రదమైన స్కోరును సాధించింది. బౌలర్లలో షబ్నం ఇస్మాయిల్, సంస్కృతి గుప్తాకు రెండు, హలీ మథ్యూస్, అమెలియా కెర్ కు తలో వికెట్ దక్కింది. ఛేదన ఆరంభంలోనే ముంబైకి యస్తికా భాటియా డకౌట్ రూపంలో చిన్నపాటి షాక్ తగిలినా, కోలుకుంది. మరో ఓపెనర్ హేలీ (50 బంతుల్లో 59, 7 ఫోర్లు, 2 సిక్సర్లు) ధాటిగా ఆడింది. బ్రంట్ తో కలిసి యూపీ బౌలర్లను ఈజీగా ఎదుర్కొన్న హేలీ.. స్కోరుబోర్డును పరుగులు పెట్టించింది. వీరిద్దరూ రెచ్చిపోవడంతో రెండో వికెట్ కు ఏకంగా 133 పరుగుల భాగస్వామ్యం నమోదైంది. దీంతో 29 బంతుల్లో బ్రంట్.. 45 బంతుల్లో హేలీ అర్ధ సెంచరీలు పూర్తి చేసుకున్నారు. విజయానికి మరో నాలుగు పరుగులు అవసరమైన దశలో హేలి వెనుదిరిగింది. కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (4 నాటౌట్) ఎదుర్కొన్న తొలి బంతినే బౌండరీకి పంపి, జట్టుకు అద్భుత విజయాన్ని అందించింది. బౌలర్లలో సోఫీ ఎకిల్ స్టోన్, దీప్తి శర్మకు తలో వికెట్ దక్కింది. గత మ్యాచ్ లో యూపీతో సూపర్ ఓవర్లో నెగ్గి అద్భుత పోరాట పటిమ ప్రదర్శించిన యూపీ.. ఈ మ్యాచ్ లో పూర్తిగా తేలిపోయింది.

పాక్‌తో మ్యాచ్‌లో గాయం!

ప్రాక్టీస్‌లో పాల్గొనని రోహిత్

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో ఇప్పటికే సెమీస్ కు వెళ్లిన భారత్.. వచ్చేనెల 2న జరిగే లీగ్ మ్యాచ్ కోసం సన్నాహకాలు స్టార్ట్ చేసింది. న్యూజిలాండ్ తో దుబాయ్ వేదికగా ఈ మ్యాచ్ జరుగుతుంది. అయితే కెప్టెన్ రోహిత్ శర్మ ప్రాక్టీస్ సెషన్లో చురుకుగా పాలు పంచుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. పాక్ తో మ్యాచ్ సందర్భంగా తను తొడ కండరాల గాయానికి గురయ్యాడు. ఆ గాయం వల్ల తను ప్రాక్టీస్ సరిగ్గా చేయడం లేదా..? అనే సందేహాలు ముసురుకుంటున్నాయి. ఇక కివీస్ మ్యాచ్ కోసం భారత ఆటగాళ్లు చెమటోడుస్తున్నారు. కింగ్ విరాట్ కోహ్లీ తన సహజ ధోరణిలో కఠోరంగా శ్రమించాడు. ముఖ్యంగా స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజాను ఎదుర్కొన్నాడు. అలాగే టీమ్ లోని మిగతా పేసర్లను కూడా ఎదుర్కొన్నాడు. పాక్ తో మ్యాచ్ లో అజేయ సెంచరీ (100 నాటౌట్) తో సత్తా చాటిన కోహ్లీ.. సెమీస్ కు ముందు కివీస్ తో మ్యాచ్ లోనూ అదే తరహా సత్తా చాటాలని భావిస్తున్నాడు. పాక్ తో మ్యాచ్ లో బౌలింగ్ చేయడంలో ఇబ్బంది పడిన వెటరన్ పేసర్ మహ్మద్ షమీ.. ప్రాక్టీస్ సెషన్ లో ఉత్సాహంగా కనిపించాడు. బంతిని రెండు వైపులా స్వింగ్ చేయడానికి ప్రయత్నించాడు. అర్షదీప్ సింగ్, హర్షిత్ రాణా కూడా ఫుల్లు జోష్ లో కనిపించారు. ఇక రోహిత్ విషయానికొస్తే తను హెడ్ కోచ్ గౌతం గంభీర్ తో చర్చిస్తూ కనిపించాడు. అలాగే కాసేపు షాడో బ్యాటింగ్ చేసిన హిట్ మ్యాన్.. ప్రాక్టీస్ లో ఎక్కువగా గడపలేదు. మిగతా ప్లేయర్లు ఫుట్ బాల్ ఆడటంతోపాటు, రన్నింగ్ ప్రాక్టీస్, చిన్న చిన్న కసరత్తులు చేస్తూ కనిపించారు. టోర్నీలో సూపర్ ఫామ్ లో ఉన్న స్టార్ ఓపెనర్ శుభమాన్ గిల్ ప్రాక్టీస్ రాలేదు. మ్యాచ్ కు ఇంకా మూడురోజులు సమయం ఉండటంతో తను విశ్రాంతి తీసుకున్నాడేమోనని పలువురు భావిస్తున్నారు. మెగాటోర్నీ ప్రారంభానికి ముందు స్వదేశానికి వెళ్లిన బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ తాజాగా జట్టుతో కలిశాడు. వ్యక్తిగత కారణాలతో ఈనెల 18న తను సౌతాఫ్రికాకు వెళ్లాడు. అయితే పనులు ముగించుకుని జట్టుతో కలిసి, ఆటగాళ్ల ప్రాక్టీస్ ను పర్యవేక్షించాడు. అలాగే గంభీర్ తో కలిసి చర్చిస్తూ కనిపించాడు. స్థానిక ఐసీసీ అకాడమీలో ప్రాక్టీస్ నిర్వహించిన భారత ఆటగాళ్లు ఉత్సాహంగా కనిపించారు. ఇక కివీస్ తో మ్యాచ్ లో గెలిస్తే గ్రూపు లో అగ్రస్థానంలో నిలుస్తుంది. సెమీస్ కు ముందు ఆటగాళ్ల ఆత్మవిశ్వాసం పెంచుకునేందుకు ఇది ఉపకరించగలదని నిపుణులు వ్యక్తం చేశారు.

వరుస విజయాలతో టీమిండియా జోరు

- మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైన భారత్
- న్యూజిలాండ్‌తో అమీతుమీ తేల్చుకోనున్న టీమిండియా
- గత మెగా టోర్నీల్లో భారత్‌పై న్యూజిలాండ్‌దే పై చేయి
- భయపెడుతున్న న్యూజిలాండ్ రికార్డ్స్!

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో వరుస విజయాలతో జోరు మీదున్న టీమిండియా.. మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. ఆదివారం దుబాయ్ వేదికగా జరిగే ఆఖరి లీగ్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. ఇరు జట్లు రెండేసి విజయాలతో ఇప్పటికే సెమీఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకున్నాయి. అయితే ఈ మ్యాచ్‌లో గెలిచే జట్టే గ్రూప్-ఏ టాపర్‌గా నిలవనుంది. దాంతో ఇరు జట్లు విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతున్నాయి. ఈ మెగా మ్యాచ్‌కు ముందు అభిమానులను గత రికార్డ్స్ కలవరపెడుతున్నాయి. మెగా టోర్నీల్లో భారత్‌పై న్యూజిలాండ్‌దే పై చేయిగా ఉంది. 2019 వన్డే ప్రపంచకప్ సెమీ ఫైనల్లో టీమిండియాను న్యూజిలాండ్ ఓడించగా.. 2023 వన్డే ప్రపంచకప్‌లో మాత్రం కివీస్‌కు రోహిత్ సేన షాకిచ్చింది. గత 20 ఏళ్లుగా ఐసీసీ టోర్నీల్లో టీమిండియాపై న్యూజిలాండ్‌దే పై చేయిగా నిలుస్తోంది. 2019 వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్‌తో పాటు 2021 టీ20 ప్రపంచకప్‌లోనూ భారత్‌కు న్యూజిలాండ్ షాకిచ్చింది. 2000లో జరిగిన ఐసీసీ నాకౌట్(ఛాంపియన్స్ ట్రోఫీ) ఫైనల్లోనూ న్యూజిలాండ్.. భారత్‌ను ఓడించింది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ అరంగేట్ర ఎడిషన్ ఫైనల్లో భారత్‌ను న్యూజిలాండ్ మట్టికరిపించింది. ఓవరాల్‌గా ఇరుజట్ల మధ్య ఐసీసీ టోర్నీల్లో 16 మ్యాచ్‌లు జరగ్గా.. న్యూజిలాండ్ 10 మ్యాచ్‌లు గెలిచింది. భారత్ మాత్రం 5 మ్యాచ్‌ల్లోనే విజయం సాధించింది. మరో మ్యాచ్ ఫలితం తేలలేదు. వన్డే ప్రపంచకప్‌ల్లో 11 సార్లు, టీ20 ప్రపంచకప్‌ల్లో 3, ఛాంపియన్స్ ట్రోఫీ, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో ఒక్కసారి భారత్, న్యూజిలాండ్ తలపడ్డాయి. 2007 టీ20 ప్రపంచకప్‌లో భారత్ విజేతగా నిలిచినా.. లీగ్ దశలో న్యూజిలాండ్ చేతిలో ఓటమిపాలైంది. 2016 టీ20 ప్రపంచకప్‌లో సూపర్ 10 మ్యాచ్, 2021 టీ20 ప్రపంచకప్ గ్రూప్ దశలో భారత్‌పై న్యూజిలాండ్ విజయం సాధించింది.

ఛాంపియన్ ట్రోఫీ 2025లో మరో వివాదం

పాకిస్థాన్ లో జరుగుతున్న ఛాంపియన్ ట్రోఫీ 2025లో మరో వివాదం తలెత్తింది. భద్రతా సిబ్బంది ఒక ప్రేక్షకుడిని స్టేడియం నుంచి బయటకు లాక్కెళ్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ అభిమాని లాహోర్ లోని గడాఫీ స్టేడియంలో భారత్ జెండాను ఊపాడని తెలిసింది. ఈ సంఘటన ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య జరిగిన మ్యాచ్ సందర్భంగా చోటుచేసుకుంది. అంటే భారత్-పాకిస్థాన్ మ్యాచ్ కు కేవలం ఒక రోజు ముందు జరిగింది. ఇదిలా ఉండగా.. రావల్పిండి స్టేడియంలో న్యూజిలాండ్-బంగ్లాదేశ్ మ్యాచ్ సందర్భంగా ఒక ప్రేక్షకుడు మైదానంలోకి ప్రవేశించినప్పుడు జరిగిన భద్రతా లోపాన్ని కూడా పీసీబీ గమనించింది. భద్రతా కారణాల దృష్ట్యా భారత్ పాకిస్థాన్ లో ఆడడానికి నిరాకరించిన సంగతి తెలిసిందే. భారత్ ఆడే మ్యాచ్ లను దుబాయ్ లో నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా.. ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి ఆతిథ్య జట్టు పాకిస్థాన్ ఇప్పటికే నిష్క్రమించింది. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత పాకిస్థాన్ ఒక ప్రధాన ఐసీసీ ఈవెంట్ కు ఆతిథ్యం ఇస్తోంది. కానీ ఒక వైరల్ వీడియో వివాదానికి దారితీసింది. ఈ వీడియోలో భద్రతా సిబ్బంది ఓ వ్యక్తిని స్టేడియం నుంచి బయటకు తీసుకెళ్తున్నారు. ఆ వ్యక్తి లాహోర్ స్టేడియంలో భారత్ జెండాను ఊపాడు. ప్రస్తుతం దీని గురించి నెటిజన్లు సోషల్ మీడియాలో చర్చించుకున్నట్లు తెలుస్తోంది. ఆ వీడియోలో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ జెండాలు కూడా కనిపిస్తున్నాయి. ఆ అభిమాని చేతిలో ఉన్నది భారతదేశపు జెండా అవునా కాదా అనేది అధికారికంగా నిర్ధారించలేదు. ఈ సంఘటన భారత్-పాక్ మ్యాచ్ కు కేవలం ఒకరోజు ముందు జరగడంతో చర్చనీయాంశంగా మారింది. ఈ సంఘటన ఏ స్టేడియంలో జరిగిందో స్పష్టంగా తెలియదు. కానీ సోషల్ మీడియాలో లాహోర్లోని గడాఫీ స్టేడియం పేరు వినిపిస్తోంది. అభిమానిని తీవ్రంగా కొట్టారని నెటిజన్లు మండిపడుతున్నారు. ఇదిలా ఉండగా.. రావల్పిండి స్టేడియంలో న్యూజిలాండ్, బంగ్లాదేశ్ మధ్య జరిగిన మ్యాచ్ సందర్భంగా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు భద్రతా లోపాన్ని గమనించింది. ఒక ప్రేక్షకుడు మైదానంలోకి ప్రవేశించాడు. అతడు అరెస్ట్ చేయబడ్డాడు.

ఇంగ్లండ్‌పై విజయంతో ఆఫ్ఘనిస్థాన్‌లో సంబరాలు

క్రికెట్‌లో ఏ టీమ్ అయినా అసాధారణ విజయం సాధిస్తే.. ఆ దేశపు క్రికెట్ అభిమానులు సంబురాలు చేసుకోవడం సంబురాలు చేసుకున్నారు. వాటికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

కామన్. ఇండియాలో మన టీమ్ పాకిస్థాన్‌పై గెలిస్తే, వరల్డ్ కప్ లాంటి బిగ్ ఈవెంట్స్ గెలిస్తే దేశంలో సంబురాలు చేసుకుంటారు జనం. కానీ, ఆఫ్ఘనిస్థాన్‌లో మాత్రం బుధవారం రాత్రి పెద్ద ఎత్తున్న సంబురాలు జరిగాయి. ఆ దేశపు పట్టణాల్లోని గల్లీ గల్లీ దద్దరిల్లింది. జనమంతా రోడ్లపైకి వచ్చేశారు. బైకులు, ఆటోలతో స్టంట్లు వేస్తూ తమ సంతోషాన్ని వ్యక్తి చేశారు. కొన్ని చోట్ల బాణాసంచా కూడా కాల్చారు. ఇదంతా ఎందుకు జరిగిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఛాంపియన్స్ ట్రోఫీలో ఆఫ్ఘాన్ జట్టు ఇంగ్లండ్‌పై విజయం సాధించింది. ఇది కేవలం గ్రూప్ మ్యాచ్ అయినప్పటికీ.. ఇంగ్లండ్ లాంటి ఒక స్ట్రాంగ్ టీమ్‌పై గెలుపు వారికి ఎనలేని సంతోషాన్ని ఇచ్చింది. అది కూడా హై స్కోరింగ్ గేమ్‌లో చివరి వరకు సరాలు తెగే ఉత్కంఠ మధ్య అద్భుతమైన విజయం అందుకోవడంతో ఆఫ్ఘాన్‌లోని క్రికెట్ అభిమానులంతా రోడ్లపైకి వచ్చిన అయితే ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్ల రూలింగ్ నడుస్తున్న విషయం తెలిసిందే. తాలిబన్లు ఇలాంటి సంబురాలకు వ్యతిరేకం అయినా కూడా క్రికెట్ అభిమానులను వాళ్లు అడ్డుకోలేకపోయారు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్థాన్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 325 పరుగులు చేసింది. ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్ 146 బంతుల్లో 12 ఫోర్లు 6 సిక్సులతో 177 పరుగుల భారీ ఇన్నింగ్స్ ఆడాడు. అలాగే కెప్టెన్ షాహిదీ 40, అజ్మతుల్లా ఒమర్జాయ్ 41, సీనియర్ ప్లేయర్ నబీ 40 పరుగులతో రాణించడంతో ఆఫ్ఘాన్ భారీ స్కోర్ చేసింది. ఇంగ్లండ్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్, లివింగ్‌స్టన్ 2, ఓవర్టన్, ఆదిల్ రషీద్ చెరో వికెట్ తీసుకున్నారు. ఇక భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఇంగ్లండ్‌కు ఆరంభంలోనే అజ్మతుల్లా, నబీ భారీ షాక్ ఇచ్చారు.ఓపెనర్ ఫిలిప్ సాల్ట్, వన్‌డౌన్‌లో వచ్చిన స్మిత్‌లను వెంటవెంటనే అవుట్‌చేశారు. దీంతో ఇంగ్లండ్ కేవలం 30 పరుగులకే 2 వికెట్ల కోల్పోయింది. ఆ తర్వాత సీనియర్ బ్యాటర్ జో రూట్ ఇన్నింగ్స్‌ను నిర్మించే బాధ్యత తీసుకున్నాడు. ఓపెనర్ బెన్ డకెట్‌తో కలిసి 50కి పైగా పరుగుల భాగస్వామ్యం నిర్మించాడు. ఆ తర్వాత వరుస విరామాల్లో ఇంగ్లండ్ వికెట్లు కోల్పోతూ వచ్చింది. ఇక ఎండ్‌లో జో రూట్ క్రీజ్‌లో పాతుకపోయినా.. మరో ఎండ్‌లో బ్రూక్, బట్లర్ రాణించినా ఎక్కువ సేపు నిలబడలేకపోయారు. చివర్లో ఓవర్టన్ 32 పరుగులతో రాణించినా కీలక సమయంలో అవుట్ కావడంతో ఆఫ్ఘాన్ మరింత పట్టు బిగించింది. మొత్తం ఇంగ్లండ్ 49.5 ఓవర్లలో 317 పరుగులకు ఆలౌట్ అయింది. ఆఫ్ఘాన్ 8 పరుగుల తేడాతో విజయం సాధించి, ఛాంపియన్స్ ట్రోఫీలో చరిత్ర సృష్టించింది. ఆఫ్ఘాన్ బౌలర్లలో అజ్మతుల్లా 5, మొహమ్మద్ నబీ 2, ఫరూఖీ, రషీద్ ఖాన్, గుల్బద్దీన్ నైబ్ చెరో వికెట్ తీసుకున్నారు.

నేను ఇతరులతో అంత కలివిడిగా ఉండలేను

మైదానం నుంచి వచ్చాక నా లోకంలో నేను ఉంటా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ

భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీతో జరిగిన సంఘటనను తాజాగా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ గుర్తు చేసుకున్నాడు. తను ఇతరులతో అంత కలివిడిగా ఉండలేనని, క్రికెట్ మైదానం నుంచి బయటకు వచ్చాక తన లోకంలో తను ఉంటానని చెప్పుకొచ్చాడు. అయితే తన సహచరులకు సహాయం అవసరమైనప్పుడు మాత్రం తను టచ్ లోకి వస్తానని వెల్లడించాడు. నిజానికి ధోనీపై కొన్ని విమర్శలు ఉన్నాయి. తను క్రికెట్ ఆడే కాలం నుంచి కూడా, ఒక్కసారి మైదానం నుంచి దూరమయ్యాక, సహచరులకు, మాజీ ప్లేయర్లకు కూడా ధోనీ అందుబాటులో ఉండేవాడు కాదని చిన్న కంప్లైంట్స్ ఉన్నాయి. ఇటీవల ఒక కార్యక్రమంలో ఒక ఫ్యాన్ అడిగిన ప్రశ్నకు ధోనీ పై విధంగా సమాధానమిచ్చాడు. ఇక 2022లో టెస్టు కెప్టెన్ గా కోహ్లీ దిగిపోయాక, ధోనీ ఒక్కడు మాత్రమే తనకు మెసేజ్ చేశాడని కోహ్లీ గతంలో చెప్పుకొచ్చాడు. అప్పటి విషయాన్ని గురించి కోహ్లీ మాట్లాడుతూ.. 2022 కెప్టెన్సీ నుంచి దిగిపోయాక, కాస్త కష్టకాలంలో తాను ఉన్నట్లు భావించానని ఆ సమయంలో ఒక్క ధోనీ మాత్రమే మెసేజ్ చేశాడని చెప్పుకొచ్చాడు. తన నెంబర్ చాలామంది దగ్గర ఉందని, అయితే టీవీల్లో, ఇంటర్వ్యూల్లో చాలా బాగా చెప్పే ఏ ఒక్కరూ కూడా తనను సంప్రదించలేదని వాపోయాడు. సలహాలు, సూచనలు అనేవి ముఖాముఖిగా కలిసి చేబితే బాగుంటుందని, అందరి ముందే చెబితే దానికి వ్యాల్యూ ఉండబోదని పేర్కొన్నాడు. తనకు సంబంధించిన ఏ విషయమైనా, సలహాలు సూచనలు స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నానని కోహ్లీ తెలిపాడు. తాను ఆట విషయంలోనే కాకుండా, జీవితంలోనూ నిజాయితీగా ఉంటానని కోహ్లీ చెప్పుకొచ్చాడు. ధోనీ, తన మధ్య స్నేహం చాలా స్వచ్ఛమైనదని, ఒకరి నుంచి మరొకరికి ఏదో ఆశించి చేసే స్నేహం కాదని, తోడు అవసరమైన సమయంలో ముందుంటామని పేర్కొన్నాడు. తన స్నేహితులు ఎవరైనా ఇబ్బందుల్లో ఉన్నప్పుడు, తొలిగా స్పందించి, వారికి చేతనైనంత సాయం చేస్తానని వెల్లడించాడు. ఇక అంతర్జాతీయ క్రికెట్లో ధోనీ, కోహ్లీ స్నేహం చాలా ప్రసిద్ధి చెందింది. ధోనీ ఆడుతున్న సమయంలో కెప్టెన్ గా కోహ్లీ ఉన్నప్పటికీ, ధోనీపైనే ఎక్కువగా నమ్మకం ఉంచి , అతని సలహాలు సూచనలు పాటించేవాడని నిపుణులు పేర్కొంటారు. భారత్ తరపున అత్యంత విజయవంతమైన కెప్టెన్లలో కోహ్లీ ఒకడు. సౌరవ్ గంగూలీ తర్వాత జట్టుకు దూకుడు నేర్పి, మూడు ఫార్మాట్లలోనూ నెం.1 గా నిలిపిన ఘనత అతని సొంతం. ఇక వచ్చేనెల 22 నుంచి ప్రారంభం కాబోయే, ఐపీఎల్ 2025కి ధోనీ సిద్ధమవుతున్నాడు. తను చెన్నై సూపర్ కింగ్స్ తరపున బరిలోకి దిగబోతున్నాడు. ప్రస్తుతం కోహ్లీ.. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ కోసం దుబాయ్ లో ఉన్నాడు. తను వచ్చే ఐపీఎల్లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తరపున బరిలోకి దిగనున్నాడు.

స్టేడియాన్ని రినోవేట్ చేయనున్న హెచ్‌సీఏ

ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభానికి ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) గుడ్ న్యూస్ చెప్పింది. ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందు స్టేడియం మొత్తాన్ని రినోవేట్ చేస్తామని తెలిపింది. స్టేడియం సీటింగ్, బాక్స్, వాష్ రూమ్స్‌తో పాటు అన్ని సౌకర్యాలను మెరుగుపరుస్తామని పేర్కొంది. ఈ విషయాన్ని హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్‌మోహన్ రావు గురువారం మీడియాకు తెలియజేశారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ఉప్పల్ స్టేడియం వేదికగా ఈ సారి 9 మ్యాచ్‌లు జరగనున్నాయి. 7 లీగ్ మ్యాచ్‌లతో పాటు రెండు ప్లే ఆఫ్స్ మ్యాచ్‌లను కూడా కేటాయించారు. ఈ క్రమంలోనే స్టేడియాన్ని రినోవేట్ చేయాలని భావించాం. గతేడాది వన్డే ప్రపంచకప్ ముందే స్టేడియాన్ని పునరుద్దరించాం. స్టేడియానికి వచ్చే ప్రేక్షకులకు మెరుగైన సౌకర్యాలను కల్పించాం. ఈ సారి మరింత గొప్ప అనుభూతిని కలిగేలా స్టేడియాన్ని తీర్చిదిద్దాలనుకుంటున్నాం. రాబోయే 15 రోజుల్లోనే వాష్ రూమ్స్‌తో పాటు బాక్స్, సీటింగ్ పెయింటింగ్ పూర్తి చేస్తాం. మార్చి 2 నుంచి సన్‌రైజర్స్ హైదరాబాద్ క్యాంప్ ప్రారంభమవ్వనుంది. సన్‌రైజర్స్ మేనేజ్‌మెంట్‌తో కలిసి హెచ్‌సీఏ పనిచేస్తోంది. ఇందులో తెలంగాణ పోలీస్ విభాగం కూడా భాగమవ్వనుంది. స్టేడియం భద్రత విషయంలో పోలీస్ డిపార్ట్‌మెంట్ సూచనలను పాటిస్తాం. 'అని జగన్‌మోహన్ రావు తెలిపారు.ప్యాట్ కమిన్స్ సారథ్యంలోని సన్‌రైజర్స్ హైదరాబాద్ గత సీజన్‌లో తృటిలో టైటిల్ చేజార్చుకున్న విషయం తెలిసిందే. ఫైనల్లో కోల్‌కతా నైట్‌రైడర్స్ చేతిలో ఓటమిపాలైంది. ఈ సారైన టైటిల్ గెలవాలనే లక్ష్యంతో ఉంది. ఐపీఎల్ 2025 సీజన్‌కు మార్చి 22న తెరలేవనుండగా.. సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ తొలి మ్యాచ్‌ను మార్చి 23న రాజస్థాన్ రాయల్స్ తో హైదరాబాద్ వేదికగానే ఆడనుంది. మార్చి 23, మార్చి 27, ఏప్రిల్ 6, ఏప్రిల్ 12, ఏప్రిల్ 23, మే 5, మే10 తేదీల్లో ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్‌లు జరగనున్నాయి.

టాస్ పడకుండానే రద్దైంది

వర్షం కారణంగా పాకిస్థాన్-బంగ్లాదేశ్ మ్యాచ్ రద్దు

ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా గురువారం పాకిస్థాన్- బంగ్లాదేశ్ మధ్య జరగాల్సిన గ్రూప్ స్టేజ్ మ్యాచ్ వర్షం కారణంగా టాస్ పడకుండానే రద్దైంది. ఇరుజట్లకు చెరో పాయింట్ ఇస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. దీంతో స్వదేశంలో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక టోర్నీలో ఒక్క మ్యాచ్ కూడా నెగ్గకుండానే పాకిస్థాన్ ఇంటిముఖం పట్టింది. అటు బంగ్లాదేశ్‌ది కూడా అదే పరిస్థితి. కాగా, డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగిన పాక్ ఈ టోర్నీలో ఒక్క మ్యాచ్‌కూడా నెగ్గకుండా



ఇంటిబాట పట్టడం ఆ జట్టు అభిమానులకు ఘోర అవమానకరం. టోర్నీలో తొలి రెండు మ్యాచ్‌ల్లో న్యూజిలాండ్, భారత్‌తో ఆడిన పాక్ చిత్తుగా ఓడింది. దీంతో ఇప్పటికే సెమీస్ రేస్ నుంచి నిష్క్రమించిన పాక్, ఆఖరి మ్యాచ్‌లోనైనా నెగ్గి సొంత అభిమానుల ముందు పరువు కాపాడుకోవాలని భావించింది. కానీ, వర్షం ఆటకు అంతరాయం కలిగించింది. కొంత సమయం తర్వాత వర్షం తగ్గినా, ఔట్ ఫీల్డ్ చిత్తడిగా ఉండడం వల్ల మ్యాచ్ నిర్వాహణ సాధ్యం కాలేదు. దీంతో అంపైర్లు మ్యాచ్ రద్దు చేశారు. దీంతో బంగ్లాదేశ్, పాకిస్థాన్ చెరో ఒక్క పాయింట్‌తో పట్టికలో మూడు, నాలుగో స్థానాల్లో నిలిచి టోర్నీ నుంచి నిష్క్రమించాయి. ఇక ఆదివారం గ్రూప్ %ూ%లో భారత్- న్యూజిలాండ్ మధ్య జరిగే పోరులో గెలిచిన జట్టు గ్రూప్- ఎలో అగ్రస్థానంలో నిలుస్తుంది.

వెంచ్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రీమియర్‌గా శృతి హాసన్ అంతర్జాతీయ తొలి చిత్రం 'ది ఐ'

దయానా (శృతి హాసన్) తన భర్త ఫెలిక్స్ (మార్క్ రౌలీ) కోసం చేసే ప్రయాణమే ఈ 'ది ఐ'. చనిపోయిన తన భర్తను మళ్లీ తిరిగి తీసుకు వచ్చేందుకు వచ్చే ప్రయత్నాలు ఎంతో ఆసక్తిగా ఉండబోతోన్నాయని టీజర్ చూస్తేనే అర్థం అవుతోంది. తన భర్తను వెనక్కి తిరిగి తెచ్చుకునేం దుకు భార్య చేసి త్యాగాలు ఏంటి? ప్రయత్నాలు ఏంటి? అన్నది ఆసక్తికరంగా మారింది. గ్రీస్, ఏథెన్స్, కోర్సులోని అందమైన లొకేషన్‌లో చిత్రీకరిం చిన సీన్లు ఆడియెన్స్‌ను మెప్పించేలా ఉన్నాయి. 2023లో లండన్ ఇండిపెండెంట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో, గ్రీక్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో'ది ఐ'ని ప్రదర్శించిన తర్వాత ప్రాజెక్ట్‌పై అందరిలోనూ మరింతగా ఆసక్తి నెలకొంది. ఈ సందర్భంగా శృతి హాసన్ మాట్లాడుతూ.. 'సైకలాజికల్ థ్రిల్లర్‌లు ఎప్పుడూ నన్ను ఆకర్షిస్తూనే ఉంటాయి. మానవ భావోద్వేగాలు, దుఃఖం, అతీంద్రియ శక్తులు వంటి కాన్సెప్ట్‌లతో తీసే సినిమాలంటే నాకు చాలా ఇష్టం. మొత్తం మహిళల నేతృత్వంలోని ప్రొడక్షన్ హౌస్‌లో ఈ ప్రాజెక్ట్‌ను రూపొందించడం విశేషం. చలనచిత్ర పరిశ్రమలో మహిళలకు మద్దతు ఇవ్వాలనే నా అభిరుచికి అనుగుణంగా ఈ ప్రాజెక్ట్ ఉంటుంది' అని అన్నారు.డాఫ్నే షోన్ మాట్లాడుతూ.. 'ది ఐ సినిమాలోని పాత్ర శృతి హాసన్‌కు అద్భుతంగా అనిపిస్తుంది. ఎమోషన్స్, సంఘర్షణ ఇలా అన్ని రకాల ఎమోషన్స్‌ను చూపించే డయానా పాత్రలో శృతి హాసన్ చక్కగా నటించారు. శ్రుతి హాసన్ ఎంతో పొటెన్షియల్ ఉన్న నటి. ఈ పాత్రకు ఆమె న్యాయం చేశారు. ఆమె అద్భుతమైన నటన ప్రేక్షకులపై శాశ్వత ప్రభావాన్ని చూపుతుంద'ని అన్నారు.
పర్యావరణానికి ఎలాంటి హాని కల్గించకుండా ఈ మూవీని షూట్ చేశారు. ప్రకృతిని హాని కల్గించకుండా సినిమాలు చేయడంలో భవిష్యత్ ప్రాజెక్ట్‌లకు ఇదొక ఉదాహరణగా నిలుస్తుంది

వేలిముద్ర కంటెంట్ గురించి
ఫింగర్‌ప్రింట్ కంటెంట్ అనేది అద్భుతమైన కంటెంట్‌ను ఆడియెన్స్‌కు ఇవ్వాలనే లక్ష్యంతో పని చేస్తుంది. సామాజిక సమస్యలను తెరపైకి తీసుకు వచ్చి అందరికీ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతోంది. చిత్రీకరించే విధానంలో మార్పును తీసుకురావడం, ప్రపంచంలోని అత్యంత ఉత్తేజకరమైన కథకులకు వారి లోతైన అభిరుచిని తీసుకురావడం, అసమానత, జాతి, లింగం బేధాలు లేకుండా అందరినీ అలరించేలా ప్రాజెక్ట్‌లు రూపొందించడమే లక్ష్యంగా వెళ్తోంది. దేశీయ మరియు ప్రపంచ మార్కెట్ల కోసం లక్ష్య ప్రేక్షకులను చేరుకోవడానికి మేము అన్ని ప్లాట్‌ఫారమ్‌లలో దూరదృష్టి గల సృష్టికర్తలను అభివృద్ధి చేస్తాము, ఉత్పత్తి చేస్తాము మరియు పెట్టుబడి పెట్టాము. మా బృందం అన్ని ప్లాట్‌ఫారమ్‌ల కోసం ప్రపంచ స్థాయి కంటెంట్‌ను సిద్ధం చేసేందుకు సన్నద్ధంగా ఉంది.

ప్రఖ్యాత భారతీయ నటి శ్రుతి హాసన్ డాఫ్నే షోన్ దర్శకత్వం వహించిన సైకలాజికల్ థ్రిల్లర్ 'ది ఐ'తో గ్లోబల్ ఆడియెన్స్‌కు పరిచయం కాబోతోన్నారు. ఫిబ్రవరి 27 నుండి మార్చి 2, 2025 వరకు జరిగే హర్రర్, సైన్స్ ఫిక్షన్, ఫాంటసీ చిత్రాలను 5వ వెంచ్ ఫిల్మ్ ఫెస్టివల్ గ్రాండ్‌గా జరగబో తోంది.ఈ ఈవెంట్ ప్రారంభ ఫీచర్‌గా 'ది ఐ' చిత్రం ఇండియా తరుపున ప్రీమియర్ కానుంది.



మా పుట్టబోయే పిల్లలపై కామెంట్స్ చేస్తున్నారు

ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ వరుస అవకాశాలు దక్కించుకుంటోంది అందాల తార ప్రియమణి
. దక్షిణాదితోపాటు బాలీవుడ్‌లోనూ ప్రియమణికి మంచి గుర్తింపు ఉంది. ప్రస్తుతం ఆమె సినిమాలు, సిరీస్, టీవీ ప్రోగ్రామ్స్‌తో బిజీ బిజీగా మారిపోయింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నటి.. వివాహం అనంతరం ఎదురైన అనుభవాలను పంచుకుంది. మతాంతర వివాహం కారణంగా తాను లవ్ జిహాద్ ఆరోపణలను ఎదుర్కొన్నట్లు చెప్పుకొచ్చింది. తనకు పుట్టబోయే బిడ్డల గురించి కూడా అనవసరంగా కామెంట్స్ వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేసింది. 2017లో ప్రియమణి ఈవెంట్ ఆర్గనైజర్ అయిన ముస్తఫా రాజ్‌ను ప్రేమ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. 2016లో వీరి నిశ్చితార్థం జరిగింది. నిశ్చితార్థం జరిగిన నాటి నుంచి తనపై విమర్శలు ఎక్కువయ్యాయని ప్రియమణి తెలిపింది. 'ఎనిమిదేళ్ల క్రితం మా వివాహం అయ్యింది. ఇప్పటికీ మా పెళ్లి విషయంలో ట్రోల్స్ చేస్తూనే ఉన్నారు. 2016లో నిశ్చితార్థం జరిగింది. ఈ ఆనందకరమైన విషయాన్ని అందరితో పంచుకోవాలనుకున్నా. ఇది తెలిసి అంతా సంతోషిస్తారని అనుకున్నా. బదులుగా నాపై అనవసరమైన ద్వేషం ప్రారంభమైంది. లవ్ జిహాద్ ఆరోపణలు వచ్చాయి.
ఆ ద్వేషం ఎక్కడి వరకూ వెళ్లిందంటే.. మాకు పిల్లలు పుట్టాక వారు ఐసిస్‌లో చేరతారని చెప్పేంత వరకూ వెళ్లింది. ఆ కామెంట్స్ ఎంతగానో బాధించాయి. నేను మీడియా పర్సన్‌ను కాబట్టి విమర్శలను పట్టించుకోను. కానీ నా భర్తపై అలాంటి కామెంట్స్‌తో ఎందుకు దాడి చేస్తున్నారు..? నా భర్త గురించి వివరాలకు కూడా మీకు తెలీవు. కానీ కామెంట్స్ మాత్రం చేసేస్తారు. ఇప్పటికీ నేను నా భర్తతో దిగిన ఫొటోను పోస్ట్ చేస్తే.. పదిలో తొమ్మిది కామెంట్స్ మా పెళ్లి మీదనే ఉంటాయి. వాటి వల్ల బాధపడాల్సి వస్తోంది' అని ప్రియమణి ఆవేదన వ్యక్తం చేశారు.

ముంబైలో అక్షయ్ కుమార్, విష్ణు మంచు చేతుల మీదుగా కన్నప్ప టీజర్ విడుదల

ముంబైలో జరిగిన ప్రత్యేక మీడియా ఈవెంట్‌లో 'కన్నప్ప' టీజర్‌ను ఆవిష్కరించారు. బాలీవుడ్ సూపర్ స్టార్ అక్షయ్ కుమార్, నటుడు, నిర్మాత విష్ణు మంచు, దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్ ఈ కార్యక్రమంలో సందడి చేశారు. సినిమా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శ్రీ వినయ్ మహేశ్వరి ఆధ్వర్యంలో ఈ ఈవెంట్ గ్రాండ్ సక్సెస్ అయింది. ప్రత్యేకంగా ప్రదర్శించిన ఈ కన్నప్ప టీజర్ అందరినీ ఆకట్టుకుంది. అక్కడి మీడియా ప్రతినిధులు కన్నప్ప టీజర్ మీద ప్రశంసలు కురిపించారు. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో డా. మోహన్ బాబు నిర్మించిన ఈ చిత్రం విజువల్ వండర్‌గా ఆడియెన్స్ ముందుకు రాబోతోంది.

శివుడి పాత్రలో నటించిన అక్షయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ.. 'మొదటగా కన్నప్ప ఆఫర్ నా వద్దకు వచ్చినప్పుడు రెండు సార్లు తిరస్కరించాను. కానీ భారతీయ సినిమా ప్రపంచంలో శివుడిగా నేను బాగుంటాను అని విష్ణు పెట్టుకున్న నమ్మకమే నన్ను ఈ సినిమా ఒప్పుకునేలా చేసింది. కన్నప్ప కథ చాలా శక్తివంతమైంది. ఎంతో లోతైన ఎమోషన్స్ ఉంటాయి. విజువల్ వండర్‌గా ఉండబోతోంది. ఈ అద్భుతమైన ప్రయాణంలో భాగమైనందుకు నేను గౌరవంగా భావిస్తున్నాను' అని అన్నారు.
విష్ణు మంచు మాట్లాడుతూ.. 'కన్నప్ప కేవలం నాకు ఓ ప్రాజెక్ట్.. ఓ సినిమా కాదు.. ఇది నా జీవిత ప్రయాణం. నేను ప్రస్తుతం భారతదేశం లోని అన్ని జ్యోతిర్లింగాలను సందర్శిస్తున్నాను. కన్నప్ప కథతో నాకు ఆధ్యాత్మిక బంధం ఏర్పడింది. ఇది అచంచలమైన విశ్వాసం, త్యాగానికి సంబంధించిన కథ. ఈ ప్రయాణంలో అక్షయ్ కుమార్, మోహన్‌లాల్, ప్రభాస్ వంటి దిగ్గజాలు మాతో చేరడం నాకు చాలా గర్వంగా ఉంది. ఎందుకంటే భక్తి, దైవిక శక్తితో నిండిన ఈ కథ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి వ్యక్తికి చేరుతుందని మేము నమ్ముతున్నాం. ఇది సరిహద్దులను దాటి మానవాళి హృదయంతో మాట్లాడే చిత్రం కానుంది'అని అన్నారు. దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. 'అక్షయ్, మోహన్‌లాల్, ప్రభాస్ వంటి దిగ్గజాలను డైరెక్ట్ చేయడం అద్భుతమైన అనుభవం. వారందరూ చాలా సహకరించారు. వారి పాత్రలు తెరపై అద్భుతం చేయబోతో న్నాయి. ఈ చిత్రం పట్ల విష్ణుకున్న ప్యాషన్ గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. ఈ అద్భుతమైన కథ ప్రతిఒక్కరి వద్దకు చేరేలా చూసేందుకు మేము కృషి చేస్తున్నాము' అని అన్నారు. ఉత్కంఠభరితమైన విజువల్స్, పురాణ గాథతో కన్నప్ప అందరి ముందుకు రాబోతోంది. ఇప్పటికే కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో దృష్టిని ఆకర్షించిన ఈ కన్నప్ప టీజర్ మార్చి 1న అందరి ముందుకు రాబోతోంది. ఈ చిత్రం ఏప్రిల్ 25, 2025న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

చరిత్ర సృష్టించిన లక్కీ భాస్కర్ చిత్రం

నెట్‌ఫ్లిక్స్‌లో వరుసగా 13 వారాల పాటు ట్రెండ్ అయిన మొదటి దక్షిణ భారతీయ చిత్రంగా చరిత్ర సృష్టించిన లక్కీ భాస్కర్

దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందిన చిత్రం లక్కీ భాస్కర్. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. అక్టోబర్ 31, 2024 న విడుదలైన థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలతో పాటు, ప్రేక్షకుల మెప్పు పొందింది. బాక్సాఫీస్ దగ్గర కాసుల వరం కురిపించిన లక్కీ భాస్కర్, దుల్కర్ సల్మాన్ కెరీర్ లోనే అత్యధిక వసూళ్లు రాబట్టిన చిత్రంగా నిలిచింది. తాజాగా ఈ చిత్రం మరో చరిత్ర సృష్టించింది.
ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో లక్కీ భాస్కర్ చిత్రం స్ట్రీమింగ్ అవుతోంది. ఈ చిత్రానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు బ్రహ్మరథం పడుతున్నారు. దాంతో నెట్‌ఫ్లిక్స్‌లో వరుసగా 13 వారాల పాటు ట్రెండ్ అయిన మొదటి దక్షిణ భారతీయ చిత్రంగా సరికొత్త చరిత్ర సృష్టించింది. కట్టిపడేసే కథా కథనాలు, నటీనటుల అద్భుత నటన, సాంకేతిక నిపుణుల పనితీరు.. ఇలా అన్నీ తోడై లక్కీ భాస్కర్ ను గొప్ప చిత్రంగా నిలిపాయి. అందుకే అప్పుడు థియేటర్లలో, ఇప్పుడు ఓటీటీలో ఈ స్థాయి స్పందన లభిస్తోంది. ఈ చిత్రం యొక్క వైవిధ్యమైన కథాంశం, భాషతో సంబంధం లేకుండా అందరి మన్ననలు పొందుతోంది. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం కథకి ప్రాణం పోసింది. ఇక భాస్కర్ పాత్రలో ఒదిగిపో యిన దుల్కర్ సల్మాన్, తన అత్యుత్తమ నటనతో సినిమాని మరో స్థాయికి తీసుకెళ్ళారు. అలాగే చిత్రాన్ని ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపో యేలా చేశారు.
నెట్‌ఫ్లిక్స్‌లో ప్రీమియర్‌ని ప్రదర్శిం చినప్పటి నుండి, లక్కీ భాస్కర్ చిత్రం స్ట్రీమింగ్ ట్రెండ్‌లలో ఆధిపత్యం చెలాయించింది. మిలియన్ల కొద్దీ వీక్షణలను పొందడంతోపాటు, ప్రపంచ వ్యాప్తంగా ఎందరో ప్రేక్షకులకు అభిమాన చిత్రంగా మారింది. మొదటి వారంలో ఏకంగా 15 దేశాలలో నెట్‌ఫ్లిక్స్ యొక్క టాప్ 10లో మొదటి స్థానాన్ని పొందింది. అలాగే 17.8 బిలియన్ నిమిషాల వీక్షణలతో, రెండు వారాల పాటు ప్రపంచ వ్యాప్తంగా రెండవ స్థానంలో నిలిచింది. ఇక ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్‌లో వరుసగా 13 వారాల పాటు ట్రెండ్ అయిన తొలి సౌత్ ఇండియన్ సినిమాగా చరిత్ర సృష్టించింది. నెట్‌ఫ్లిక్స్‌లో లక్కీ భాస్కర్ చిత్రం సరికొత్త చరిత్ర సృష్టించడంతో చిత్ర బృందం సంతోషం వ్యక్తం చేసింది. మీలో ఎవరైనా ఇంకా ఎవరైనా లక్కీ భాస్కర్ చిత్రాన్ని చూడనట్లయితే వెంటనే నెట్‌ఫ్లిక్స్ లో వీక్షించి, భాస్కర్ ప్రయాణాన్ని ఆస్వాదించండి.

ధనుష్, నాగార్జున, శేఖర్ కమ్ముల హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియన్ మూవీ'కుబేర' జూన్ 20, 2025న గ్రాండ్ రిలీజ్

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, నేషనల్ అవార్డ్-విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియన్ మూవీ 'కుబేర' మేకర్స్ రిలీజ్ డేట్ లాక్ చేశారు. కుబేర జూన్ 20, 2025న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ధనుష్, నాగార్జున, రష్మిక మందన్న, జిమ్ సర్భ్ లతో కూడిన అద్భుతమైన తారాగణంతో కుబేర భారతీయ సినిమాలో గేమ్-ఛేంజర్‌గా నిలుస్తుందని హామీ ఇస్తోంది. క్యారెక్టర్ బేస్డ్ నరేటివ్స్ తో అదరగొట్టే
శేఖర్ కమ్ముల ఈ చిత్రాన్ని నెవర్ బిఫోర్ గా తీర్చిదిద్దారు, ఇది ఈ సంవత్సరంలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటిగా నిలిచింది.రిలీజ్ డేట్ పోస్టర్ నాగార్జున, ధనుష్‌లను ఇంటెన్స్ ఎక్స్‌ప్రెషన్స్ తో అద్భుతంగా ప్రజెంట్ చేసింది, జిమ్ సర్భ్ బ్యాక్ డ్రాప్ లో నిలబడి ఉండడం ఇంట్రెస్టింగ్ గా ఉంది.సినిమాలోని నాలుగు ప్రధాన పాత్రలను పరిచయం చేసిన ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ అద్భుతమైన స్పందన తో అంచనాలను పెంచింది.శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి SVCLLPపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని హై బడ్జెట్ హై ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మిస్తున్నారు.ఈ చిత్రం తమిళం, తెలుగు, హిందీ, కన్నడ,మలయాళ భాషలలో విడుదల కానుంది, ఇది ట్రూ పాన్-ఇండియన్ ఈవెంట్ కానుంది.

సూర్య నటిస్తున్న 'రెట్రో' చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్

ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ చేతికి సూర్య 'రెట్రో' తెలుగు హక్కులు

విభిన్న చిత్రాలు, పాత్రలలో ప్రేక్షకుల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదిం చుకున్నారు ప్రముఖ నటుడు, జాతీయ అవార్డు విజేత సూర్య. ప్రస్తుతం సూర్య నటిస్తున్న రెట్రో చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. టీజర్‌తో అందరి దృష్టిని ఆకర్షించిన ఈ చిత్రం మే 1న విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ సినిమా తెలుగు రాష్ట్రాల థియేట్రికల్ రైట్స్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన ్ మెంట్స్ సొంతం చేసుకుంది.

ఒక వైపు వరుస సినిమాలను నిర్మిస్తూ భారీ విజయాలను అందుకుంటున్న సితార ఎంటర్‌టైన్ మెంట్స్, మరోవైపు పంపిణీ రంగంలోనూ తనదైన ముద్ర వేస్తోంది. లియో (తమిళం), దేవర (తెలుగు), భ్రమయుగం (మలయాళం) వంటి చిత్రాలను తెలుగునాట విజయవంతంగా పంపిణీ చేసింది. ఇప్పుడు తెలుగులో రెట్రో చిత్రాన్ని విడుదల చేస్తుంది. సితార పంపిణీ చేస్తుందంటే, తెలుగు రాష్ట్రాల్లో భారీ విడుదల ఉంటుందని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సూర్య తెలుగు అభిమానులు థియేటర్లలో పండుగ జరుపుకునేలా ఘనంగా రెట్రో విడుదల ఉండనుంది.
ప్రతిభగల దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో రెట్రో రూపొందుతోంది. భారీ తారాగణంతో, అద్భుతమైన సాంకేతిక బృందంతో, కార్తీక్ సుబ్బరాజ్ శైలి విలక్షణ మైన దర్శకత్వ ముద్రతో.. ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని కలిగించేలా రెట్రో రూపుది ద్దుకుంటోంది. ప్రచార చిత్రాలు కూడా విశేషంగా ఆకట్టుకోవడంతో, ఈ ఏడాది ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటిగా రెట్రో నిలిచింది. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన నిర్మాణాంతర కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి.
ఈ చిత్రంలో పూజా హెగ్డే, జోజు జార్జ్, జయరామ్, నాజర్, ప్రకాష్ రాజ్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు సంతోష్ నారాయణన్ స్వరకర్తగా వ్యవహరి స్తున్నారు.

సూర్య, జ్యోతిక నేతృత్వంలోని ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ 2D ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై రెట్రో రూపొందుతోంది. ఈ చిత్రంతో కార్తీక్ సుబ్బరాజ్, తన అసాధారణ ప్రతిభతో వెండితెరపై అద్భుతం సృష్టించడా నికి సిద్ధమవుతున్నారు. రెట్రో తెలుగు హక్కులను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సొంతం చేసుకోవడంతో తెలుగునాట ఈ సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. ఆ అంచనాలకు తగ్గట్టుగానే తెలుగు రాష్ట్రాల్లో రెట్రోను భారీ స్థాయిలో విడుదల చేయనున్నట్లు సితార సంస్థ తెలిపింది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756